

ఆంధ్రపత్రి
సచిత్ర వారపత్రిక
4 అణాలు
9-6-'54
ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY



బండరాళ్లు

ఫోటో : జి. రామమూర్తి (మద్రాసు)

సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతి 4 అ


ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder K. NAGESWARA RAO

సంపుటము 47
సంచిక 39
9-6-54

• జయ జ్యేష్ఠ శుద్ధ [illegible] బుధవారము



" ఉప్పుప్పు గొనె
ఊరగాయ గోనె"



బుధవారం, మే 26:

—ఇండో చైనాలో రెడ్ రివర్ డెల్టా అంతటా తీవ్ర యుద్ధం ప్రజ్వరిల్లినట్లు హానోయ్‌లో ఫ్రెంచి అధికారులు ప్రకటించారు.

—ఇండియానుంచి సింహళం వెళ్ళే వారిపై వీసా నిబంధనలు వచ్చే జులై 1 నుండి విధించడానికి సింహళప్రభుత్వం నిర్ణయించింది.

—స్వార్జితం గురించి మరణ శాసనం వ్రాయకుండా తండ్రి చనిపోయినప్పుడు, ఆస్తిలో కుమార్తెకి కూడా అర్ధవాటా ఇవ్వలనీ, వారసత్వ ఆస్తినిగానీ, స్వార్జితమైన ఆస్తినిగాని కలిగి ఉండటానికి స్త్రీకి సంపూర్ణ హక్కులుండాలనీ ప్రతిపాదించే కొత్త వారసత్వపుబిల్లును భారత ప్రభుత్వం గజెట్‌లో ప్రకటించింది. (హిందూ న్యాయశాసనసంస్కరణ కార్యక్రమంలో ఇది మూడో శాసనం.)

—విస్తృతమైన ఆర్థిక సంస్కరణలు చేసేందుకు, పంచవర్ష ప్రణాళికను నిరాటంకంగా సాగించేందుకు వీలుగా పరిపాలనా యంత్రాన్ని కట్టుదిట్టం చేసేందుకుగాను భారతరాజ్యాంగానికి కొన్ని సవరణలు చేయాలని కాంగ్రెసు కార్యవర్గపు రాజ్యాంగ ఉపసంఘం సిఫార్సు చేసింది.

—తిరుపతిలో గురుకులవాససౌకర్యాలు, అనుబంధాధికారాలు గల యూనివర్సిటీని నెలకొల్పాలని సెలెక్టు కమిటీ చేసిన సిఫార్సులపై వాల్తేరులో జరుగుతున్న ఆంధ్ర శాసనసభ సమావేశంలో చర్చ ప్రారంభమైంది.

—ఇంగ్లీషులో విద్యాబోధన జరిపే విద్యాలయాల్లోకి ఇతర మాతృభాషలు గల వారిని చేర్చుకోరాదని బొంబాయిప్రభుత్వం ఇచ్చిన ఉత్తరువు రాజ్యాంగ నిబంధనలకు విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది.

గురువారం, మే 27:

—ఇండో చైనాలో అన్ని ప్రాంతాల్లోనూ, అనగా వియత్నాం, లావోస్, కంబోడియాలలో ఒకేసారిగా యుద్ధ విరమణ జరగాలని, ఉభయుల సేనలు నిర్ణీత ప్రాంతాల్లోకి ఉపసంహృతాలు కావాలని వియత్మిన్ పక్షంవారు జెనీవాలో ఒక పథకం ప్రతిపాదించారు.

—యుద్ధవిరమణ ఏర్పాట్లు చర్చించేందుకుగాను ఇండో చైనాలోని ఉభయ పక్ష సేనానులు జెనీవాలో సమావేశం కావాలని ఫ్రెంచి విదేశాంగమంత్రి బీడో జెనీవాలో ప్రతిపాదించారు.

—ఇండో. చైనా థాయ్‌లాండ్ సరిహద్దులో పరిశీలకసంఘాన్ని నియమించవలసిందిగా భద్రతా మండలిని సయాం ప్రభుత్వం కోరినట్లు బాంగ్ కాక్ వార్త.

—తూర్పు పాకిస్తాన్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కోరుతున్న ముఖ్యమంత్రి ఫజ్లుల్ హక్‌తో కరాచీలో పాకిస్తాన్ కేంద్ర మంత్రివర్గం చర్చలు జరిపింది.

—మద్యనిషేధ చట్టం రద్దు చేయడం విషయమై రామమూర్తి కమిటీ నివేదించిన సిఫార్సులను పరిశీలించాలనే ప్రభుత్వ తీర్మానం, సిఫార్సులను వెంటనే అమలు చేయాలనే నలుగురు ప్రతిపక్ష సభ్యుల సవరణతో ఆంధ్ర శాసనసభలో నెగ్గింది. ఈ సవరణ అనధికారికమని డిప్యూటీ స్పీకరు రూలింగ్ ఇచ్చారు.

—తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణమును ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చి 1955లో పని ప్రారంభించాలని ఆంధ్రప్రభుత్వం ప్లానింగ్‌కమీషన్‌కు విజ్ఞప్తిచేసిందని, కమీషన్ ఇంతవరకు దాన్ని అనుమతించలేదని ఉపముఖ్యమంత్రి సంజీవరెడ్డి ప్రకటించారు.

శుక్రవారం, మే 28:

—ఇండోచీనాలో యుద్ధం విరమించని పక్షంలో ఆసియాలో అశాంతి చెలరేగగలదని జెనీవా ప్రతినిధులను హెచ్చరిస్తూ, భారతదేశంపై ప్రత్యక్షంగా దాడి జరిగినప్పుడే గాని భారతదేశం ఏ యుద్ధంలోనూ చేరబోదని పండిట్ నెహ్రూ సిమ్లా, బహిరంగ సభలో ప్రకటించారు.

—ఇండోచీనా, కొరియా దేశాలతో శాంతిస్థాపనకు ఆసియా సోషలిస్టుల సమావేశం కొన్ని ప్రతిపాదనలు సూచించింది.

—కొరియాలో ఏ పరిష్కార విధానాన్ని అనుసరించినా ఐక్యరాజ్యసమితి ఆధిపత్యాన్ని గుర్తించి తీరాలని జెనీవాలో అమెరికా ప్రతినిధి అన్నారు.

—ఒక అమెరికన్ విమానవాహక నౌక రెండు ఫ్రెంచి యుద్ధనౌకలు సైగాన్ రేవు చేరాయి.

—దక్షిణాఫ్రికా భారతీయుల పోరాటాన్ని చీనా ప్రభుత్వం నైతికంగా బలపరుస్తున్నట్లు చీనా అధ్యక్షుడు మావ్ సే టుంగ్ అక్కడి భారతీయులకు సందేశం పంపారు.

—రాబడిపన్ను ఎగవేసిన కేసులు విచారణ చేస్తున్న పద్ధతి రాజ్యాంగానికి విరుద్ధమని సుప్రీంకోర్టు తీర్పు యిచ్చింది.

—ఈనాం రైతుల రక్షణకు ప్రభుత్వం తగుచర్య తీసుకోలేదనే కారణంపైన గౌతు లచ్చన్నగారు ప్రతిపాదించిన అభిశంసన తీర్మానాన్ని ఆంధ్ర శాసన సభలో ఇవాళ ఉపసంహరించుకున్నారు.

—అణుబాంబులు, విషవాయువులు, విషక్రిముల ప్రయోగాలను పూర్తిగా నిషేధించాలని ప్రభుత్వాలన్నిటికీ రెడ్‌క్రాస్ విజ్ఞప్తి చేసింది.

విషయానుక్రమణిక

ముఖచిత్రం: ఏ. వి. ఎమ్.
వారి "సంఘం"లో
వైజయంతిమాల.

శనివారం, మే 29:

—ఇండో చీనాయుద్ధంలో ఉభయ పక్షాల సైనికాధికారవర్గాల ప్రతినిధులను సంప్రదింపులకోసం జెనీవా రప్పించాలని జెనీవాసమావేశం తీర్మానించింది

—ఇండో చీనాలో వెంటనే యుద్ధం విరమించాలని రెడ్‌క్రాస్ విజ్ఞప్తి చేసింది.

—ఇండో చీనాయుద్ధంలో కాని ఆగ్నేయాసియాపొత్తులో కాని చేరబోవడం లేదని కెనడా విదేశాంగశాఖామంత్రి పియర్సన్ ప్రకటించారు.

—ఆస్ట్రేలియా ఎన్నికల్లో మెంజీస్ కన్సర్వేటివ్ కొయలీషన్ గెలిచింది.

—తూర్పు పాకిస్తాన్ పరిపాలనలో విదేశాంగవ్యవహారాలు, దేశరక్షణ, కరెన్సీల విషయంలోతప్ప కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకోకూడదని ఫజుల్‌హాక్ మొదలైన తూర్పు బెంగాలీ మంత్రులైదుగురు కరాచీలో తమ అభిప్రాయం ప్రకటించారు.

—హైదరాబాద్‌ను విభజించాలని హైదరాబాద్ కాంగ్రెస్ కార్యవర్గం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణసంఘానికి నివేదించాలని నిర్ణయించింది. (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ మెమొరాండం 25వ తేదీని ప్రచురించబడింది).

—రెండేళ్ళవరకు గురుకులవాసంగాను తరువాత అనుబంధ విశ్వవిద్యాలయంగాను ఉండాలని తిరుపతి విశ్వకళాపరిషత్తు శాసనానికి ఆంధ్రశాసనసభలో ప్రతిపాదించబడిన సవరణ అంగీకరించబడింది.

ఆదివారం, మే 30:

—తూర్పు బెంగాల్‌లో మంత్రివర్గాన్ని పాకిస్తాన్ గవర్నర్ జనరల్ బర్తరఫ్ చేసి గవర్నర్ పరిపాలన నెలకొల్పారు. ఫజ్లుల్ హక్‌ను వారి నివాసంలో బందీ చేశారు మొత్తం నూరుమంది అరెస్టయినారు. పాకిస్తాన్ దేశరక్షణ శాఖ కార్యదర్శి మేజర్ జనరల్ ఇస్కందర్ మీర్జా కొత్తగవర్నర్‌గా ప్రమాణం స్వీకరించారు. ఫజ్లుల్ హక్ దేశద్రోహ నేరానికి బాధ్యులని పాకిస్తాన్ ప్రధానిమంత్రి ఆరోపించారు. (ఈ చర్యలలో అమెరికన్ రాయబారి ఒత్తిడి ఉన్నట్లు కరాచీ వార్తలు)

సోమవారం, మే 31:


—అణుశక్తినిధిస్థాపనకృషిలో రష్యా సహకరించనందువల్ల ఇంతవరకూ ఫలించలేదని ఐసెన్‌హోవర్ అన్నారు.

—ఈజిప్టు సుప్రీంకౌన్సిల్‌లో జనరల్ నజీబ్ సభ్యత్వం రద్దుచెయ్యబడింది.

—ఇటీవల నేపాల్‌లో భారత ప్రభు

(49-వ పేజీ చూడండి)

'నీరాహార దీక్ష!



రామమూర్తి కమిటీ సిఫార్సులపై జరిగిన చర్చ సందర్భంలో నీరాలో ఆహారపు విలువలు ఉన్నాయని ముఖ్యమంత్రి ప్రకాశంగారు ఉద్ఘాటించారు.

కాలక్షేపం

సర్వజ్ఞత్వము సాంబమూర్తి ది; -
మనుష్య ప్రజ్ఞ యల్పంబు; - దు
ర్గర్వంబుల్ కొఱగావు; దూషణల
మోతుశ్రీలు చేకూర; - వీ
యుర్విన్ ఖానికు డెన్ని త్రాళ్లు
వడపోయున్ రత్న మొక్కంటికై?-
సుర్వర్థం బొకదున్న జాలదె
సుధీకుంభుల్ పరీక్షించినన్?

తా॥ సర్వజ్ఞాన పరిపూర్ణుడని చెప్పదగిన వాడు సాంబసదాశివు డొక్కడే. మనుష్య మాత్రుడైన వాని బుద్ధి అల్పమైనదే కనుక గర్వములు ఎందుకూ పనికిరావు. ఇతరులను దూషించుటవల్ల మోతులక్ష్మి ఎవ్వరికిన్నీ లభించదు. ఈ ప్రపంచంలో గనులు త్రవ్వేవాడు ఒక్క చక్కని రత్నమును వెతకితీయుటకై ఎన్నెన్ని చిల్లరరాళ్లను జల్లించుట లేదు? రసికులైనవారు పరిశీలించగా పరిశీలించగా గొప్ప అర్థంగల అంశము ఒక్కటి కన్పించితే చాలదా?

మనుష్యప్రజ్ఞ అల్పం అనే మాట వట్టి కల్పన కాదు. వినయమునకై నుడి లోక పరిపాటి మాట కాదు. పరిపూర్ణజ్ఞానం మనకు లభించినట్లయితే యింకా యింకా శాస్త్రపరిశోధనలు మనము చేయవలసిన పని లేనే లేదు. కాని, మానవుడు అల్పసంతోషి. ఎక్కడికక్కడే ఉబ్బి తబ్బిబ్బవుతూ ఉంటాడు. స్కూలుఫైనలు ప్యాసయితే చాలు. పాఠశాలాంత్య పరీక్షలో ఉత్తీర్ణుడైనవాడు ఎవరెస్టు శిఖరంపైకి ఎక్కిన టెన్సింగు అంత వాడననీ పరీక్షా ఫలితాలు పత్రికలో ప్రకటించిన మరునాటి సూర్యాస్తమయం వరకూ ఆనందిస్తాడు. లేదా, మూడు రోజులు ముచ్చటగా ఆనందిస్తాడు. కాని నాలుగోరోజున, యీ ఆనందంలో అనంతంగా తనంతవాడు లేడని తాండవమాడుతూ ఉండడానికి తావులేదని గ్రహిస్తాడు. ముచ్చటగా మూడురోజులు అజ్ఞానంలో ఉండి, తన స్థితి తానే తెలిసికొనలేక, తన్ను తానే మరచిపోయి, తనకు తానే దూరమై ఉంటాడు. మూడురోజులు యీవిధంగా తనకు తానే దూరమైఉండినప్పటికీ నాలుగోరోజున కళ్ళు తెరచి, నిద్రలేచి, అజ్ఞానశుద్ధికి స్నానమాచరించినస్నాతకుడై, నాలుగు కాలేజీలకూ సీట్లకొరకై నాలుగు దరఖాస్తులు పోస్టులో పంపిస్తాడు. ఇంటర్మీడియేటు క్లాసులో చేరాలి. అందుకు ఏ కాలేజీలో తనకు చోటు యిస్తారో తెలిసికోవాలి. ఇకముందుసంగతి చూడాలి. అనంతర కర్తవ్యం ఆలోచించాలి. స్కూలుఫైనలు పరీక్షలో గెల్చినందుకు ఏదో గండం గడిచి పిండం బయట పడినదన్నట్లుగా, చెంబెడు నీళ్లుపోసికొని, బిడ్డనెత్తుకొని ముద్దాడినట్లుగా, స్కూలు ఫైనలు మార్కుల పుస్తకమును చంటిబిడ్డ వలె చంకను పెట్టుకొని, అల్లారుముద్దుగా కళాశాలాధికారులకు చూపి బళాబళీ యని పించుకోవలెననే ఆశతో ఉంటాడు ఆ విద్యార్థి. కొత్తకోక కట్టినట్టి పడుచుపిల్ల పగిది, ఎవరైనా పీటవేసి మంచి సీటు యిస్తారా అని స్కూలుఫైనలు పరీక్షోత్తీర్ణ విద్యార్థి, ఒక్కొక్క కాలేజీకి వెళ్ళి పరి

జాన్ పాపరావు

శీలించి చూస్తాడు. పాఠశాలాంత్య పరీక్షతో అతని పాట్లు పూర్తి కాలేదనిన్నీ, పాఠశాలాంత్యంతోనే తన పాట్లు ప్రారంభమైన వనిన్నీ గ్రహిస్తాడు. తనకు నూటికి 70 మార్కులువస్తే, అంతకంటె లెక్కలేనన్ని మార్కులు లెక్కలలో వచ్చినవాళ్లు యింకా ఉన్నారని గ్రహిస్తాడు. ఈ మార్కులలో చండప్రచండంగా సంపాదించిన చండామార్కులున్నూ, వానిని అతిక్రమించిన విక్రమార్కులున్నూ ఉన్నారనే సంగతి గ్రహిస్తాడు. సీటు వేటలో అనేకవిధాలుగా మాటలతో మాటలతో ఎంచి పొంచి మాటువేసి, వాటంగా సాటి దరఖాస్తుదారులనూ, నేటి చండామార్కులవారినీ తప్పించుకొని, ఒక్క సీటు తెప్పించుకోవలెనని ప్రయత్నిస్తాడు. చేసిన ప్రయత్నం అంతా వట్టి ఫార్సుకాకుండా ఒక గట్టి సిఫార్సు కూడా సంపాదిస్తాడు. ఇన్ని లాంఛనాలూ, యిన్ని కట్నాలూ చదివించిత ఇన్ని మంత్రాలూ చదివితే, యింతతంతూ జరిగితే, చివరకు ఆ మూడుముళ్లూ పడినవన్నట్లుగా, అబ్బాయికి సీటు దొరకడం అబ్బురం అవుతుంది. దానితో తిరిగీ ఉబ్బితబ్బిబ్బవుతాడు.

కాలేజీలో ప్రవేశించిన తర్వాత, తిరిగీ కొండ ఎక్కి మొక్కు చెల్లించినట్లుగా లెక్కలేనన్ని బుక్కులూ, నోటుబుక్కులూ కొని పాఠాలు ప్రారంభించాలి. ఈ చదువుకు సమాప్తిఎక్కడ? అనంతమైన జ్ఞానానికి అంతం ఎక్కడ? పాఠశాలాంత్యం అనేది ఎక్కడ?

అందుచేతనే "జరయు మృతి లేక - జను నట్లు ప్రాజ్ఞుండు ధనము విద్య గూర్ప - దలపవలయు" అనే మాట నిజము. వార్ధక్యంలేదు; చావు రాదు అన్నంత ధైర్యంతో, మనోనిబ్బరంతో విద్యకోసం కృషి చేస్తూనే ఉండాలి అన్నాడు. కాని, జ్ఞాపకశక్తి తగ్గినతర్వాత, బుద్ధిబలం అడుగంటిన పిమ్మట, గ్రంథం కట్టిపెట్టక తప్పదు. దేహబలం బుద్ధిబలం రెండూ తగ్గిన తర్వాత, రూపాయీలు అణాలు పైసలు మొత్తం చేయలేనిస్థితిలో, వి త్తం కూడా హస్తగతం కాదు. ముసలితాత కఫము ప్రకోపించి ఊపిరి సలుపని దగుతో బాధపడుతున్న సమయంలో, లక్ష్మీవిలాస రసం సేవించవలసిన సమయంలో, ఇంకా లక్ష్మీకటాక్షంకోసం మనస్సు లగ్నం చేయడం సాధ్యంకాదు: "ల"కారంమీద దూపు లగ్నంచేసినవాడు లక్షాధికారియైన పిమ్మట ఆ లక్షకొక లక్క సీలువేసి రెండోలక్షకు తానే ఒక భిక్షాపాత్రలాగున తయారవుతాడు — లేదా, లలాట లిఖితంవల్ల వాటంగా ఏ లకీ లాటరీలోనైనా లాటుగా లకారం లభిస్తే, సరాసరి అలకాపురంలోనే కాపురంపెట్టి, కనకవర్షం కురియవలెనని కలిమిచెలి చెలిమికోరి, తారాబలముగలఫిలుము కంపెనీలో చేరి, తన జీవితమే ఫిలుమువలె తిరిగి, "*The End*" (సర్వం సమాప్తం) అయ్యేవరకు అయ్య అక్కడనే ఉంటాడు. అలకాపురం అంటే అల్లాటప్పటణం కాదు. అది ఖులాసారంగం, కుబేరనగరం. అకుబేర నగరంలోని బేరాలు కుబేరాలు. అనగా మొదలు చెడిన బేరాలు. అచటి ధనము కళారాధన సాధనమై అపారపారావారంగా తారాపరం అయి చివరకు వెండితెరమీద తాండవమాడుతుంది.

ఏమైనప్పటికీ, యీ ఆశాపాశము అంతులేని తంతువుగా సాగుతూ ఉంటుంది. అందుచేత ఎవడైనా సరే, ఎంతకాలమైనా సరే, ఆ లక్ష్మీ కటాక్షమునకై ఉపాసనచేస్తూ ఉండవలసిందే గాని, ఆ

లక్ష్మికి అతడు నాథుడు కావడం కల్ల. ఆ లక్ష్మి అతనిని ఆశపెట్టుతూ ఉంటుందే గాని, అతనిని వరించదు. ఆ లక్ష్మికి ఏ నరుడూ వరుడు కాడు. అతనికి లక్ష్మి పాణిగ్రహణం లక్ష జన్మలకైనా లభించదు లక్ష్మి నిజంగా అతనిని వరించి అతనికి చేజిక్కిన దనేమాట నొక్కి వక్కాణించడం కలదు. కవులు కేవలం లక్ష్మీ వ్యామోహాలంపటులను చక్కిలిగింతలు పెట్టి దక్కినంతమేరకు వారి రొక్కమును నీరు చేజిక్కించుకొనుటకై పలికిన కలకండ పలుకులవి ప్రభువుల నుగ్గడించిన కవుల గుగ్గిలం పొగలివి.

కవుల అతిశయోక్తి అలంకారములు అతిశయించిన కొలదీ ప్రభువుల గర్వముకూడా అతిశయిస్తూ వచ్చింది. "మహారాజా! మీ దివ్యసౌధము ఆకాశమును ముద్దుపెట్టుకొనుచున్నది. వెన్నెలరాత్రులలో, ఆ మేడ మీద విహరించు మీ అంతఃపుర కాంతలు చంద్రునిలోనున్న కుందేలును పట్టి కట్టివేయుచున్నారు. ఇక మన 'వంటయింటి కుందేలిది ఎందు పోగలదు?' అని సవాలు చేస్తున్నారు." అని ప్రభువుల ఎత్తయిన మేడలను కవులు వర్ణించియున్నారు. మన దేశపు అత్యంత ప్రాచీన నగరమగు మొహింజోదారో యీనాడు భూమిలో త్రవ్వుచుండగా బయటపడింది. ఈ నగరము క్రీస్తుకు పూర్వము ౫ వేల ఏండ్లనాటిదని కూడా అంచనా వేసియున్నారు. మనకు కలియుగం ప్రారంభమై ౫ వేల సంవత్సరాలైంది శ్రీకృష్ణులవారు ఏనాడు నిర్యాణం పొందినారో ఆనాడే కలియుగం ప్రారంభమైంది. శ్రీకృష్ణులవారు జీవించి ఉన్న కాలంలోనే పాండవులకూ కౌరవులకూ మహాభారత యుద్ధం జరిగింది. కనుక మహాభారత యుద్ధం జరిగి ౫ వేల సంవత్సరాలైనదని అన్వయించాలి. మొహింజొదారో నగరం పాండవులూ కౌరవులూ ధర్మరాజూ ధృతరాష్ట్రుడూ జీవించియున్న కాలం నాటిదే అని అంచనా వేసినా అభ్యంతరం లేదు. మయసభ భారతకాలం నాటిది. అత్యద్భుతమైన శిల్పచాతుర్యము మయుడు అనే శిల్పి ఆ భవన నిర్మాణంలో చూపించాడు. నీళ్లు లేనిచోట నీళ్లు ఉన్నట్లుగా కన్పిస్తాయి. నీళ్ళు ఉన్నచోట నీళ్ళు లేనట్లుగా కన్పిస్తాయి, అటువంటి చలువరాళ్లతో కట్టిన మందిరం అది. అటువంటి శిల్పనైపుణ్యంగల ఆ పుణ్యయుగంలో కట్టిన భవనాలు మొహెంజదారో నగరంలోని భవనాలు. ఈ పురాతన పురాణయుగ నగరంలో రెండంతస్తుల మేడలు ఉన్నాయి. అంతకంటె ఎక్కువ అంతస్తులుగల మేడలు కన్పించడం లేదు. కాని, యింతమాత్రమునకే అంబరచుంబిత సౌధములని మన కవులు మన ప్రభువుల మేడలను, మెచ్చి మెడలున్న యిచ్చినట్లుగా, అతిశయోక్తి అలంకారాలతో అంత ఎత్తుకు ఎత్తివేశారు. ఆ కవుల మాటలు నీటి మూటలు, గాలిమేడలు అయినాయి కాని ప్రభువులను అంత ఎత్తుకు ఎత్తడంవల్ల వారికి తల తిరిగిపోతే అది వారి తప్పు కాదు. "రాజ్యంలో ఉన్న భూస్వాములు ఎటువంటివారయ్యా అంటే ఆ రైతులు వేసెడి వరికుప్పలు అంతరిక్షమును అంటుచున్నవి ఆకాశగంగలోని నీటి తుంపరలు ఆ వరికుప్పలమీద పడి, వరి గింజలు తడిసి మొలకలెత్తుచున్నవి. ఆకాశములో పోవుచున్న చంద్రునియందున్న లేడి ఆ వరికుప్పలమీద మొలిచిన వరిమొక్కలను మేయుచున్నది." ఈవిధంగా కవులు కేవలం భావవీధిలోనేగాక అభావమైన ఆకాశవీధిలో కూడా సంచరించారు. అభావం అంటే ఏమీలేని శూన్యం. ఆకాశం అంటే ఏమీలేని శూన్యం. కాబట్టి ఆ కాలపు కవులు ఆకాశవీధిలో తిరిగినారంటే అభావ వీధిలో తిరిగినారని చెప్పవచ్చు. ఈనాడు భావకవులు వెలసినట్లుగానే ఆనాడు అభావకవులు వెలసినారని చెప్పవచ్చు.

కాని, ఈ కవులు వేసిన తోడిపోగలవల్ల ప్రభువులు బాగా ఉబ్బిపోయినారు

కోపము నుబ్బును గర్వము
నాపోవని యునికియును, దురభిమానము, ని
ర్వ్యాపారత్వము ననునివి
కాపురుష గుణంబులింద్రు కౌరవనాథా!

అని ఆంధ్ర మహాభారతంలో చెప్పబడినవిధంగా ఆ పద్యపు జాబితాలో వ్రాయబడిన లక్షణాలు వరుసగా నరవరులకు అలవడినటులో ఆవంతయినా అనుమానం లేదు. ప్రభువులు ఉబ్బిపోయినారు. "ఉబ్బును, గర్వము" ఏర్పడిన తర్వాత "ఆపోవని యునికి" అనేది తప్పకుండా అవతరిస్తుంది. తన పెట్టెలో ఉన్న ఆభరణాలు అన్నీ ఒకసారి తీసిపెట్టుకోవాలనే ఉబ్బు, ఉబలాటం ఏర్పడుతుంది. ఈ ఆభరణాలన్నీ పెట్టుకొని పేరంటానికి వెళ్లాలి. అక్కడకు వచ్చిన అమ్మలక్కలందరూ తన రవ్వల కెంపుల గజలక్ష్మి చెక్కిన గజ్జల వడ్డాణం చూచి మెచ్చుకొంటే ఆమె గర్విస్తుంది. ఆ గర్వంతో ఒళ్ళు గగుర్పొడుస్తుంది. దానికి ఎన్ని సవరనుల బంగారం పట్టిందో, దానికి మజూరి ఎంతఅయిందో, దానిని పట్నంలో చేయించారో ప్రయివేటు కంసాలిచేత స్వగృహంలో చేయించారో, యీ వివరములన్నీ అడిగిన కొలదీ ఆమె గర్వం పడగవిప్పి ఆడుతుంది. అయితే, ఒక్కొక్క ఆభరణం చేయించుకున్న తర్వాత దానిని పదిమందికీ చూపించుకొనక పోతే, మనస్సుకు ఆపోయినట్లుండదు. అందరూ చూచి ఆనందించిన హస్తాభరణం అయినప్పటికీ, దానిని మరల కరగించి మరొక క్రొత్తఫ్యాషను గాజుల జతగా మార్పించి చేయించవలసిందే. ఎన్నిసార్లు ఎన్ని క్రొత్త ఫ్యాషన్లుగా మార్చి చేయించినప్పటికీ మనస్సుకు ఆపోవదు దీనినే "ఆపోవని ఉనికి" అన్నాడు. అంతే కాదు. తన వస్తువులను ఎప్పటికప్పుడు లెక్క చూచుకుంటూ ఉండాలి. 'ఏ వస్తువైనా పెట్టెఅడుగున పడి కనుపడకుండా ఉంటే మనస్సు తల్లడిల్లిపోతుంది. ముత్యాలహారం కన్పించకపోతే, మూడు రోజులు ఆహారంమీద అరుచి ఏర్పడి ఏమీ తోచదు. ఇతర ఆభరణాలు ఎన్ని ఉన్నప్పటికీ, పోయిన ఆభరణంవల్ల మనస్సుకు ఆపోవదు. ఇదికూడా ఆపోవనియునికికి పరిపోయిన కారణం.

అయితే, యీ గర్వంవలనూ యీ ఆపోవని ఉనికివల్లనూ, వచ్చే ప్రమాదం ఒక్కటే అన్నారు మహాత్ములు. ఆపోవని యునికివల్ల అసలు ఉనికి లేకుండాపోతుంది మనకు అని గాంధిమహాత్ముడు మనవిచేశాడు. ఈ ఉపదేశం భారతదేశంలో ఆయన చేసిన ప్రప్రథమప్రారంభోపన్యాసంలోనే శంఖం పూరించి నిశ్శంకగా నిండు పేరోలగంబున ఖండితంగా చెప్పియున్నాడు.

గాంధిమహాత్ముడు దక్షిణాఫ్రికానుంచి ముకాము ఎత్తివేసి భారతదేశానికి వచ్చిన సంవత్సరములో (1916 సం॥ లో) యీ దేశానికి వచ్చినతోడనే 4-2-1916 తేదీని కాశీలో గంభీరమైన ఉపన్యాసం "హరిః ఓం" అని చేశాడు. అది శంఖారావంవంటి ఉపన్యాసం. గాంధీతత్వం మనకు బోధించడానికి పూరించిన పాంచజన్యం అది. కాశీలో హిందూ విశ్వవిద్యాలయానికి హార్డింజి ప్రభువు శంఖుస్థాపన చేసిన శుభముహూర్తమున సభా సమావేశంలో గాంధిమహాత్ముడు యీ గంభీర ప్రసంగం చేశాడు. శంఖుస్థాపన చేసిన ఆనాటి వైస్రాయి హార్డింజి ప్రభువు ఆ సభకు హాజరైనాడు. ఈ హిందూ విశ్వవిద్యాలయ నిర్మాణానికి లక్షలాదిగా ధారాళంగా విరాళాలు యిచ్చిన మహారాజులు అందరూ హాజరైనారు. ఆ సభ యింద్రసభవలె జగజ్జేగీయమానంగా ఉంది. మహారాజులు అందరూ

(49-వ పేజీ చూడండి)





"కథ చెబుతా వింటావే రాధా" అన్నాడు గోపాలం కాఫీగ్లాసు కింద పెట్టి సిగరెట్టు జేబులోంచి తీస్తూ

"అక్కడికి పేపరు చదవడం అయింది. ఇంక కథలు మొదలు కాబోలు" అంది రాధ కత్తిపీటా కూరలబుట్టా ముందరేసుకుని కూర్చుంటూ.

"పేపరు తరవాత విందు గానిలే. కథ టూకీగా చెప్పేస్తా విను కథ పేరు శశిరేఖా స్వయంవరం. శశి హీరోయిన్. దృశ్యం వానరోజు రాత్రి. సమయం ఆరుగంటల బైస్కోపు వదలిన తొమ్మిది గంటల వేళ. రంగం నిద్రబోతున్న పెంకుటింటి అరుగు"—సిగరెట్టు ముట్టించాడు గోపాలం. "ఊఁ కొట్టూ," అన్నాడు పొగ వదుల్తూ.

చెక్కు తీసిన అరటికాయుని నీళ్లలో పడేసి "ఊఁ. చెప్పండి" అంది రాధమ్మ.

"సరే మొదట హీరో మోహన్ వస్తాడు రంగంమీదికి వానలో తడవడానికి ఇష్టంలేక అరుగెక్కి నించున్నాడు. రెండు నిమిషాల తేడాలో హీరోయిన్ శశి కూడా తానే వచ్చింది. అరుగుమీదకి ఇంకెవ్వరు రారు అనుకోకు......రెండే పాత్రలు"

"మీరు, పేపరు చదువుకోండి బాబూ కవిత్వం కట్టేసి" అంది రాధ

"లేదే కథ అయిపోవచ్చిందిగా. ఆ కుఱ్ఱాడు ఎదురుగా ఉన్న వేపచెట్టూ, పచ్చమేడా, పెంకుటిల్లూ, వలమబ్బూ, పల్చని చంద్రమామా, పక్కనున్న భామా మొదలైన వాటివంక చూడడం మానేసి కేవలం శూన్యంలోకి చూడసాగాడు"

ముళ్ళపూడి
వెంకట రమణ

"ఏం పాపం?" అంది రాధ తల ఎత్తకుండానే.

"అరుగుమీది భామ సుధకూడా ఈ ముక్కే అనుకుంది. ఇదివరకే హీరోని అక్కడక్కడ చూసినట్టు గుర్తుకు రాగానే ఈ ముక్కే అడిగేసింది.

ఆకుఱ్ఱాడు ఈపిల్లవంక ఓసారి చూసి మళ్లా శూన్యంలోకి దృష్టిసారించి; ఆ పైన అటూ ఇటూ ఊగుతున్న ముంగురులు చూసుకోడం మొదలెట్టాడు బాధగా."

"ఏం పాపం?" అంది రాధ చిరునవ్వుతో.

"అరుగుమీది భామ సుధకూడా అదే అడిగింది మళ్ళీ —అప్పుడే తను చూసివచ్చిన సినిమాలో హీరోయిన్ తాలూకు హృదయకాఠిన్యానికి బలిఅయిన హీరోకి చెందిన హృదయం శతచ్ఛిద్రాలయిపోవడం కళ్ళారా చూసినమీదట తనకి స్త్రీజాతిపై గౌరవం విశ్వాసం నశించి, అంతకుముందే ప్రేమతో, కన్నీళ్లతో నిండి, స్థానిక కన్యమోసానికి గురియైన తన హృదయకుండ పగిలిపోయిందనీ —"

"కుండేమిటండీ! నా తలకాయ భాండం"

"—ఆ కుఱ్ఱవాడు గబగబ చెప్పేసి మళ్ళీ ముంగురులు చూసుకోడం మొదలెట్టాడు - వేడిగా బరువుగా రొప్పుతూ. ఆవటాన, ఆ పిల్లకి ఆ పిల్లవాడి జుట్టు సవరించాలనిపించిందట"

రాధ నవ్వింది "అవును గానండి, ఆ పిల్లకి అదేం బుద్ధండి. అలా అరుగులమీద కనిపించిన మొగాళ్లజుట్టు సవరించడమేమిటండీ

"ఏమో! ఆడవాళ్ల హృదయంలోతని షేక్స్పియరు గారు మొసన్నాడు. నాకు బాగా తెలీదు. కథవిందూ. ఆ ఘడియ గా ఆ అమ్మాయి ఏమందో తెలుసా? సరే నవ్వాడు. జరిగిం

★ రాధమ్మ బాకీ ★

టేదో జరిగింది, ఆ ముక్క లిలా పాకేస్తే అది అతికి నేను దాన్ని జీవంతో నింపు తాను, నీ కిష్టమేనా అందిట" - గోపాలం విరగబడి నవ్వసాగాడు తన చమత్కారా లకి. రాధ ముక్కుమీద వేలేసుకుంది. "అయ్యో! తన ముక్కు మొహం ఎరగని పరాయివాడితో అవేం మాటలండీ" అంది సాగతీస్తూ.

"ముక్కూ మొహం తెలియడానికి ఆ పిల్లముక్కు నీమల్లె కొట్టొచ్చినట్టు కన పడుతుందనుకున్నావా? ఆ పిల్లది మామూలు ముక్కే."

"బావుంది మధ్య నా ముక్కు గొడ వెందుకు లెండి. కథ కానీండి."

"కథకేముంది అయిపోయినట్టే. ముంద భాస్కరుడు ప సేమి రా స్త్రీని నమ్మ వన్నాడు. ఆ పిల్ల కాదు కూడదంటూనే అటు తిరిగి ఏడుపు లంకించుకుంది. అప్పుడు చంద్రుడు ఆ పిల్లవంక తిరిగి నీ పేరేమి టన్నాడు. 'సుధ' అని చెప్పి, 'నీ పేరో?' అంది. మోహన్ అన్నాడు. అంటూనే 'సుధా!' అన్నాడు గాఢంగా. హృదయం చీల్చుకొచ్చిందిలే ఆ మాట. వెంటనే సుధ కూడా మోహన్! అంది.—ఇదికూడా హృదయం చీల్చుకు వచ్చిందేలే."

"రెండూ హృదయం చీల్చుకొచ్చిన వే నన్నమాట బావుంది. ఆ తరవాత?"

"తరవాత నీకు తెలియందేముంది?" రాధ కోపం ప్రకటించింది.

"నాకేం తెలుస్తాయిలెండి. ఓ హృద యమా! ఓ ప్రేమా! అనడమూ మీకే తెలుసు. అవతలవాళ్లని హృదయకుండా, అదీ ఇదీ అంటూ వెక్కిరించడమూ మీకే కావచ్చు. ఓడ దాటాక బోడిమల్లయ్యా అన్నాట్ట ఎవరో—"

"కోప్పడకు రాధా! నేన నేదది కాదు."

"ఏదయినా అనండి నాకేం—అన్నీ మీకే చెల్లాయి." అంది రాధ మూతి ముడుచుకుని.

గోపాలం విరగబడి ఇంగ్లీషులో నవ్వాడు. "ఆల్ రైట్ వాల్ రైట్ అమ్మాయ్? నేను ఓడదాటలేదూ, బోడిమల్లయ్య అనలేదులే. మాది కాశీమీది రామేశ్వరం. మా నాన్నా మీ నాన్నా విశాఖపట్నంలో కలుసుకుని నన్నూ నిన్నూ ఓ ఇంటివాళ్లని చెయ్యా లనుకున్నారు; చేశారు. పెద్దలు ఆశీర్వ దించి తదర్పిత చందన తాంబూలాది వస్త్రా రాలు సీక్వరించారు; మంగళం మహత్ శ్రీ శ్రీ శ్రీ నువ్వూ నేనూ మొగుడూ పెళ్లాం. అంతకుముందు నేను నిన్ను చూడలేదు. ప్రేమించలేదు. అంతేనా? అమ్మయ్య!" అంటూనే గోపాలం పేపరు చాటేసుకుని చెడా మడా చదవసాగాడు.

"ఆఁ! అంతే అంతే - మీ రలా వెక్కి రించారు గాబట్టి అంతే" అంది రాధ ఉల్లి పాయలు బయటకు తీస్తూ.

గోపాలం పేపరు వెనకనుంచి తొంగి చూసి "ఉల్లిపాయలు నాకు పడవు అవి మానెయ్... తరవాత, నాకు హృదయం లేదన్నావు గాబట్టి నాబాకీ యిచ్చెయ్యి" అన్నాడు దబాయింపుగా.

"మీ బాకీ ఏమిటీ!" అంది రాధ కళ్ళు చిట్లించి.

"మన పెళ్ళికి ముందరి ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జీలు" అన్నాడు గోపాలం.

"ఎస్టాబ్లిష్‌మెంటు ఛార్జీ లేమిటి"—

"ఎరగనట్టే పెద్ద—నువ్వే అంటూ ఉంటావుగా బోలెడు ఉత్తరాలు నీకు రాశానని! వాటికీ వాటికీ అయిన ఖర్చులు ఇచ్చెయ్."

"బావుంది. నేను మిమ్మల్ని ఉత్తరాలు రాయమని పిలిచి బొట్టెట్టి అడిగానా?— నాకేం తెలీదు బాబూ."

"అదేం కుదరదమ్మాయ్. మర్యాదగా బాకీ తీర్చు లేకపోతే మీ నాన్నమీద కేసు పెడతా."

"ఇది మరీ బావుందండీ. మా నాన్న మిమ్మల్ని పిల్చి నాకు లొ లెటర్సు రాయ మని చెప్పాడా?" అంది రాధ నుదురుమీద నుంచి ముఖానికి అడ్డంగా వేళ్ళాడుతున్న మెత్తని కురులను పైకెగతోసుకుంటూ.

గోపాలం కంగారుపడ్డాడు. "అహహఁ! అవలా ఉంచు. తీసెయ్యకు. అవలా ఉంటేనే నాకు బావుంటుంది......అది సరే. మీ నాన్నమీద వైకేరియస్ లయబి లిటీ ప్రకారం కేసు పెడతాను. అమాయ కుడినైన నా హృదయాన్ని ఆకర్షించి, - శాస్త్రం చెప్పినట్టు - నాచేత ఉత్తరాలూ అవీ రాసేటట్టు చేశావు. నువ్వు అప్పటికి మైనరువి కాబట్టి, ఇందులో మీ నాన్నకి ప్రత్యక్ష సంబంధం లేకపోయినా ఆయనదే బాధ్యత - ఇదంతా ఎందుకంటావూ - హాయిగా పేపరు చదువుతా వినెయ్"

రాధ తలపైకెత్తి పకపక నవ్వింది. "నా మొహంలా వుంది మీ ప్రతిపాదన" అంటూ.

గోపాలం అనిమిషుడై ఆమెవంక చూసి, ముగ్ధుడైపోయాడు.

"రాధా! దేవుడు నీకింత అందం, ఇన్ని గుణాలూ, చక్కని మనసూ ఇచ్చి, పేపరు చదవాలన్న ఉత్సాహం ఇవ్వనం దుకు విచారిస్తున్నాను. పోతే పోయిందిలే. పేపరు వినవద్దు. అంతే కాదు ఉల్లిపా యలు కూడా తరుగు. నేను మెల్లిగా పాడుతూ ఉంటాను."

రాధ తుళ్లిపడింది. "ఏమండీ! ఇలా చూడండి. పోనీ ఆ పేపరేదో చదవండి. మీ మాట కాదనడం నా కిష్టంలేదు."

గోపాలం చదివాడు—"అని ఉద్ఘా టించి ఆయన ఇంకా ఇలా అన్నారు..."

"ఏమండీ! ఇలా చూడండి—"

"ఏం? ఏఁవొచ్చింది?"

"మీకు అరిటికాయి అవపెట్టి వండితే ఇష్టమా, లేకపోతే కమ్మగా పోపులో వేస్తే బావుంటుందా చెప్పండి. పుల్లగా పులుసు ఉండనే ఉంటుంది."

గోపాలం పెదిమలు బిగించాడు. అల వాటు ప్రకారం నాసాపుటాలు ఎగరే శాడు. హుంకరించడానికి భయపడ్డాడు. గుటకమింగాడు. "రాధా! నువు నా బాకీ దీర్చవు. పాటవినవు. పేపరుకూడా వినవు.

నేను కోర్టుకి వెళ్ళి తీరతాను. ఆఁ." అన్నాడు.

"ఏమో బాబూ కోర్టుకే వెళ్తారో గోలుకొండ కెళ్తారో కోటిపల్లి కెళ్తారో మీ ఇష్టం. మళ్ళీ వంట ఆలస్యమైందని నామీద ఎగరక్కరలేదు"

"నా బాకీ తీర్చవా అయితే?"

"ఇదెక్కడి గోలండీ! పెళ్ళాందగ్గిర బాకీ వసూలు చేస్తానంటారు...నాకేం తెలీదు...అదుగో ఎవరో వస్తున్నారు చూడండి."

ఆ వచ్చిన 'ఎవరో' మహాదూరుడుగా వచ్చి వంటింటి గుమ్మంమీద ఆగాడు. అతగాడి పేరు. జి. వి. మూర్తి.

గోపాలానికి ఈక్షణంలో జి. వి. మూర్తి రావడం అట్టే నచ్చలేదు.

మొగుడూ పెళ్ళాలూ పొద్దుటిపూటల్లో కాఫీలు తాగి సరదాగా సరసాలాడుకుంటూంటే, జి. వి. మూర్తులూ, ఎస్. కె. రావులూ కొంప లంటుకుపోతున్నట్టు ఇలా మధ్యలో వచ్చెయ్యడం బావులేదనుకున్నాడు గోపాలం.

జి. వి. మూర్తిమాత్రం ఈ దంపతుల చిరచిరలూ కొరకొరలూ చూసి, బోలెడు ముచ్చటపడి, వాళ్ళ నాయనమ్మ అనే "చిలకా గోరింక" అనే మాట జ్ఞాపకం చేసుకుని ఎంతో ఇదైపోయాడు.

"ఏరా ఎల్. కె. గోపాలం! ఏవమ్మ ఎల్. కె. రాధాగోపాలం! కులాసా ఆ? కాఫీ లయ్యాయా?" అన్నాడు టైము చూసుకుంటూ.

గోపాలానికి ఒళ్లు మండిపోతున్నది. ఇక లిస్తూనే "ఏరా జి. వి. మూర్తీ?" అన్నాడు. అప్పుడు జీవీ మూర్తి 'ఊఁ ఏరా?' అన్నాడు. ఎల్. కె. గోపాలం 'ఆఁ. ఏవుందిరా?' అన్నాడు. మళ్ళీ జీవీ మూర్తి 'ఊఁ. ఇంకేమిట్రా!' అన్నాడు టైము చూసుకుంటూ. ఎల్కే గోపాలం పేపరు చాటేసుకుని 'హుఁ. ఏముందిరా?' అన్నాడు.

రాధ పకాలున నవ్వింది. "బావుందర్రా. మొత్తానికి ఈ ప్రభాతవేళ మీ సంభాషణతాత్పర్యం 'ఏముదిరా' అంటే 'ఏంలేదురా' అనేదని నాకు సులభంగా అర్థమైపోయింది. సరేకాని, మూర్తిగారూ, మా ఆయన్ని ఒక్కసారి అలా అలా తిప్పి, అవీ ఇవీ చూపించి తీసుకురండి బాబూ. చిటికెలో వంటచేసేస్తాను. పొద్దుటినించీ ఒక్కటే అల్లరి." అంది నవ్వుతూ.

గోపాలం పేపరు చాటునించి తొంగి చూసి, "హుఁ అల్లరి. మరేఁ అల్లరి. నేను కదూ? - సరేలే. నీకూ నాకూ పేచీ ఎందుకు?" నువ్వు పేపరు వినోద్దు బాగు పడొద్దు. నా బాకీ ఇచ్చెయ్యి" అన్నాడు.

"మాశారండీ మూర్తిగారూ పొద్దుట్నించీ ఒక్కలా వేధిస్తున్నారు బాకీ బాకీ అనీ. నేను బాకీ ఏమిటండీ!"

గోపాలం పేపరు కింద పడేశాడు. "సరే ఆ మాటమీద నిలు. మొదటినించీ వీడికీ మనసంగతి తెలుసుగద! వీడు మనకి సాక్షి. అందులోనూ బొత్తిగా నిజం చెప్పేరకం – చెప్పరా సింగినాదం ఇది నాకెంత బాకీనో —"

సింగినాదం టైము చూసుకున్నాడు. "ఒరేయ్! ఆప్తమిత్రుడూ! - నువ్వు ఈ ఆదివారం పొద్దున్నే నను సింగినాదం అన్నందుకూ, నేను నిజం చెప్తానని ఆరోపించినందుకూ - కాసుకో నిజంగా నిజం చెప్పేస్తాను. ఏది శాశ్వతం-అమ్మాయీ! రాధా-" అంటూ రొప్పసాగాడు.

"ఉండండి. కొంచెం ఆగండి." అంటూనే రాధమ్మ లేచి ఫ్లాస్కులోంచి కొంచెం కాఫీ తెచ్చిఇచ్చింది. జీవీమూర్తి సిగ్గుపడ్డాడు. హూ అన్నాడు. కాఫీయా అన్నాడు కాఫీవంక చూసి. హుఁ కాఫీ అన్నాడు చిరునవ్వుతో. కాఫీ ఎందుకండీ అన్నాడు. రాధనిచూసి కాఫీ రా గోపాలం అన్నాడు గోపాలాన్ని చూసి. ఓ గుటక తాగి, కాఫీ అని నిర్ధారణగా చెప్పినవాడు. తరవాత గడగడ తాగేశాడు. గుడ్లు మిటకరించి చూశాడు.

తక్షణం గోపాలం సిగరెట్టు అందిచ్చాడు. "జాగ్రత్తరోయ్! నిజంచెప్పాలి. నిజం. - ఏది. నిజం తెలుసుగా! నిజం." అన్నాడు.

"ఓ! తెలియకేం బోల్డు తెలుసు—ఇది అసలు నిజం లేరా అప్పలసామీ! రాధమ్మా వీడికి - అనగా నీ భర్తృదేవుడికి - అనగా ఎల్కే గోపాలంగాడికి నువ్వు 80 రూపాయలు బాకీ వున్నావు. ఇది నిజం. నిన్ను వీడు గాంచిన శుభముహూర్తంనించి, నిన్ను పెళ్ళాడిన శుభదినానికి 15 రోజులముందరి రోజు సాయంత్రం 8 ఘంటలవరకూ వివిధ పద్దుల క్రింద వీడు నీ నిమిత్తం 80 రూపాయలు ఖర్చు చేశాడు - అందులో నా దగ్గిర అప్పుగా తీసుకోబడి ఇంకా ఇవ్వబడకుండా ఉన్న మొత్తం 20 రూ॥ లు అనే వాక్యాన్ని బ్రాకెట్లలో వేసుకోవాలనుకో - నిజానికి నిజం ఇది." అని టైము చూసుకున్నాడు.

గోపాలం మూర్తి భుజం తట్టాడు. "ఒరేయ్ సింగినాధం ప్రేమనాథం రామనాథం! నువ్వురా నిజమైన స్నేహితుడివి!" అన్నాడు.

"ఇవ్వాళ ఊళ్ళో కొత్తసినిమా ఏవిటండీ?" అంది రాధమ్మ అనుమానంతో చూస్తూ.

మూర్తి గడపమీద కూర్చున్నాడు. "రాధమ్మా ఇది నిజమమ్మా నను నమ్మ సుమా" అన్నాడు నవ్వుతూ.

గోపాలానికి ఉషారు హెచ్చింది. "జానే రాణీ అలివేణీ" అన్నాడు ఈలగా.

"బావుందండీ మేజువాణీ! మీరిద్దరూ ఇక్కణ్ణించి దయచెయ్యండి. నేను వంట చేసుకోవాలి" అంది రాధ గబగబా అరటికాయ తరుగుతూ.

గోపాలం సమోపాయాని కొచ్చాడు. "సరేలే రాధా లెఖ్ఖచెబుతాను విను. నీకు నేను పంపిన గ్రీటింగ్సు కార్డులు పాతికేనా ఉంటాయికద? - పాతికా పాతిక రూపాయలనుకో. పోతే - ఉత్తరాలు. స్పెషల్ కవర్లో రాశాను. అనో పది పన్నెండు రూపాయలవుతాయిగద! ఇంకేం ఇప్పటికే బోలెడయింది."

"ఏమ్మల్ని నేనేం పంపమని అడిగానా?" అంది రాధ.

"పెద్ద. ఇంకో ఇంకోళ్ళైతే అడిగినట్టు. నువ్వు అడిగే దేమిటి. నీ ధోరణి తెలిసిపోయింది. ఎప్పుడు ఎక్కడ కనపడ్డా నన్ను చూసి నవ్వివెళ్ళేదానివి. దాన్ని పట్టి మొగ కుంక ఏమనుకోవాలి?"

"నవ్వకపోతే ఏడవనా! లేపోతే వెక్కిరించనా? రోజూ స్కూలు దారిలో కనపడుతూనే ఉంటిరి. అదలా ఉంచండి. మిగతా 40 రూపాయలకీ ఏం లెఖ్ఖ చెబుతారు?"

★ రాధమ్మ బాకీ ★

"నే చెప్తా నే చెప్తా" అన్నాడు మూర్తి. "నువ్వు రోజూ కనపడేదానివి కదూ! అప్పుడూ—"

రాధ అందుకుంది. "ఇది మరీ బాగుందండోయ్! నేను కనపడడ మేమిటి. నేను నాదారిన స్కూలు కెళ్లేదాన్ని. ఈయనేమో రోజూ కిళ్ళీకొట్టుదగ్గర హాజరుగా ఉండేవారు. ఎలక్ట్రిక్ స్థంభాలూ, పోస్టు డబ్బా, గంటస్థంభం, నల్లపిల్లవాడూ వరసగా కనపడేవారు. రోజూ పందెం నాకు మా ఫ్రెండ్సుతో. ఇవాళ ఈ నల్లబ్బాయి వస్తాడని నేనూ, రాడని వాళ్ళూ. నేనే నెగ్గేదాన్ని."

"నాన్సెన్స్...నువ్వు చాలా పొరపాటు పడుతున్నావు రాధా. నేనేం నీకోసం రాలేదు రోజూ. ఏదో తోచక తొమ్మిదిన్నరకి అలా షికారుగా వచ్చేవాణ్ణి. కదరా సాయిబూ!" అన్నాడు గోపాలం.

"అవునవును. వెన కెవ్వడో విలాసార్థం కబ్బెలు కొట్టుకుంది కెళ్లేవాడుటలే. అలాగే నువ్వూ విలాసార్థం ఎండలో షికారు వెళ్ళే వాడివి" అన్నాడు మూర్తి—గోపాలంవంక చూడకుండా.

రాధ పకపక నవ్వింది. "అంతేనండి. మీకు తోచక, ఈయన వెంట షికారుకి సాయం వచ్చేవారు కాబోలు."

"అంతేలే గాని, చెప్పేది వినవమ్మా. సరిగ్గా తొమ్మిదింబావుకి స్నానం చేసి పగటివేషం ప్రారంభించేవాడు. తొమ్మిదీ నలభైకి ఆఖరి పౌడరు కోటింగూ, ఆఖరిసారి డ్రాపు మాలీసూ పూర్తి చేసి బీటుకి తయారయ్యేవాడు."

"పగటివేష మేలెండి. మా స్నేహితురాళ్లనేవారు. 'ఆ నల్లపిల్లవాడి మొహం తెల్ల పౌడరు మయం కదే రాధా' అని. నాకు నవ్వొచ్చేది."

"అదుగో ఆ నవ్వే కొంపముంచింది. అది చూసి వీడు తలక్రిందులైపోయేవాడు. నాకు రెండు కాప్స్టన్ సిగరెట్లు కొనిచ్చేవాడు." జీవీ మూర్తి ఆగి, గోపాలంవంక చూశాడు.

అతగాడి ముఖం పేపరువెనుక ఎర్రగా ఎలిగిపోతోంది. కళ్ళు ఎర్రబడ్డాయి. మూర్తికి వుషారు హెచ్చింది.

"ఇంక చూడమ్మా! నువ్వు వెళ్ళిపోయాక మా ఇంటి వసారాలో కూర్చుని, బరువుగా పొగ నిట్టూరుస్తూ—"ఆ అమ్మాయి కళ్ళలో ఏదో ఏదో వింతవెలుగుందిరా! నా హృదయం అర్థంకాని ఆ వేదనతో నిండిపోతోందిరా అంటూ బోలెడు చదివేవాడు. నేను పేపరు చదువుకుంటూ వుండేవాణ్ణనుకో—"

గోపాలం తొంగిచూసి, తూచి తూచి, కోపంగా అడిగాడు. "అయితే నువ్వు అపుడు సానుభూతితో వినలేదా?"

మూర్తి ఓ దార్యంగా నవ్వాడు. "పూర్తిగా అంత ఇది కాదులేరా..అన్నట్టు రాధా! ప్రతిరోజూ నువ్వు వస్తావా రావా అనో, వీణ్ణి చూస్తావా చూడవా అనో, సందేహం పెట్టుకుని, అంతసేపూ నాకు సిగరెట్లూ వక్కపొట్లాలూ కొనిచ్చేవాడు. ఆ కిళ్ళీకొట్టు నాయరు ఆ రోజుల్లో ఓ సెకండుహాండు కారు కూడా కొన్నాడు. ఇంక, నువ్వు సాయంత్రం కనపడితే, మా ముఠాకి కాఫీ కాస్తాలు కొనిచ్చేవాడు."

గోపాలం ఘర్రుమన్నాడు. "విడికావుతే

వోయ్ కవిత్వాలు చదవకు. ఏదో ఫ్రెండువ్ని కదా అని ఖర్చుపెట్టా గాని, ఈవిషకోసం కాదు" అన్నాడు.

గోపాలం ఉడుక్కోడం చూసి మూర్తికి ఉత్సాహం పూనింది.

"అంతేకాదు. నువ్వు తెల్లచీరా నల్ల రవికా కట్టుకొస్తే మాకు సినిమా. నువ్వు గ్రీటింగ్సు కార్డు అందుకొన్నట్టుగా నవ్వితే సినిమా ప్లస్ కాఫీ హౌస్. శ్రావణ మాసంలో నువ్వు నాగరం పెట్టుకుని కనపడిన మర్నాడు వాళ్ల తమ్ముడికీ నౌకరికీ చొక్కాలు కుట్టించేశాడు."

రాధమ్మ విరగబడి నవ్వింది.

"ఆఖరి కథ చెబుతా విను రాధమ్మా! ఊర్మిళ పెళ్ళి జ్ఞాపకం ఉందా? అప్పుడు మేమిద్దరం వచ్చాం నువ్వు అక్కడికి వస్తావుగదా అని. తీరా నువ్వొచ్చాక ఏంచేశాడో తెలుసా? నా మొహం జిడ్డు కారిందిరా మూర్తీ నువ్విక్కడే వుండూ, అవటాని, వద్దు మొర్రో అని నేను గోల చేసినా వినకుండా బస్సెక్కి మూడుమైళ్లు వెళ్ళి మొహం రుద్దుకుని పౌడరు కొట్టుకుని వచ్చాడు. సరే తీరా వీడు ఇలా వచ్చాడు. రెండు నిముషాలలో నువ్వొ వెళ్ళిపోయావు. భలే కోపం వచ్చిందిలే వీడికి – అదీ సంగతి అంతేటి వీడికి నువ్వు వందరూపాయలు బాకీ అన్నా ఆశ్చర్యంలేదు."

గోపాలానికి కోపం ఏడుపూ ముంచుకొచ్చాయి. "సరేలేరా మూర్తి. నేనే చవటనిలే. నువ్వు సైకిలేసుకుని ఊరంట తిరిగి సాయంత్రానికి సినిమాటిక్కెట్లు బుక్ చేసుకురా. పదింటికి ఇక్కడికి భోజనాని కేడు. ఏయ్! రాధా! నువ్వు అరిటికాయి కూరలో ఉల్లిపాయి వెయ్యడం మానెయ్యి. వీడిక్కూడా అన్నంవండు. నా బాకీ తీర్చకు ఆ" అన్నాడు గబగబా.

జీవి మూర్తి ఈలపాట పాడుతూ సైకిలు తీసుకుని వెళ్లిపోయాడు.

గోపాలానికి కోపం ఇంకా తగ్గలేదు ఎక్కువైంది. అటుతిరిగి కూర్చుని పేపరు చదవసాగాడు. –"అని ఉద్ఘాటించి ఆయన ఇంకా అలా అన్నారు."

రాధకి అనురాగం పెల్లుబికింది. చిరునవ్వుతో, కత్తిపీట పక్కకితోసి, అతని దగ్గర చేరింది. "ఏవండీ, ఇలా చూడండి. మిమ్మల్నే –" అంది అతని మెడని మునివేళ్ళతో తాకుతూ. గోపాలం కోపంగా చదవసాగాడు.

"ప్రస్తుత పరిస్థితులలో భారతీయులంతా ...అబ్బ కళ్లు ముయ్యకు రాధా! నాజోలికి రాకు."

"రాధ ఇంకా గట్టిగా కళ్లు మూసింది.

"కోపం లేదంటే కాని,—" అంది నవ్వుతూ.

"ఊఁ కోపం లేదులే."

"అయితే ఆ పేపరు అలా పారేసి ఇటు తిరగండి మరి."

ఏం అన్నాడు గోపాలం ఇటు తిరుగుతూ. రాధ మళ్ళీ కత్తిపీటదగ్గరకి చేరింది.

"నేను మీ కెంత బాకీ అన్నారు?" అంది ఉల్లిపాయలు ఒలవడం సాగిస్తూ.

"ఉల్లిపాయలు వద్దని చెప్పలే?" అన్నాడు గోపాలం.

"అబ్బ మీ కొక్కదులెండి – కాకి—సరే చెప్పండి బాకీ ఎంతన్నారు?"

"ఎంతో కొంతలే...ఎనభై. ఏం?"

"కోప్పడకండి మరీ. కొంచెం ఆగండి." అంటూ నే అరిటికాయ ముచ్చికతో గచ్చు మీద లెక్కలు వేసింది రాధ.

గోపాలం మూడుసార్లు స్వల్ప విరామాలతో నిట్టూర్చాడు. రాధ లెక్క పూర్తి చేసి తల తృప్తిగా తాటించింది.

"ఊఁ సరే. నా గోల వినండి కాస్త. లెక్కప్రకారం, మీరు నాకు బాకీ ఉన్న మొత్తంలోంచి, నేను మీకు బాకీ ఉన్న మొత్తం తీసేస్తే మీరే నాకు 70 రూపాయలు బాకీ. ఇలా పడెయ్యండి. సాయంత్రం గిరెలు కొనుక్కుంటాను."

గోపాలం అనుమానంతో చూశాడు. "నువ్వు చెప్పేది నేను నీకు ఎదురివ్వాలనా" అన్నాడు.

"ఓను మీరు నాకు ఎదురివ్వాలి."

"నేను నీకు – అంటే నీకు నేను బాకీ వుంటానా?" అంటూ చప్పగా జాలిగా నవ్వాడు గోపాలం.

"మహారాజులా. పాపం మీ కొక్కరికే హృదయాలూ అవీ వుంటాయి. మీరే మనుషులు. మేమంతా రాక్షసులం అనుకున్నారా!"

"అబ్బే: దేవతలనుకు నేవాడిని."

"భోత్తిగా కాదు. మీరు అనుకున్నప్పుడూ, అనుకుంటున్నప్పుడూ, అనుకోబోయేటప్పుడూ కూడా మనుషులనే అనుకోండి. ఏం. మీకు పచ్చజార్జెటు చీర ఇష్టమని మీరు ఉత్తరం రాసినప్పుడు – వన్ వే ట్రాఫిక్కే అనుకోండి – నేను, మా అత్తయ్యనడిగి ముప్ఫయి రూపాయలు అప్పుచేసి, మూడోనాటికే అది కట్టుకుని కనపడలేదూ. మీకు సంతోషమని తెలిసి, ఆదివారం తలంటు మానుకుని సోమవారంనాడు –నడికి తెమిలిపోతున్నా — తలంటు పోసుకుని వచ్చేదాన్ని కాదూ? మీ కిష్టమని కాటిక పెట్టుకు నేదాన్ని ముఖానా పసుపు ఛాయలు మిగుల్చుకు నేదాన్ని. కాళ్లకి పట్టా చేయించుకున్నా. అన్నట్టు — నాగరం కొన్నా! ఆ. ఇవన్నిటికీ అయిన డబ్బు ఇవ్వకోండి."

గోపాలానికి లోపల సంతోషం వేసింది. చివరిసారి పెంకెతనం చేశాడు.

"ఇవన్నిటికీ అనకూడదు. వీటన్నిటికీ అనాలి" అన్నాడు నిర్వికార స్వరంతో.

"బావుంది మధ్యలో వ్యాకరణం మీద ఇంకో బోస్తాకా?"

"వీటికి అనకూడదు – గురించి అనాలి." కాని చెప్పకపోయింది.

"ఆదివారం సాయంత్రాలలో మీరు టీచికివస్తే మా ఫ్రెండ్సుకి పకోడీలు కొనే దాన్ని. మీరు గ్రీటింగ్సు కార్డులు పంపితే మా చెల్లాయికీ, పీలకి చాక్లెట్లు కొనిచ్చే దాన్ని. ఇలాగ నాకూ బోలెడు ఖర్చయిపోతుంటూ అయింది. ఆ అన్నట్టు, అసలు కథ. పెద్ద మి గవిటాన్నా చెప్పాయింకా చాలు? నేను తప్పుగనేవట్టు. ఆనాళ్ల ఊర్మిళ పెళ్ళికి మీరొస్తారుగదా అని మా ఫ్రెండు ద్వారి వ్యాలుసీ సినిమా మానిపించి అరగంట లాటరీ బాడుదా వేయించి, పెళ్ళి పాగిక నాతో తీసుకువచ్చాను నాళ్లందరికీ బస్సు చార్జీలు, కాఫీలు ఇస్తానుకోవల్సొచ్చింది. తీరా వచ్చాక మీరు ఇక్కడ కనపడి అలా మాయమైపోయారు. గంట సేపు చూసి, మా ఫ్రెండ్సుపోరు పడలేక సినిమాకి బయల్దేరుతుంటే మీరు అప్పుడు పౌడరు కొట్టుకుని వచ్చారు. నేను వెళ్లిపోతే నాదా తప్పు. గంటసేపు మీరు నన్ను విడిచిపెస్తే అవన్నీ కృష్ణలీలలు కావోలు. మీకొక్కరికే హృదయముంటుంది. మేం రాక్షసులం" గోపాలానికి తెర తొలగ దనిపించింది.

'ఇంత ప్రగాఢప్రేమ ఉందా రాధా నీకూ' అని తెలుగు వాక్యాలలో అనుకున్నాడు.

ఈ మార్పు కోరుకున్నట్టుగానూ, సంతోషం ప్రకటిస్తున్నట్టుగానూ "రాధా!" అన్నాడు బరువుగా బాధగా అందంగా ఆనందంగా ఇంకా రకరకాలుగా.

రాధ ఉల్లిపాయలు వదిలేసి చేరి చూసింది గోపాలంవంక.

"ఇదికూడా హృదయం పెల్లుబుకవచ్చిన మాటే కదూ? ఇందాక మీరు కోపంలో చెప్పనట్టు?" అంది సూటిగా.


"హృదయాంతరాళాలలోంచి వెలువడిన మాట రాధా."

"అయితే ఉల్లిపాయలు తరగొచ్చునా?"

"నిరభ్యంతరంగా."

కిలకిల నవ్వుతూ చప్పట్లు కొట్టింది రాధ. ఆమె చేతి గాజులు గలగల మన్నాయి.

★



23

సుదర్శనం గారింట్లో ఒక ప్రచ్ఛన్నయుద్ధం సాగుతోంది. సరోజినీ శేఖరం ఒకరి నొకరు సదా ద్వేషించుకొంటూ, పైకి ప్రదర్శించటానికి మాత్రం వెరుస్తూ ఆజన్మ వైరులన్నట్లు కాలం గడుపుతున్నారు. దైనందినావసలరాకు లోటులేకండా, శేఖరానికి పనివాళ్లు వంటమనిషీ అన్నీ అందిస్తారు. కాఫీలకూ భోజనానికి ఇతర చిల్లర అవసరాలకీ అతను సరోజినిని పలకరించవల్సిన పనిలేదు. కాని స్వంత ఖర్చుకు కావల్సిన డబ్బుకి మాత్రం అతను తప్పనిసరిగా సరోజినినే ఆశ్రయించక తప్పడంలేదు! మామగార్ని అడుగుదామంటే నామర్దా. ఎందుకోగాని సుదర్శనంగారి వ్యక్తిత్వం ముందు శేఖరం పిచ్చికల్లే ఐపోయి బాధపడిపోతున్నాడు; తనలో తను కుంచించుకు పోతున్నాడు. ఏదీ అడగలేడు. సుదర్శనంగారు చిరునవ్వు నవ్వితే అత నడగవల్సిన మాటలు గొంతులోనే వుండిపోతాయి. సుదర్శనంగారు అల్లుడితో రోజు మొత్తంమీద మూడు సార్లు మాట్లాడేవాడు; అదైనా చాలా కొద్దిగా.

శేఖరం డబ్బు విషయంలో సరోజినికి లొంగక తప్పింది కాదు. ఆమె సాహచర్యం భరించలేక అతను రోజు మొత్తంమీద పద్దెనిమిది గంటలసేపు వూరిమీదె తిరుగుతున్నాడు. డబ్బు పుష్కలంగా వుంటేనే తప్ప అతనికీ పద్దెనిమిది గంటలు కులాసాగా గడవవు. సరోజినికికూడా అతను తన దగ్గిర వుండడంకన్న ఎటన్నా పోవటమే మేలనిపిస్తోంది. వాళ్లిద్దరూ ఒకర్నొకరు ఐదునిమిషాలకన్న భరించలేని స్థితికి వచ్చారు. ఆ ఐదునిమిషాలైనా శేఖరం ఇనప్పెట్టెవంక చూస్తూవుండేవాడు; సరోజిని మేలిముసుగులో నుంచి అతని ముదురు మొహం వేపుచూసేది తీక్షణంగా. ఒక రాత్రి వేళ లేచి ఆమె శేఖరంవైపు చూసింది. అతని మొహాన మేకప్ తొలగిపోయింది. అతని నిజమైన వయసు కనీసం నలభై వుంటుందని స్పష్టమైంది ఆమెకి. అయితే ఆమె కెందుకో దిగులూ వెయ్యలేదు, మనసులో ఏ ఆవేదనా కలగలేదు. కాని ఎందుకో వికటాట్టహాసం చెయ్యాలనిపించింది. తన వికృతరూపాన్ని తన భర్త వెక్కిరించి నప్పుడల్లా అతని నిజమైన వయస్సును జ్ఞప్తికి తెస్తే చాలు; అతని నోరు మూతబడిపోతుంది. అయితే అతనితో అనవసరంగా ఎటువంటి కయ్యానికీ దిగటం ఆమెకి సుతరామూ ఇష్టంలేదు.

భార్యాభర్తల సంభాషణ అతి సున్నితంగా చాలా క్లుప్తంగా సాగేది.

"సరోజినీ ఒకవంద రూపాయలు కావాలి" భర్త దాదాపు గదిగోడలవంకా ఇనప్పెట్టెవంకా చూస్తూ అడిగేవాడు.

"ఎందుకో" అనేది సరోజిని కొంటెగా నవ్వుతూ.

"ఎందుకో తర్వాత ఖర్చురాసి చూపిస్తా." అనేవాడు శేఖరం లోలోపల మండిపడుతూ.

"ముందే తెలియదా ఆ ఖర్చేమిటో" అనేది భార్య.

"గుడ్డలు కుట్టించుకోవాలి"

"మూడు పెట్టెల గుడ్డలు—పెళ్ళప్పుడే మానాన్న కుట్టించాడుగా"

"అవన్నీ పాతపడిపోయినాయి."

"ఇంకా పదిరోజులన్నా కాలేదే!"

"నీకన్నీ ఆశ్చర్యంగానే వుంటాయి; నీ మొహం చూసి నిన్ను నేను పెళ్ళిచేసుకోటానికి వప్పుకోటం, ప్రపంచంలో అద్భుతాలు తొమ్మిదింట్లోనూ తొమ్మిదోది! మరి అంతకన్న ఆశ్చర్యమూ నేను డబ్బడగడం!"

"ప్రపంచంలో అద్భుతాలు తొమ్మిదేం ఖర్మం! పదండి! పదో చిత్రం ఏమిటో చెప్పనా?"

"ఏమిటది?"

"నలభైఏళ్ల పైచిలుకువాళ్లు ఇంకా బాలకుమారుణ్ణి అనుకోడం; రోజుకో పౌడరు డబ్బా రెండంగుళాల మందంగా పుయ్యడం మొగానికి" కసితీర్చుకుంటున్నట్టు పకపక నవ్వుతుంది భార్య.

"ఛీ! నోరుముయ్యి; వంద రూపాయలకు ఏమిటో వేదాంతం చెబుతున్నావు"

సరోజిని, ఇనప్పెట్టి తీసి, పది పది రూపాయల నోట్లు బైట పడేసి "తీసుకోండి" అంటుంది; శేఖరం రూపాయలు ప్రత్యక్షం కాగానే ప్రసన్నుడైపోతాడు. పోతూపోతూ "చీరియో" అని చెయ్యి వూపుతూ నిష్క్రమిస్తాడు గదినుంచి. అతడు గది దాటి వెళ్ళగానే సరోజిని పక్కమీద పడి తన ఆవేదన తీరేదాకా వెక్కి వెక్కి ఏడ్చేది. కొంతసేపు ఏడ్చాక ఆమె హృదయభారం తగ్గేది.

24

రోజులు దొర్లిపోతున్నాయి. రోజులతోపాటే భాస్కరావుకి తండ్రిపోయిన దిగులు తగ్గి సంసారం దిగులు ఎక్కువైంది. పద్మకి భర్తపోయిన దిగులు మానిపోయి అవ్యక్తమైన మరేదో బాధ పట్టుకుంది. ఆమెకి భాస్క[illegible]

డున్న ఎడం అతి స్వల్పం. గజందూరం. రాత్రిళ్లు వంటయింటిలో పద్మ, తడిక ఇవతల భాస్కర్రావు. అయితే ఏం? పద్మకు ఇంకా తనలోని ఆవేదన ఏమిటో పూర్తిగా అవగాహన కాలేదు. భాస్కర్రావుకి డబ్బు ఎట్లా అనేది తప్ప మరో ఆలోచనే లేదు. గుమ్మల కొట్లో వచ్చే నలభైరూపాయిలు ఆ ముగ్గురి తిండికి కూడా సరిగా చాలటం లేదు. జీతం ఆరునెలల తర్వాత పెంచుతాం అన్నారు. పద్మకి బొట్టూ మంగళసూత్రం మినహాయింపు అయినాయి. ఇందువల్ల ఆమె సౌందర్యానికి వచ్చిన లోటేమీ లేదు. భర్తపోయిన నాలుగైదు నెలలకే ఆమె ప్రవర్తనలో, వేషంలో కొత్తదనం వొచ్చేసింది. తనలోని లోటు ఏదో తీర్చుకోటానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్టుగుంది ఆమె. ఆమెకు ఎప్పటిలాగే భాస్కర్రావు ఆరోగ్య దీపంలా కనపడుతున్నాడు. అయితే అతనికి తన తలంపు ఎట్లా తెలియజేస్తుంది? ఎటూ వీల్లేకుండా వుంది. కారణం ఆమె మనోదౌర్బల్యం వొక్కటే కాదు. భాస్కరం ఆమెపట్ల చూపుతున్న గౌరవం, వాత్సల్యం ఆమెను చేతులు విరిచి కట్టేసినట్టున్నాయి. ఆ పరిస్థితిలో ఆమెకి ఏం చెయ్యటానికీ తోచటంలేదు. ఏదో విసుగు ప్రారంభించింది ఆ వాతావరణంలో. దీనికితోడు సరిగా తిండిలేదు. ఇరవైఏళ్ళ వయస్సులో జిహ్వ చచ్చిపోవటం ఎక్కడైనా వుంటుందా? ఆమెకు క్షుద్బాధ, జిహ్వాచాపల్యం ఎక్కువౌతున్నాయి. ఒక్కొక్క రోజు ఆకలితో చిరుతిండిమోజుతో ఎటయినా పోదామా అన్నంత చిరాకు పుట్టుకొస్తోంది. ఆమెపని బోనులో పెట్టి వేళకింత అని తూకంవేసి మాంసం పడేసే పులిలాంటుగా వుంది.

భాస్కర్రావు ఇది కనిపెట్టలేకపోయాడు. అయితే అదవస్థ అతనికి వుండేవుంటుంది, తనకున్న పాటి ఓర్మి ఆమెకీ వుంటుందనే అతను భావించాడు. అతని కిరాణ్యగుడ్డలకొట్టు పెద్ద గుమాస్తాగారు మరోకపని పెట్టాడు. రాత్రిళ్ళు పదింటిదాకా పెద్దగుమాస్తా సుందరంగారి కూతురికీ, కొడుక్కీ ట్యూషన్ చెబుతున్నాడు భాస్కరం. అతను ఒక పని వొప్పుకున్నాడంటే అది త్రికరణశుద్ధిగా చేస్తాడు; అతనీపనికి ప్రతిఫలం ఆశించలేదు. సుందరంగారి పెద్దరికంపట్ల గౌరవం వుంచి చేస్తున్నాడు. అయితే సుందరంగారు ఊరుకోలేదు. అప్పుడప్పుడూ కొద్దికొద్దిగా డబ్బు ఇస్తూ సర్దుకుంటున్నారు. ఆయనా పెద్ద సంసారి. వాళ్ళ కుటుంబం ఐదుగురు —సుందరంగారు, ఆయన భార్య వరలక్ష్మమ్మగారూ, పెద్దకూతురు అరుణ, పెద్దాడు విశ్వం, చంటిపిల్లాడు జగదీశం. ఈసంసారాన్ని ఓ ఇరుకు కొంపలో పెట్టి వంద రూపాయల జీతం డబ్బులతో నెట్టుకొస్తున్నాడు సుందరం గారు. కూతురు అరుణ థర్డుఫారం చదివి మానేసింది. అయితే ఆ చదువు పోకుండా పెళ్ళయేదాకా చదువుతూ ఇంటిదగ్గిరే వుంటే బాగుంటుందని తోచింది సుందరంగారికి. పెద్దకుర్రాడికీ కూతురికీ భాస్కర్రావుచేత ట్యూషను చెప్పించసాగాడాయన.

అరుణ సంసారపక్షంలో చాల అడకువగా వుండేది. ఆమె అందం కవితలో గణనకొచ్చేది కాదు. చామనచాయగా వుంటుంది. తలొంచుకుని ఇంటిపన్లు చేస్తూ అతుకులేసిన పరికిణీ వల్లెవాటూ వేసుకుని చలాకీగా తిరుగుతూవుంటుందామె. ఆమె వయస్సు పధ్నాలుగు పదిహేను మధ్యలో వుంటుంది. ఎందుకో నవ్వుతుంది ఆమె. భాస్కర్రావు ఎనిమిదిన్నరకి వాళ్లింట్లో అడుగుపెట్టేసరికల్లా చాపవేసి సిద్ధంగా వుంటుంది, పుస్తకాలూ, దీపంతో సహా. తమ్ముడు విశ్వంకూడా పక్కనే కూచుని సుమతీశతకం బిగ్గరగా చదువుతూనో, లేక ఎక్కాలు వల్లిస్తూనో వుంటాడు. సుందరంగారు చేసిన ఏర్పాటుప్రకారం, భాస్కరం పెందలకడే ఇంటికి వెళ్లి భోంచేసి అప్పటికి వాళ్ళింటికి వచ్చేవాడు.

చదువు ప్రారంభమయ్యేది. అరుణ చురుకుగా చదువుతుంది. కుర్రాడు చిలిపి. చదువుతున్నట్టే వుండి ఏదో కొంటెపని చేసేవాడు. భాస్కర్రావు వోపిగ్గా వాణ్ణి సమర్థిస్తూ ఉభయులకూ చదువు చెప్పుతున్నాడు. అతని దృష్టి ఆ అమ్మాయి అమాయకమైన అందంమీద ప్రసరించేది కాదు. ఆమె ఉన్న పరిస్థితుల్లో ఆమెకెలాంటి భర్త వొస్తాడో, ఆమె భవిష్యత్తు ఎట్లా వుంటుందో ఊహిస్తూవుండేవాడు.

సుందరంగారు భోంచేసివచ్చి కూర్చుని, కూతుర్నీ భాస్కర్రావునూ కన్నార్పకుండా చూసేవాడు. ఆయన మనస్సులో ఏదో ఆనందం విశ్రాంతీ ఏర్పడేవి.

ఈ ట్యూషను మొదలైనాక పద్మకు రాత్రిళ్లు మరింత అవకాశం వొచ్చింది ఆలోచించడానికి. ఆమె వొంటరిదైపోయింది. ఆమె ఆడబిడ్డతో తొమ్మిదింటికే పడుకునేది. భాస్కర్రావు రావడానికి పదిన్నరయ్యేది. ఆవిడ ఆలోచిస్తూ తడికవాకిలిదగ్గిర కూర్చునేది. వాకిలిదగ్గిర ఎదురుగా లాంతరుస్తంభం చస్తో బతుకుతో వెలుగుతూ వుంటుంది. ఆవిడలో ఆశలుగూడా అట్లానే దూరంగా మినుకు మినుకు మంటున్నాయి. దరిలోచని మహాసముద్రంలో ఓడలాగా ఆమె కొట్టుకులాడుతోంది ఈ బాధల్నించి విముక్తి ఎట్లాగా అని. ప్రస్తుతం ఆమె బాధ వొక్కటే, తిండి. సుగంతిండి తిని నీళ్ళు తాగి కడుపునింపుకోడం ఆమెకు సాధ్యం కాకుండా వుంది. దీనికి పరిష్కారం ఎట్లాగా అని ఆలోచిస్తోంది రోజుల తరబడి.

లాంతరు స్తంభం వెనక చిన్న డాబా ఒకటి వుంది. దానిమీద ఎవడో ఎప్పుడూ పుస్తకం చేతపట్టుకుని కూర్చునివుంటాడు, బహుశా ఆమెవంకే చూస్తో. ఆమెకూడా అతన్ని ఒకటి రెండుసార్లు చూసింది ఆమె అట్లా చూసినప్పుడల్లా, వాడు, ఆపిది కులికి నట్టు కులికి, వికారంగా నవ్వి, పెదాలు చెవిదాకా సాగలదీసుకుని, ఆ హావిడింలో చేతులో పుస్తకం కిందికి వొదిలేసేవాడు; ఇంకొంచెం కులికితే తానే కిందపడేవాడేమో కూడా. ఏమిటో ఇతను! అనుకునేది పద్మ. అతనికే గనా జబ్బేమో పాపంఅనుకునేది. తనుచూడగానే అతనెందుకట్లా వంకరతిరిగిపోతాడో, ప్రేమ ప్రదర్శన చేసుకోబోయి ఉన్నది కాస్తా ఎందుకు చెరుపుకుంటాడో, ఆమెకి కొంతకాలానిక్కాని అర్థమైంది కాదు. పదిరోజులైనాక అతను ఒకనాడు రాత్రి డాబా దిగి కింది అరుగుమీద కూర్చున్నాడు లాంతరు స్తంభం కనీడలో. ఎంత కనీడైనా అతని వేళ్ళు ఆమెకి అర్థమౌతూనే వున్నాయి. అతని చేతిలో పుస్తకం లేదు. సౌంజ్ఞ చేస్తున్నాడామెకు. పద్మకి చికాకనిపించింది. గిరుక్కున తిరిగి లోపలికి పోయి తడిక వేసుకుని పడుకుంది ఆ పూటకి. పడుకున్నా అతని చేతిలో ఐదు రూపాయల కాయితం ఆమె కళ్ళముందు మెదుల్తూనే వుంది. అయితే దాన్ని తన కిస్తానంటాడేం? నిజంగా ఆ ఐదు తనదగ్గిర వుంటే! ఆమె ఆ రాత్రి నిద్రపోలేదు.

సూర్యోదయం కూడా అతను ఆ డాబా కిటికీలోనే కూర్చుని పద్మ వున్న ఇంటి వంకే చూస్తున్నాడు. పద్మకి రోజు మల్లే పని సాగటంలేదు. మాటిమాటికీ అటు చూస్తుంది. భాస్కరంతో వీడి తంతేమిటో చెబుదామా అనుకుంటుంది. చెబితే అమాంతం వెళ్ళి వాడి ముక్కలు విరగడంతోడు సరిపోతుంది. కాని—ఆమె చెప్పదల్చుకోలేదు. అతను చూపించిన ఐదురూపాయల కాగితం, తన జిహ్వాచాపల్యం, పేగుల అరుపులు ఆమెను నిమిష నిమిషానికీ లొంగదీసుకుంటున్నాయి. ఆమె అటుతిరిగినప్పుడల్లా అతను అదేదో సినిమాలో ఆడంగి కథానాయకుడు, కథానాయకి వంక నోరు వెళ్ళబెట్టుకొని చూసినట్టు చూస్తున్నాడు. ఆమె కెందుకో అతడి చూపు పరమ అసహ్యంగావుంది. అప్పటికి ఉదయం పది గంటలయింది. ఇంతవరకూ ఏమీ తినలేదు ఆమె. పన్నెండింటికి గాని ఇన్ని మెతుకులూ కారం పడెయ్యదు ముసలమ్మ. అందాకా

★ మంచీ - చెడూ ★

ఆకలికి కాళ్లు పీక్కుపోతూ వుంటే అట్లాగే కూర్చోవాలి. ఏమీ తోచదు. ఏదీ చెయ్యలేదు. ఆమె విసిగి, తడిక తీసుకుని లోపల వేపుగా కూచుంది, ఏదో పాత పత్రిక తిరగవేస్తూ.

ఆ డాబాలో వాడు కిటికీనుంచి ఎటూ కదలడు. అక్కడే కూర్చుని వూరికే సిగరెట్లు తగలేస్తో వొచ్చీరాని హిందీపాట అఘోరమైన స్వరంలో పాడుతున్నాడు. పాటచరణం మరిచిపోయినచోటల్లా, 'ఆ—! ఆ—! అనో, గీ—గీ—అనో కూని రాగం తీస్తున్నాడు, "తుంహారి జానతమన్నా సలాము కహతీ—హూ—" ఊ ఊ అని అరుస్తో గుడ్లు తేలేస్తున్నాడు. వాడి పాటతో వాడి యాక్షన్‌తో చంపుతున్నాడు, కాపరం వున్న వాళ్ళనీ, ముఖ్యంగా పద్మనీ. వాడు పాట ప్రారంభిస్తే సరి పద్మకి వొంటిమీద జెర్రులు పాకినట్టయి, అమాంతం వాడి కంఠం కొరికే దాకా అన్నంతకోపం వస్తోంది. వాడెక్కడో మొండి పీనుగల్లే వున్నాడు. గొంతెట్లా ఎండదో తెలియదుగాని, పదినిమిషాలకో కొత్తపాట పాడుతున్నాడు. కాసేపు తెలుగు పద్యాలు, కాసేపు హిందీ పాటలు. రాగం ఎట్లావున్నా తగలడిపోనీ, గొంతేనా బాగుంటే కొంత సహించవచ్చు. గుర్రం సకిలించినట్టు, బర్రె అరుపులాగా, నక్కలు అప్పుడప్పుడు ఏడ్చినట్లు అట్లావుంటుందా కంఠం.

అయినా పద్మ అతనివంక చూస్తోంది, మళ్ళీ ఐదురూపాయలు బైటికి తీస్తాడేమోనని. ఓగంటకల్లా వాడికే వాడి గొంతు బాగోలేదో ఏమో, పాట మానేశాడు. గబగబ బైటికిపోయినాడు; పదినిమిషాలకల్లా చేతులో ఓ పూలచెండు, అరటిపళ్లు, మిఠాయి కొనుక్కువచ్చాడు. పద్మ ఇదంతా చూస్తూనేవుంది. ఆమె కోక వంక నోరూరుతూనే వుంది. ఇంతలో ముసలమ్మ భోజనానికి పిల్చింది. భాస్కర్రావుకూడా వచ్చేడు. భోజనాలదగ్గిర పద్మ ముసలమ్మని అడిగింది. "ఎవడండీ వాడు, పొద్దుణ్ణించీ పాటలతో చంపుతున్నాడు. వాకిట్లోకి పోవటానికిలేదు, బర్రె గొంతేసుకుని అరుస్తున్నాడు" అంది. భాస్కర్రావు నవ్వాడు. "ఎదురు డాబాలో వాడా? వాడు, ఏదో కాలేజీలో చదువు వెలగబెడుతున్నట్టున్నాడు" అన్నాడు.

మేనత్త, "వాడి కార్థం! ఎన్నడూ చదివినట్టు కనపడడేమిరా! ఎప్పుడూ ఆ పాటలు, కూనిరాగాలూ, తప్పితే డాబామీద అడంగి కులుకులు కులుకుతూ షికారుచెయ్యడం. చదువెక్కడేదీ వాడి మొహం" అంది మంటగా.

భాస్కర్రావు నిర్లక్ష్యంగా, "మనకెందుకు పోనిద్దూ" అన్నాడు సంభాషణ ముగించి.

పద్మ ఆలోచిస్తోంది. విద్యార్థా! ఏమిటో వేషాలు! ఏమైతేం? డబ్బున్నట్టుంది పుష్కలంగా వాడికి" అనుకుంది. ఆ క్షణంనించీ ఆమె మనస్సు ఒక కొత్తకోణంలో పని చెయ్యసాగింది.

25

సరోజిని రాత్రి పదకొండింటిదాకా, శేఖరంకోసం ఎదురుచూస్తోంది. ఇంకా ఆమె భోంచెయ్యలేదు. ఏ సినిమాకి వెళ్ళాడో అనుకుందామె. ఏమైతేం, ఒకనాడూ వేళకి రాడు. వంటవాడు ఇంటికి వెళ్ళిపోయాడు. ఇక భర్తకు అన్నం పెట్టాల్సింది తనే. శేఖరం సిగరెట్టు తగలేస్తో పన్నెండింటికి పదినిమిషాలు తక్కువగా వచ్చేడు. మొహం అంతా వాడిపోయివుంది. సహజంగా ప్రదర్శించే వుషారు ఏమాత్రమూ లేదతనిలో. ఏదో సమాధినుంచి లేచివచ్చిన ప్రేతంలాగున్నాడు. కళ్ళు జ్యోతులను మల్లే వున్నాయి.

రావటంతోటే తన గదిలోకి వెళ్ళిపోయాడు. సరోజిని అతని వెనకనే వెళ్ళింది.

"ఏం—ఇంకా నిద్రపోలేదా నువ్వు!" అన్నాడతను విసుగ్గా. ఎందుకో కొద్దిగా తూలుతున్నాడు కూడా: సరోజిని అతను కూర్చున్న కుర్చీవెనక నిలబడి, "భోజనానికి దయచెయ్యండి" అంది వెగటుగానే.

"ఏం అఖ్ఖర్లేదులే. వెళ్లు. నన్ను కొంత విశ్రాంతిగా వుణ్ణియ్యవా!"

"ఎందుకఖ్ఖర్లేదూ? నేను పనికిరాకపోతే పనికిరాకపోయినాను; మాయింటి భోజనం పనికివస్తుందిగా! దానిమీ దెందుకూ కోపం? రండి."

భార్యాభర్తల సంభాషణ ఎప్పుడు ప్రారంభమైనా ఇదే వరస.

"ఛీ—అవతలకు పో—సైతాన్, నన్ను బతకనియ్యవా ఏం?"

"భోజనంపెట్టి చంపటం నా అభిప్రాయం కాదులెండి. మరీ పరాచకాలాడకండి. రండి అన్నానికి. ఇంకా నేను కూడా అన్నం తినలేదు."

"నువ్వు భోంచెయ్యటానికేంవొచ్చింది? అయినా భోంచెయ్యకపోతే మాత్రం ఏం మునిగిపోయిందిలే నీకు! చిరుతిండికి లోటులేదయ్యె. ఇంక అసలు తిండి ఉంటేం లేకేం?"

"అంత దారుణంగా మాట్లాడకండి మరీనూ!" అంది సరోజిని, బాధగా. తన హృదయాన్ని మంచినీ ఎన్నడూ అర్థంచేసుకోడా ఇతను అనుకుంటూ.

"ఏమీ దారుణంలేదు. నీకన్న దారుణంవుందా ఈ భూమ్మీద! పో అవతలకి, నన్ను విసిగించక" అన్నాడు శేఖరం మంచంమీద పడుకుంటూ. సరోజిని అక్కడే కుర్చీలో కూలబడిపోయింది. అభిమానంతో కోపంతో మొహం ఎర్రబడిపోయింది. అసలితను తనను పెళ్ళెందుకు చేసుకోవాలి? ఇట్లా బాధపెట్టటానికేనా?

"అట్లా మాట్లాడి నన్నెందుకు బాధిస్తారు వూరికే? నేనేం తప్పుచేశాను?" అని ఆమె వలవల ఏడ్వసాగింది. శేఖరం ఆమెను వోదార్చటానికి ప్రయత్నించలేదు. గోడవేపు తల తిప్పి పడుకున్నాడు. సరోజిని అంటోంది. "మీక్కావల్సినంత డబ్బు తీసుకోండి, నన్ను ప్రేమించకండి, ఫర్వాలేదు. కాని అకారణంగా నన్ను ద్వేషించకండి" అంది, అతని పాదాలు పట్టుకుని.

"సరేలే—పో, అవతలకి. నాజోలికి రాకుండావుంటే నిన్నేమీ అనను."

"సరేలెండి. భోంచేద్దురుగాని రండి" అంది బతిమాలే స్వరంతో.

"అబ్బబ్బ. చంపేస్తున్నావు! ఈ అర్ధరాత్రి భోజనమేమిటి? నా కొద్దుపో."

సరోజిని విరక్తిపుట్టి వెళ్ళిపోయింది.

మర్నాడు అల్లుడుగారిసంగతి చూచాయగా చెవినిపడటంతోటే సుదర్శనంగారు కూతుర్ని అడిగాడు. "ఏమన్నా కఠినంగా మాట్లాడుతున్నాడా ఏమిటమ్మా" అని లాలనగా అన్నాడు.

"కఠినం అంటే ఏమిటి నాన్నా? ఆయన్నన్న పాపం ఏమిటి? నా మొహం చూశాడు. అక్కణ్ణించి అట్లా మాట్లాడుతున్నాడు" అంది కూతురు ఏడ్పు తక్కువగా.

"అట్లా మాట్లాడుతున్నాడా పకీర్ వెధవ! వాణ్ణి నేను ఊబ్బెట్టి కొన్నాను. ఇప్పటికీ నా సొమ్ముతినే అడ్డగాడిదల్లే తిరుగుతున్నాడు. ఈ తడవ నిన్నేమన్నా అన్నాడంటే నాతో చెప్పు. వాణ్ణి మెడబట్టి బైటికి నెడతాను సరిపోతుంది."

"వొద్దు నాన్నా, ప్రయోజనం లేదు, నలుగురూ నవ్వటంతప్ప."

"బైటకి నెట్టకపోయినా ఏదోవిధంగా గట్టిగా బుద్ధి చెప్పాలి వాడికి. సుదర్శనం అంటే ఏమిటనుకున్నాడో!" (ఇంకా వుంది).

వింతలోకం

ఆవేళ పత్రికకోసం లేదా, రామారావుకోసమో ఎదురుచూస్తూ కూర్చున్నాను ఎంచేతంటే రామారావైనా, పత్రికైనా ఒకటే. అడ్వర్టైజ్‌మెంట్ల గాయకు తాజా వార్తలక్రింద కాలీస్థలం వరకూ ప్రతిదీ వొప్పజెప్పగల మనిషివాడు. ఆవిడ ఉదయం పనులలో నిమగ్నమై వుంది. ఆమె లోకం అంతవరకే పరిమితమై ఉంది. అలాగు ఆలోచిస్తే, ఎవరి లోకపు పరిమితులు వాళ్ళకే వుంటాయి గావును! యుద్ధాలు చేసేవారికి ప్రపంచమంతా యుద్ధరంగంగా కనపడవచ్చు. సెక్సు సినిమాలు చూసేవారికి ప్రపంచం అంతా అందగత్తెలతో నిండివున్నట్టు తోచవచ్చు. రాష్ట్రీయ రాజకీయాలలో మునిగి తేలే వారికి, ఇంకోలోకం కనపడకపోవచ్చు.

నాకైతే, ప్రొద్దున్నే పత్రిక చదవడం, పదిగంటలు కాగానే కాసిని మెతుకులు వేడి ఆరకుండా తిని బ్యాంకికి పరిగెత్తటం; ఐదుగంట్లకు తిరిగి, ఇల్లూ, భార్యా; తప్పి జారి ఒక్కొక్కసారి సినిమా - ఇంతే!

ఎనిమిది గంటలు అయింది. పత్రిక యింకా రాలేదు. రామారావు రొప్పుతూ రోజుతూ పరిగెత్తుకొచ్చాడు. వాడి చేతిలో పత్రిక నలిగిపోయి, ఓమూల చినిగిపోయి కనిపిస్తోంది.

రామారావు నన్ను కుర్చీలో నుండి భుజం పట్టుకుని లేవనెత్తి నిల్చోబెట్టి, "ఏరా! ఏమిటి ఇంకా ఇక్కడ కూర్చున్నావా? మామూలు ధోరణిలో నే వున్నావా?...ఏం చేస్తున్నావురా... నువ్వు? ఈమూల ఓ కొంకిగా కూర్చుని జపం చేస్తున్నావా - లోకం మునిగిపోతూంటేనూ?" అన్నాడు; రాజకీయ నాయకులు అప్పుడప్పుడు ఉద్రేకం పుట్టి ఇట్లానే ఉపన్యసిస్తూ వుంటారు. ఆ జాడ్యం వీడికీ పట్టుకుందేమోనని, "అంత విశేషం ఏముందేం—ఆ పేపర్లో? ... అన్నట్టు పేపరు ఇవ్వాళ బ్లాక్‌మార్కెట్లో అమ్మారటగా! మూడో యుద్ధం ప్రారంభించారేమిటి కొంపతీసి?" అని అడిగాను ఒక్క గుక్కన.

రామారావు ఏదో అనబోతూవుంటే మా ఆవిడ కాఫీ పట్టుకొచ్చి రామారావుముందు టేబుల్ మీదపెట్టి, తలుపు చాటుకుపోయి నుంచుంది.

రామారావు కాఫీ గ్లాసు తీసుకోకుండా, పత్రికపై శీర్షిక మాత్రం చదివాడు. "ఖగోళంలో నిర్విరామంగా తిరుగుతూన్న గ్రహాలలో భయంకర సంచలనం."

అప్పటిదాకా నిర్లక్ష్యంగా వున్నాను గాని, ఈమాట వినగానే ఉలిక్కిపడి "ఏమిటి? పూర్తిగా చదువు" అన్నాను. పత్రిక మొదటిపేజీ అంతా ఈ వార్తకు సంబంధించే వున్నది.

రామారావు నన్ను ఎగతాళి చేస్తున్నట్టు ఒక చూపు చూసి చదవసాగాడు. "బొంబాయి, కలకత్తా, మద్రాస్, చికాగో, లండన్, మాంచెస్టర్, బెర్లిన్, పారిస్, మాస్కో, టోకియో; చుంకింగ్ మొదలైన ప్రధాన నగరాలలో గల నక్షత్ర పరిశోధనాలయాలలో కొన్ని సూక్ష్మమైన వాతావరణ సూచక యంత్రాలు గతరాత్రి అకస్మాత్తుగా ఆగిపోయినాయి. ఇవి ఇలా ఆగిపోవడం

"గంధర్వుడు"

భూమ్యాకర్షణమీద సూర్యునికిగల ప్రభావం తగ్గటాన్ని నిరూపిస్తున్నదని ప్రపంచ విజ్ఞానవేత్తలు భావిస్తున్నారు. ఇందుకు కారణం ఇంకా బోధపడకపోయినా, ఈ పరిస్థితివల్ల భూమికి, సౌరకుటుంబంలోని ఇతర గ్రహాలకీ, వాని ఉపగ్రహాలకి అత్యంత ప్రమాదం సంభవించగలదని నేడు స్టాక్‌హోంలోని విఖ్యాత శాస్త్రజ్ఞులు ప్రకటించారు. విజ్ఞాన శాస్త్రజ్ఞుల్లోకల్లా అగ్రగణ్యుడూ, ఖగోళ పరిశీలనలో నిపుణుడూ ఐన డా॥............నేడు చికాగోలో ఈ పరిణామాల కారణాలు వివరించాడు, సూర్యునికి కొన్ని కోట్ల మైళ్ళ దూరంలోఉన్న ఒక నక్షత్రం ఊహించరాని కొన్ని కారణాలవల్ల సూర్యునివైపుగా రావడంవల్ల, ఆ నక్షత్రపు ఆకర్షణకిలోబడి, సూర్యుడు అతివేగంగా ఖగోళంలోకి పారిపోతున్నట్టు కనుక్కోబడింది. సూర్యుడు ఇప్పటికే ఆ నక్షత్రంవైపుగా ప్రయాణం చేస్తూ, తనచుట్టూ పరిభ్రమిస్తూన్న గ్రహాలనుగూడా లాక్కుపోతున్నాడు. కాని, సూర్యునిఆకర్షణ శక్తికి పరిమితి నిర్ణీత స్థానం ఉన్నవి. ఆ స్థానాన్ని సూర్యగోళం కొద్దిరోజులలో దాటుతుందని అంచనా వేయబడింది. ఇందువల్ల సౌరకుటుంబంలోని గ్రహాలన్నిటిలోనూ 'జీవం' తో కలకలలాడుతూవున్న భూమికి ముఖ్యావసరమైన ఉష్ణం క్షణంక్షణం తరిగిపోతూవున్నది; రెండుమూడు రోజులలోగాని, వారంరోజులలోగాని భూమిపై అతిభయంకరమైన మంచు తుపాను సంభవించగలదని ఊహించబడుతున్నది. లక్ష సంవత్సరాలక్రితం భూమికి ఇలాటి హిమయుగం గడచింది. ఈ పరిస్థితుల్లో మనుష్యులు బతకడం అసంభవం."

రామారావు, పత్రిక చదివి వినిపించి, "పద; ఇవ్వాళ, ఆలిండియా రేడియో గంటకొక్కసారి ఈవార్తల్ని వినిపిస్తుందిట. ఇక్కడేం చేస్తావు. పద" అన్నాడు.

మేం బయల్దేరబోతూంటే మా ఆవిడ "ఏమండి, ఇల్లూ వాకిలీ ఏంగావాలండి ఇట్లా వొదిలేసిపోతే?" అని ఏడ్పుగొంతుతో అంది. దానికీ దిగులుగానేవుంది యీ సమాచారం విన్నతర్వాత.

నేను ఎక్కడలేని ఫిలాసఫీ ఉపదేశించకపోతే ఆవిడ ప్రాణం నిలిచేట్టు కనిపించలేదు. "చూడూ...పిచ్చిదానా! ప్రపంచంలో జీవకోటి యావత్తూ నశించే ఈ సమయంలో నువ్వెవరూ, నేనెవర్ని! ఇల్లేమిటి? వాకిలేమిటి?...అది సరేగానీ వంట తొందరగా కానియ్యి..." అని మామూలు ఫిలాసఫీ చెప్పి రామారావువెంట బయల్దేరా. వాతావరణంలోని విచిత్రమైన మార్పు బయట అడుగుపెట్టింతర్వాతగాని బోధపడలేదు. అది మండువేసవి. అప్పుడు ఉదయం 9 గంటలు. ఎండ నెత్తిమాడగొట్టవలసింది. కాని, శీతాకాలపు సాయంత్రంలాగా చలి వేస్తూవుంది. రామారావు నేనూ ఒకర్నొకరం ఐదునిమిషాలపాటు నిర్ఘాంతపోయి చూసుకున్నాం. మళ్లీ ఇంట్లోకివెళ్ళి రెండు ఉల్లెన్ స్వెట్టర్లు తొడుక్కుని బయల్దేరాం. చలిగాలి ఈ చెవులోంచి ఆ చెవులోకి కొడ్తోంది.

2

ఏ క్షణాన ఈ లోకం హిమపాతానికి గురయి నశిస్తుందో అన్న భీతితో తలొంచుకు నడుస్తున్నాం. ఈ గ్రహాలు ఒకదాన్తో ఒకటి ఢీకొని ముక్కలై పోతా

యేమో! మానవుడు లక్షల సంవత్సరాలుగా విశేష శ్రమకోర్చి నిర్మించిన ఈ నాగరికత యిలా ధ్వంసం కావల్సిందేనా? భీకర జంతు సముదాయాన్ని ఎదుర్కుంటూ, వశిస్తూ, మధ్యమధ్య భూకంపాలు అగ్ని ప్రమాదాలు తప్పించుకుంటూ, మానవుడు మెల్లిగా అనంత కాలపరిణామంలో తన మృగప్రకోపాల్ని అణచుకొని, సహనమూ సాంఘికబుద్ధి అలవర్చుకుని నిర్మించిన ఈ నాగరిక సౌధం చిహ్నమైనా మిగలకుండా నశించవలసిందేనా!

రామారావు ఆకాశం వేపు చూశాడు. నేనూ చూశాను. సరిగ్గా అదే క్షణాన ఈ భూమి మీద కొన్ని లక్షలమంది వివిధ ప్రదేశాల్లో అలా చూస్తూ వుండి వుంటారు. ఆకాశం నీలంగానూ నిర్మలంగాను ఉంది కాని – ఏవో విపరీతమైన కాంతులు అటూ ఇటూ ఊహాతీతమైన వేగంతో సంచరిస్తున్నాయి సూర్యుడు నడినెత్తిమీద ఉన్నా, తాపమూ లేదు, వెనకటంత కాంతీ లేదు. ఏమిటో ఈ ప్రళయం!

సరిగ్గా రేడియోలో ఇదే పదం వినిపించింది. పెద్ద బజారంతా కిక్కిరిసి వుంది. ప్రజలు ఆదుర్దాగా, కళ్ళు పెద్దవిచేసుకుని రేడియో లౌడ్ స్పీకర్లని చూస్తూ వొళ్ళంతా చెవులు చేసుకొని వింటున్నారు. వాళ్ళల్లో నేనెరిగినవాళ్ళెంతోమంది వున్నారు గౌరవనీయులైన పెద్దలూ, ఇతరుల్ని లెక్కచెయ్యని వాళ్ళూ, వ్యాపారంలో లక్షలార్జించిన లక్ష్మీపుత్రులూ దేవాలయాలకి ఆస్తులు రాసిచ్చిన పుణ్యాత్ములూ అందరూ, అన్నిరకాల గర్వాలూ విడిచి ప్రళయంకోసం ఎదురు చూస్తున్నారు. ఈ నిలవచేసుకున్న ఆస్తినీ, గాచుకున్న డబ్బునీ, కట్టించుకొన్న మేడల్నీ పోషించుకొన్న యౌవనాన్నీ, భార్యల్నీ – ప్రళయానికి అర్పించక తప్పదని దిగులుపడుతూ నుంచున్నారు. రేడియో చెబుతూవుంది: "భూమికీ ఇతర గ్రహాలకీ సంభవించనున్న ప్రమాదం అనుకున్నదానికన్నా ఇంకా దగ్గరపడిందని తెలుస్తున్నది. సూర్యగోళం విశ్వాంతరాళంలోకి పారిపొయ్యే వేగం ఈ వేళ మరీ హెచ్చిందని తెలుస్తున్నది. బ్రిటన, ఫ్రాన్స్, అమెరికా సంయుక్త రాష్ట్రాలూ, రష్యా, చీనా, ఇండోచీనా ప్రభుత్వాల అధిపతులు నేడు ఉదయం చర్చించి ఇండోచీనా యుద్ధాన్ని ఆపివేశారు. అనుక్షణమూ యూరప్ నుంచి భయానకమైన వార్తలు వొస్తున్నాయి. అంతర్జాతీయ శాస్త్రజ్ఞుల సలహా యూరసియాన్, అమెరికన్, రష్యన్ ననుసరించి, రాజ్యాలూ, ఇంకా ఉత్తరధృవప్రాంతంలోని దేశాల ప్రజలూ, నాయకులూ, విమానాల్లో దూరప్రాచ్యానికి పారిపోయి వస్తున్నారు. యూరప్ ఆకాశం అంతా విమానాలతో నిండిపోయింది. ఇంగ్లండ్ ఉత్తర భాగంలోనూ, స్కాట్లాండ్‌లోనూ మంచుతుపాను అప్పుడే ప్రారంభమైంది. ఉత్తర ధృవప్రాంతానికి సమీపానగల ప్రదేశాలన్నీ ప్రాణి నిలవడానికి వీల్లేనిభయంకర హిమపాతానికి లోనయినాయిఅని తెలుస్తున్నది. దూరప్రాచ్యంలో ఏప్రాంతం నివాసయోగ్యం అన్న విషయం అతి రహస్యంగా వుంచబడింది" రేడియో వార్తాప్రసారం పూర్తికాగానే ప్రజాసమూహం కలవరపడుతూ తమఇళ్ళకుపోతున్నారు. పదేసిమంది గుంపులుగా కలిసి రొటీన్ పనులు మరిచిపోయి ద్వేషాలూ స్వార్థాలూ వొదులుకుని ఏమిటి – ఏం జరుగుతుంది? ఇందులోంచి తప్పించుకొనేమార్గం లేదా? అని ఆలోచిస్తున్నారు.

మే మిద్దరమూ ఆకాశంవేపు చూస్తూ, మనస్సుకూ ఊహలకీ అందని ఈ అనంత విశ్వాన్ని గురించి ఆలోచిస్తూ, మా మిడిమిడి జ్ఞానాన్ని మాచుట్టూ చేరి వింటున్న పదిమందికీ పంచిపెట్టుతున్నాం. ఆకాశం ఎక్కడికక్కడ నల్లబడుతూవుంది. గాలి హోరు ఎక్కువ అవుతోంది. గగనపథమంతా ఏవో విచిత్ర గతులతో, విపరీత వేగాలతో ప్రయాణించే నెబ్యూలాలతో గందరగోళంగా వుంది ఏక్షణాన వుత్పాతం జరుగుతుందోనని వొళ్ళు గగుర్పొడుస్తూవుంది.

మేము ఒక హోటల్లోకివెళ్ళి కణకణలాడుతూన్న కుంపటిదగ్గిర కూర్చున్నాం. బయట ఏదో ఘోష వినపడుతోంది. కొండలు కరుగుతున్నప్పుడూ, సముద్రాలు పొంగినప్పుడు ఇలాంటి శబ్దాలే వినిపిస్తాయేమో! రామారావు మెల్లిగా రామనామస్మరణ ప్రారంభించాడు. నాకు నవ్వొచ్చింది.

"ఎందుకూ నవ్వుతావు!" అని గదిమాడు రామారావు.

నాకు చాలా కసిగావుంది. "ప్రపంచములో జీవరాసులు అన్నీ అంతమయ్యే ఈ ప్రళయంలో నీ ఒక్కడి పాపాలుమాత్రం పోవాలని నువ్వు రాముణ్ణి ప్రార్థించటం చాలా ఆశ్చర్యంగావుంది! ఇన్ని లక్షల జీవరాసుల్లో, మానవుడే పాపాలూ, పుణ్యాల లెక్కలు తయారుచేస్తూ శిక్షలు విధిస్తూ, తనని సృష్టించిన నంగిశెవల్ని మాత్రం క్షమిస్తూ కూర్చోవటమేనా నీ రాముడికి వుద్యోగం? దేవుడు దుష్టుల్ని మాత్రమే శిక్షించాలనే నియమం గలవాడైతే, ఈ ప్రళయం ఏమిటి? చెప్పు!" అని నిలదీశాను.

రామారావు కాస్త ఆలోచించి, "ఎవరి కర్మ కెవరు కర్తలురా? ఇలా జరగవలసి వుంది – జరుగుతోంది!" అన్నాడు నిక్కచ్చిగా.

"అలాగని – పాపంచేసినాణ్ణి శిక్షించనియ్యవేం? చచ్చేవాణ్ణి చావనియ్యక మందులకోసం మంత్రాలకోసం పరిగెడతావేం? కాస్త అన్నం తినేటప్పటికి కర్మ అని దూసుకుంటావ్! ఛత్" అని వాదనకి ఫుల్ స్టాప్ పెట్టి "పద, ఇంటికి పోదాం. చలి ముదురుతోంది. మంచు తుపాను ఏనిమిషాన ముంచుకువస్తుందో! ఆఖరుసారిగా ఇల్లూ వాకిలీ ఒకసారి చూసుకోవాలి. లే! ఈగాలి ఇంకా ఎక్కువ అయితే మనం బయటకైనా వెళ్ళలేం" అన్నాను. రామారావు మాట్లాడకుండా బయల్దేరాడు. వాడికింకా పెళ్ళి పెటాకులు లేవు, దూరపు బంధువులున్నారుగాని ప్రత్యేకం వాడన్నవాళ్ళెవరూ లేరు. ఆకలి చూసినంత వుంది. వాడికి చిన్నటినుంచి ఎలాంటి ఆశ – జీవితం

★ వింతలోకం ★

మీద! పెళ్ళిచేసుకోవాలనీ, పిల్లల్ని కనాలనీ, లోకాన్నేదో ఉద్ధరించాలనీ బోలెడు ఆదర్శాలతో ఎప్పుడూ కలవరిస్తూండేవాడు. అవన్నీ ఏమైనాయి ఇప్పుడు! నాకు మాత్రం! - నాకూ కోర్కెలున్నై. నా కొక్కడికేనా! లోకంలో ప్రతివాడికీ; సనాతనుడు లగాయతు సంసారివరకూ, మెక్ఆర్థర్ మొదలుకొని మావూరిమునిసిపల్ వుద్యోగులవరకూ అందరికీ తీరనికోర్కెలున్నాయి అవన్నీ ఏమైనాయి! ఒక్క ప్రళయంతో పోవల్సిందేనా? వీల్లేదని ఘోషిస్తున్నాం. కాని! వినేదెవరు? యుద్ధ ప్రేరకులూ, శాంతిప్రియులు, పాపులు, పుణ్యాత్ములూ, జర్నలిస్టులూ, సైంటిస్టులూ, ప్రధానమంత్రులూ, అందరూ ఒక్కసారిగా,...నశించవలసిందే!

ఆలోచనలు తెగవు. కాని, మెల్లిగా తెంచుకుని ఇంట్లోకొచ్చి పడ్డాం. మాఆవిడ తలుపు తీసింది. మళ్ళీ తలుపుమూసేందుకు మేంముగ్గురం బ్రహ్మప్రయత్నం చెయ్యాల్సి వొచ్చింది. పైశాచికంగా వీస్తోంది గాలి. అప్పటి కింకా సాయంత్రం మూడుగంటలన్నా కాలేదు - అయినా చీకటి దట్టంగా వ్యాపించింది. భోజనానికి కూర్చుంటూ రామారావు నావేపుతిరిగి కళ్ళనీళ్ళు పెట్టుకున్నాడు. నాకూ విచారం ఆగలేదు. పైకి ఎవ్వరం విడవలేదుగాని ఆరాత్రల్లా విపరీతంగా భయపడుతూ కూర్చున్నాం. బైట హోరుగాలి. ఆకాశంలో గందరగోళం క్షణం క్షణం అధికమౌతూంది. ఆరాత్రి ఈ విశాలమైన సుందరప్రకృతిలో నివసించే ప్రతివ్యక్తి ఘోరసంఘు మరణాన్ని ఎదురుచూస్తూ మేలుకుని కూర్చున్నాడు. ఉన్న మహారాజులు విమానాల్లో రాకెట్లల్లో దూర ప్రాచ్యంలో గల ఏదో రహస్యప్రదేశానికి వెళ్ళిపోతున్నారట. స్వార్థం. మనిషి అంతరించేవరకూ స్వార్థంనశించదుగావును. కాని ప్రతివాడికీ, తనొక్కడేగాక, తనతోటి ఇంకా చాలామందిపోతున్నారు. అనే జిజ్ఞాసవల్ల ఆ ఉపశాంతి ఏర్పడుతోంది!

3

గంటలు గడిచి తెల్లవారిందని ఊహించుకుని బైటికి వెళ్ళటానికి ఉద్యుక్తులమైనాం. కొద్దిగా చీకటి తగ్గి వెల్తురు వొచ్చింది తూర్పున. కిటికీ సందుల్లోంచి సూర్యబింబంవైపు ఆదుర్దాగా చూశాను. ఎర్రటి అగ్నిగోళంలా కన్పిస్తూంది. ఇదివరకు గ్రహణంరోజున మసిపూసిన అద్దం పెంకులోచూస్తే అట్లా కనపడేది. గాలివేగం గాని, చలి ఉధృతంగాని ఒక్క రవ్వ కూడా తగ్గలేదు. పైగా ఎక్కువౌతున్నాయి. కిటికీ సందులోంచి కనిపిస్తున్నంత మేర ఆకాశం అంతటా లెక్కలేనన్ని జాజ్వల్యమానమైన ఉల్కలు —జ్యోతిర్మయమైన నెబ్యూలాలు సమూహంగా నిండి భయంకరంగా వుంది. కొన్ని గంటలసేపు యీ గాలి యింకా యిలాగే వుంటే రక్తం గడ్డకట్టి ఎక్కడి ప్రాణి అక్కడే జడమైపోతుంది. ఇంతలో ఇంకో సంగతి జ్ఞాపకం వొచ్చింది పత్రికలు వొస్తాయా ఇవ్వాళ?...ఎలా వొస్తాయి? కాని రావాలనే కోర్కెమాత్రం పోలేదు. మామూలు మనుషులకన్న పత్రికల వాళ్లు, రైల్వే కంపెనీ వాళ్ళూ సాహసవంతులు కదా? ఎట్లాగైనా ధైర్యం చిక్కపట్టుకుని బజారుకు పోవాలి కాఫీకూడా తాగాలాయె. హోటల్ అయ్యర్లు ఎన్ని ప్రళయాలు సంభవించినా కాఫీ అందిస్తారనిగా —ప్రతీతి!

రామారావు నా పక్కనే కూర్చుని కిటికీలోనుంచి ఆకాశం వేపు చూస్తున్నవాడల్లా - ఉలిక్కిపడి "చూడు...చూడు..." అన్నాడు కంగారుగా. ఒక బ్రహ్మాండమైన తేజోమండలం - భూమిమీదికి అతి వేగంగా వొచ్చి పడిపోయింది. దానివల్ల ఏమైనా ప్రమాదం జరిగిందో లేదో అప్పుడు నేను ఊహించలేదుగాని, అదొక ఉల్క అని మాత్రం పోల్చుకున్నాను. రామారావు మెల్లిగా లేచి నిలబడి "పేపరుకోసమన్నా బజారుకి పోవాలిగదా? కనీసం ఎక్కడైనా రేడియో వినా వినాలా?" అన్నాడు.

"నిజమే" అన్నాను.

మా ఆవిడ, "ఎక్కడికీ పోవద్దండి. మీకు పుణ్యంవుంటుంది..." అని ఏడ్పు లంకించుకుంది. ఆవిణ్ణి అతి కష్టంమీద సముదా

యించి, ఎప్పుడో కొన్న పాలడబ్బా పుణ్యమా అని కొత్త కాఫీ కాయించుకు తాగి రెండుమూడు దుప్పట్లు కప్పుకుని యుద్ధరమూ బయిల్దేరాం. నీరెండ కాస్తూ వుంది. ఇంచుమించు వెన్నెలలా వుంది. గాలి విసురుకు పూరిళ్లూ, రేకుల షెడ్లూ ఎగిరిపోయినాయి గావును, నిరాశ్రయులైన ప్రజలు డాబాలలో మేడలలో జేరి చలికి వొణుకుతున్నారు. ఏ క్షణానైనా, సంభవించగల మృత్యువుకోసం సిద్ధంగా వుంది జీవకోటి. మాకన్న సాహసవంతులు అప్పటికే బజారులో హోటల్సులోకి చేరారు. రేడియో చాలా గొడవ గొడవగా వినిపిస్తూ వుంది. వాతావరణం సరిగా వుంటేనే అంతంత మాత్రంగా వినిపించే రేడియో ప్రసారాలు విపరీతమైన ఈ గందరగోళంలో సరిగా వినిపించమంటే ఎలా? ఎలాగో... రేడియోలో వినిపించిన మాటల్ని కూర్చుకుని అర్థం చేసుకుంటూన్నాం. అయ్యరు ప్రజలకి వేడి కాఫీ అందిస్తున్నాడు. అదంతా ప్రజలమీద ప్రేమవల్ల కాకపోవచ్చు. కాని - ఏదయితేం? కాఫీ ఇస్తున్నాడు గనక అతన్ని లోలోపల అభినందించాం. భవిష్యత్తు అనేది ఏమీ లేదని స్పష్టమైనప్పుడుకూడా మనిషికి యింకా భవిష్యత్తుమీదగల విశ్వాసానికి ఆశ్చర్యపడుతూ, రేడియో వార్తలు వింటున్నాం.

"దూరప్రాచ్యానికి, వెళ్లాలని బయిల్దేరిన యూరోపియన్ విమానాలు, ఉధృతమైన హిమోత్పాతానికి గురై ఛిన్నాభిన్నమైపోయినట్లు తెలుస్తూంది. ఇప్పటికే ఉత్తర అమెరికా, యూరోప్, ఇంగ్లండ్, రష్యా, చైనాల్లోని ఉత్తర ప్రాంతపు భూభాగాలు దట్టమైన మంచుతో కప్పబడిపోయినాయి..సోదరులారా! మీకు దగ్గరలో కొండగుహలు ఉన్నట్లయితే తక్షణం వాటిలోకి వెళ్ళిపోండి. బతికితే బతకవచ్చు. కాని నిశ్చయంగా చెప్పలేము. వెళ్ళండి...ఢిల్లీ నుంచి రేడియో ప్రసారం ఇంతటితో విరమిస్తున్నాం..."అరక్షణంసేపు ఆగిపోయిన రేడియో గొంతుక మళ్ళీ ఆరంభించింది: "హిమాలయ పర్వతశ్రేణినుండి విపరీతంగా వీస్తున్న మంచుతుపానువల్ల గంగా సింధు మైదానం, దట్టమైన మంచు పట్టి,..." రేడియో ప్రసారం ఆగిపోయింది.

4

మనుష్యులు, గందరగోళంగా పారిపోతున్నారు ఈ క్షణంలో వీళ్ళకి ఏ ఆశయమూ, ఆదర్శమూ లేవు. ఎక్కడికి పోవాలో ఏం చెయ్యాలో తెలియదు. అక్కణ్ణించి పారిపోవటమే వాళ్ళ లక్ష్యంగా వున్నట్లు కనిపిస్తోంది. అందరు సమానంగా పరిగెడుతున్నారు. పిక్కబలం లేనిముసలివాళ్ళూ, చిన్న పిల్లలూ, అనాథలు వొగర్చుకొంటూ, నడుస్తున్నారు; చీకటి, ఆకాశంనిండా విచిత్రమైన కాంతులు; ఎర్రని సూర్యుడు కొడిగట్టిన దీపంలా కనిపిస్తున్నాడు. గుడ్డివెన్నెలలా వుంది ఎండ. ఊళ్లకు ఊళ్లు ఖాళీ ఐపోతున్నాయి. ఎవరికి వారు మృత్యువునుంచి తప్పించుకోవాలని పారిపోతున్నారు.

వాళ్ళని వెంబడిస్తున్న ఆ మృత్యువుకి మాత్రం తరతమభేదాలు లేవు. కులాలు, తెగలూ, జాతులూ ఖండాలూ, అనే భేదం లేకుండా, ఆసన్న మృత్యువునుండి, తప్పించుకోవాలని కాలాన్ని దూరంతో జయించాలనో లేక దూరాన్ని కాలంతో జయించాలనో పరిగెత్తుతున్నారు అంతా! బలహీనులు, రోగిష్టులు, బాలింతలూ, మృత్యుదేవతకి మొదటే బలిఅయిపోతున్నారు. మంచు కురుస్తూ, ఇళ్ళనూ, కోట్లనూ, హిమమయంచేస్తున్నది. పక్షులు ఎగిరేవి ఎగురుతున్నట్టే నీలుక్కుపోతున్నాయి.


ఉత్తరాన్నుంచి, మంచు తుపాను సాగింది. ఇక... యీ నాగరికత, యీ ఆటంబాంబులు, నూట ఇరవైఐదు అంతస్థుల మేడలు, కోటీశ్వర్ల వుత్తమ సంస్కృతులూ, ఉద్గ్రంథాలు, అన్నీ సమాధే!


నేనూ రామారావు జనసమూహంలో విడిపోయ్యాం. నేను, పరిగెత్తుతున్నాను. భార్య ఏమైందంటారా?...ఏమో! నాకేం జ్ఞాపకంలేదు. నేనుమాత్రం ఆ జనసముద్రంలో పడి అక్కడికి పదిహేనుమైళ్ళ దూరంలోవున్న కొండకేసి పరిగెత్తుతున్నాను.

ఏదీ మిగలనప్పుడు స్మృతి మిగులుతుంది. అన్నీ పోయినా జ్ఞాపకాలు నశించవు. ఆ కొండగుహ చేరుకున్న నిమిషం వరకూ నాకు బాగా జ్ఞాపకం వున్నది.....అప్పుడు సూర్యుడు అస్తమిస్తున్నాడు. ఉత్తర దిశ అంతా నల్లగా, మంచుగోడ ముద్ద కట్టినట్లుంది.

5

నేను మెల్లిగా మేల్కొన్నాను. సంవత్సరాలతరబడి పేటికలో ఉంచిపారేసిన శవం, మేల్కొంటే ఎలా వుంటుంది? — అట్లా వుంది నాకు. వెచ్చని సూర్యరశ్మికి చుట్టూ కొండల్లో పేరుకొనివున్న మంచు కరిగి కృష్ణలై, గోదావరులై ప్రవహిస్తోంది. గుహాలోకి కొద్దికొద్దిగా వేడీ వెలుగూ వస్తున్నాయి. గుహాద్వారందగ్గిర మంచు కరిగిపోయి బయట ప్రపంచం కనిపిస్తోంది. చూపుమేరంతా ఒకటే తెల్లని మంచు మైదానం. ఎండకాంతికి వెండిలా మెరుస్తోంది నే నిందులో ప్రవేశించేప్పుడు ఎటు





మండు టెండలో

హిమాచల ప్రదేశ్‌లో సరుకుల రవాణా   ఫొటో: పెంజర్ల (ప్రకాశ్ రావు పాలెం)

★ వింతలోకం ★

ఎంతటి సుందర ప్రకృతి వుండేది! మైళ్ళ తరబడి పంటపొలాలు, ఇళ్ళు వాకిళ్ళు, పుష్టికరమైన మనుష్యులు, అందమైన ఆడవాళ్ళు, ముద్దొచ్చే పిల్లలు, ప్రశాంతంగా జీవిస్తూ, తిండికోసం బట్టకోసం, ఒకరితో ఒకరు పోటీలు పడుతూ, స్వార్థాలతో నశిస్తూ, అబ్బా ఎన్ని రకాలు!

అదంతా ఇప్పుడు ఒకకలలాగుతోస్తోంది, నేనిక్కడికివచ్చి ఎంతకాలమైంది? తిండి లేకుండా ఇంతకాలం ఎట్లా బతకగలిగాను? నా వంద ప్రశ్నలకు ఎవరు సమాధానం చెప్పగలరు? మెలుకువ వచ్చింది, ఆకలి తగుల్కుంది మైకంలో వున్నంతసేపు ఆకలి లేదు మనస్సు పనిచెయ్యడం మొదలు పెట్టగానే, జీర్ణకోశంకూడా మేల్కొంది కాబోలు. మెల్లగా రాతిగోడ నానుకుని లేచి నుల్చున్నాను మొదట్లో కాళ్లు చేతులు, నెత్తురుగడ్డకట్టినందువల్ల సరిగ్గా స్వాధీనం కాక అవస్థపడ్డాను .. నేనొక్కడ్నేనా? . ఇంకెవ్వరూ లేరా? ఇంతకన్న మరణమే మేలు ఎవరైనా కనీసం ఒక్కరైనా తోడులేకుండా బతుకు భరించటం ఎలా? ఈ ఒంటరితనం ఎంత దుర్భరం!

నా వెనక సన్నగా మాటలు, అడుగుల చప్పుడూ వినిపించాయి చప్పున వెనక్కి తిరిగి చూశాను అక్కడొకరు అక్కడొకరుగా ఐదుగురు వ్యక్తులు లేచి నాకు మల్లే నే తడుముకుంటూ గుహాద్వారందగ్గిర కొస్తున్నారు


గుహాద్వారంబయట రాతి బండలు అర్థంగా కదిగినట్లు వరుసగా వున్నాయి ఎండలో కొంత ఎండవకూర్చుంటేనే గాని రక్తప్రసారం బాగా నడవదని తోచింది. నావెనకాల వస్తున్న ఐదుగురూ మౌనంగా బిత్తరచూపులు చూస్తూ, గుహ బైటికి వచ్చి బండలమీద కూర్చున్నారు వాళ్ళల్లో నలుగురు పురుషులు, ఒక స్త్రీ,

వాళ్ల ముఖవైఖరులు పరీక్షించి నా జ్ఞాపకశక్తినిబట్టి ఒకరూ భారతీయులు కాదని తెలుసుకోగలిగాను వాళ్ళని పలకరించాలి

ఇంతలో అందరిలోకీ ముసలివాడయిన ఒకాయన నన్ను సౌంజ్ఞచేసి పిలిచాడు; నేను మెల్లిగా వాళ్ళ దగ్గిరకెళ్లి కూర్చున్నాను మేం ఒకర్నొకరు చూసుకున్నాం చాలాసేపు మా అందరి కళ్లవెంటా నీళ్లు ధారలు కట్టాయి పదినిమిషాలదాకా ఎవరమూ మాట్లాడలేకపోయాం

అదొక అపూర్వ సమావేశం;

వాళ్ళల్లో ముసలాయన జాక్ సుప్రసిద్ధ ఖగోళ శాస్త్రజ్ఞుడు నడికారు వ్యక్తి ఒకాయన చైనీయుడు ఇతను డాక్టర్, మూడో ఆయన రష్యను - ఒక సమష్టి వ్యవసాయ క్షేత్రానికి అధ్యక్షుడు నాలుగో ఆయన అమెరికన్ మెకానిక్ ఐదో వ్యక్తి స్త్రీ మంచి రచయిత్రి, ఆంగ్ల దేశీయురాలు



బండచాకిరీ

ఫొటో: పెండ్యాల (ప్రకాశరావు పాలెం)

మేం ఒకర్నొకరం పరిచయం చేసుకున్నాం, ఇకపై జీవించటం ఎట్లాగనేది మా అందరికీ తట్టిన మొదటి సమస్య

యూదీయ శాస్త్రవేత్త ఇంగ్లీషులో చెప్పసాగాడు, "నా ఆశ్చర్యం ఏమిటంటే ఇదంతా జరిగి ఓ శతాబ్దంపైనే ఐవుంటుంది కాని మనం ఇంకా బతికున్నాం "

చైనీయ డాక్టర్ అందుకున్నాడు బహుశా "రిఫ్రిజిరేటర్‌లో, ఎయిర్ కండిషన్డు గదిలో వున్నట్టు—మనమీ గుహలో భద్రంగా వున్నామేమో!"

"ప్రపంచంలో చాలాచోట్ల ఇట్లాగే అక్కడక్కడ కొంతమంది యింకా బతికి వుండవచ్చుగద!" అని అడిగాను

జ్యాసైంటిస్టు తన జర్మన్ యాసలో ఇలా అన్నాడు "లేదు అసంభవం మేము ఐదుగురం శాన్‌ఫ్రాంసిస్కో నుంచి ఆ హెలికాప్టర్‌లో బయల్దేరేసరికే ఆకాశంలో విపరీతమైన మార్పులు వొచ్చాయి మేము పసిఫిక్ దాటిన రెండుగంటలకల్లా, చంద్రగోళం భూమిమీదికి పడిపోయింది. మా విమానం బలవంతంగా ఇక్కడ దిగిపోయింది ప్రస్తుతం ఆశియాఖండపు దక్షిణ ప్రాంతాలు మాత్రం అదీ చాలా కొద్దిపాటిగా మాత్రమే సురక్షితంగా మిగిలాయి మిగతావన్నీ చంద్రపాతంతో, పొంగినపసిఫిక్ మహాసముద్రంలో మునిగిపోయాయి"

రష్యన్ సమష్టి వ్యవసాయ క్షేత్ర అధ్యక్షుడు కొంచెం వుత్తేజితుడై లేచి నిలబడి ఇలా అన్నాడు "నిద్రలో గడిచింది వంద సంవత్సరాలు గాని, రెండువందల సంవత్సరాలు గాని, మనం ఇకముందు ఏం చెయ్యాలో ఆలోచించాలి!"

చైనీస్ డాక్టర్ దాన్ని బలపరుస్తూ, "అసలు మానవుడి మొదటి అవసరం తిండి, ఇప్పుడు ఎట్లా లభిస్తుందో ఆలోచించాలి" అన్నాడు

ఇంగ్లీషు వనిత, "మనం ప్రయాణంచేసిన హెలికాప్టర్ గుహవెనక పడివుండాలి మనం సురక్షితంగా వున్నామా అంటే, అదీ వుండవచ్చునిగదా అనుకోవాలి? వెళ్ళి చూద్దాం అందులో కొన్ని " అని అంటోంది

ఆమె చెప్పీ చెప్పకముందే మేమంతా గుహ వెనకభాగానికి దారితీశాం దాదాపు రెండుమైళ్ళు నడిచాం ఒకచోట మంచు కొండలా పేరుకుని అప్పుడే కరుగుతోంది. మేం, చేతులతోనూ, రాళ్ళతోనూ, నాలుగైదు గంటలసేపు కష్టపడి హెలికాప్టర్ పక్కద్వారాన్ని తియ్యగలిగాం అమెరికన్ మెకానిక్ లోపలికి వెళ్ళి డబ్బాల్లో నిల్వవున్న పండ్లూ, మాంసం, ఆయుధాలు, ఇతర పనిముట్లు బయటపడేశాడు మేం ఓ బండమీద కూర్చుని డబ్బాలు ఊడగొట్టి యూశాం ఆహారపదార్థాలు ఏమీ చెడలేదు అప్పుడు తయారుచేసినట్టే వున్నాయి

రకరకాల జాతులకీ-మేమే ఏకైక ప్రతినిధులుగా మిగిలాం - ప్రకృతి విలయం కారణంగా, ఏకకుటుంబమైనాము విపరీతమైన ఆకలితో భోంచెయ్యసాగాం అమెరికన్ విమానంలో దొరికిన సిగరెట్టు లైటర్‌తో, నిప్పుచేశాడు ఇంగ్లీషువనిత కాఫీ పెట్టింది ఘుమఘుమలాడే కాఫీ తాగేసరికి మాకు ఏనుగుబలం వచ్చింది

సమస్యలు పర్వతాకారం దాల్చి నుంచున్నాయి మా ఎదట, నిర్జీవ ప్రకృతి మా ముందు విశాలమై భోరుమంటూ కన్పిస్తూవుంది ఈ డబ్బాతిండి సామగ్రితో ఎన్ని రోజులు గడపగలం? ఈ మంచు కరిగేదెప్పుడు? సస్యాలు ఫలించే దెప్పుడు? మేము అందాకా బతికేదెట్లాగు?.

నేను ప్రశ్నించాను ఒక నిమిషం అందరూ ఒకరి మొహాలు ఒకరం చూసుకున్నాం.

రష్యను వ్యవసాయకుడు తన జ్ఞాపకాల్ని నెమరువేసుకున్నాడు ఐదునిమిషాలసేపు ఈలోగా, జర్మన్ - యూదీయ శాస్త్రజ్ఞుడు తన జేబులు తడిమి చిన్న దూరదర్శిని ఒకటి పైకితీసి, దాని సాయంతో ఆకాశంవంక - సూర్యునివంక చూసి, తన గడియారాన్ని సరిచేసుకుంటున్నాడు

రష్యన్ గొంతు సవరించుకుని ఇలా అన్నాడు "నేనొకటి మాత్రం నమ్మకంగా చెప్పగలను రష్యాలో ఒకప్పుడు ఉత్తర ధృవప్రాంతంలో సస్యాలను పరిశీలించటానికి వెళ్ళాను అక్కడ అప్పుడే ఉధృతమైన చలికాలం గడిచి వసంతం వచ్చిందో బండరాళ్ళమీద మంచు కరిగిపోగానే కొన్నిరకాల కుక్కగొడుగులు - మొలిచాయి చాలా పెద్దసైజువి! తింటానికి చాలా ఉపయుక్తమని అక్కడ నివసించే ఎస్కిమోలు అన్నారు నేను స్వయంగా తిన్నాను వండితే చిలగడ దుంపలలాగ వుంటాయి - ప్రస్తుతం మనం అదే స్థితిలో వున్నాం కనుక కొండమీద మనకు ఒక వారంలోగా అలాంటి కుక్కగొడుగులు లభిస్తాయని నా దృఢవిశ్వాసం, అంతే గాదు, ఎండాకాలం బాగా ముదిరినకొద్దీ

వింతలోకం

ఆ ధృవప్రాంతంలో ఒకరకం తృణధాన్యం మూడునెలల పంట దానంతటదే - గడ్డి మొలిచినట్టు మొలిచి ఫలిస్తుంది గింజ రాగులు ఉన్నట్టు ఉంటుంది. అవికూడా మనకు కొండమీద కనిపించవచ్చు .."

6

హెలికాప్టర్ లోనుంచి బయట బడ్డ సామాన్లలో రెండు పిస్టళ్లు బోలెడంత మందుగుండు సామాగ్రి వుంది. వాట్ని ఏం చెయ్యటం అనే సమస్య వొచ్చింది.

అమెరికన్ మెకానిక్ అన్నాడు——"వాట్ని మనం జాగ్రత్తగా వుంచుదాం. ఆత్మరక్షణకు ఆయుధాలు చాలా అవసరం."

యూదు శాస్త్రజ్ఞుడు నవ్వాడు, అర్థస్ఫూర్తిగా. "ఇక్కడ ఉన్నవాళ్లం అరుగురం; మనలో మనకు ఇంతవరకూ ఎట్టి భేదాభిప్రాయాలు గాని రాలేదు. అట్లాంటప్పుడు ఆత్మసంరక్షణ దేన్నుంచి, ఎందుకు నా కర్థం కావటంలేదు మిత్రమా!" అన్నాడు.

చైనీస్ డాక్టర్ అందుకున్నాడు. "మందుగుండు సామాగ్రికి, ఆయన నిఘంటువులో అర్థం అంతవరకే పరిమితమై వుండేది; అందుకాయన ఏంచేస్తాడు? మనం అటువంటి నిఘంటువులమీద ఆధారపడి - ఎప్పుడు ఎవరివల్ల ఏ ప్రమాదం వస్తుందోనని భయపడుతూ ఆయుధాలతో ఒక భయంకరమైన వాతావరణాన్ని సృష్టించుకుని, సదా ఇతరుల్ని అనుమానిస్తూ, అదే నాగరిక లక్షణమనుకున్నాం! ఎంత భయానకంగా బ్రతికామో!"

అమెరికన్ తీవ్రమైన ఆలోచనలో పడ్డాడు. ఈమాత్రం సత్యం అతనికి యింత కాలానికి బోధపడుతున్నదేమో!

రష్యన్ మిత్రుడు అమెరికన్ యువకుడి భుజంమీద ప్రేమగా తట్టి, "మనుషులు ప్రతిదాన్నీ తమ సౌఖ్యంకోసం, సౌభాగ్యం కోసమే సృష్టించారు ఆదిలో. కాని, రాను రాను స్వార్థం పెచ్చుమీరిపోయింది. కేవలం ఆత్మరక్షణకోసమే ఏర్పడ్డ ఆయుధాలు, మానవజాతి వినాశనానికి దారితీసేయి. మనుష్యులు ఒకరి కొకరు—ఏ విషయంలో కానీండి — దేనికి వ్యతిరేకులు ఐనారో, ఔకారో నా కర్థంకాదు; మానవుడు ప్రతి ఇతరుడి సహకారంతో మాత్రమే జీవించగలడన్నది లక్షల సంవత్సరాల జీవకోటి పరిణామ చరిత్ర నిరూపించింది. ప్రతిదీ కృషితోనే గాని లభించదుగదా? అటువంటప్పుడే వైరుధ్యం ప్రబలింది. చాకిరి చెయ్యలేక చేయించుకునేవారు సుఖాల్ని గుత్తగొనటంతో, చాకిరి చేసేవార్ని బానిసల్ని చేయటం అవసరం అయింది. యజమానులు బానిసలకు లోలోపల భయపడుతూ, మానవశక్తికి సాధ్యంకాని ఆయుధాలతో, జాతులకు జాతులను బానిసత్వంలో వుంచి, సుఖించసాగారు. మనం...తీవ్రంగా ఆలోచిస్తే——నిరంతరంసాగుతూవచ్చిన ఈ సంఘర్షణవల్ల నిర్మింపబడిన యీ నాగరికతా, ఆ పేరుతో చలామణీ అయ్యే చరిత్ర, యివి యావత్తూ నిరంతరయుద్ధాలతో, మానవత్వానికి కట్టిన సమాధులుగా మారిపోయింది. దాన్నించి మనం నేర్చుకోవలసింది - మానవుడు ప్రతి ఇతరుడ్ని తనతోపాటే గౌరవించి, వారి కష్టాన్ని గౌరవించి, ప్రకృతి సర్వసమానంగా ఇచ్చే ఫలాలను అందరమూ సమానంగానూ అనుభవించాలి అని!" అన్నాడు చాలా సహజంగా.

అమెరికన్ నవ్వుతూ "నిజమే" అన్నాడు.

నేను జిజ్ఞాసతో వింటున్నాను. ఇంగ్లీషు రచయిత్రి ప్రశాంతంగా గమనిస్తున్నది.

"ఇప్పుడేం చేయాలి ఆ మందుగుండు సామాగ్రిని?" అన్నాడు అమెరికన్ తుదకు.

రష్యన్ ప్రశాంతంగా నవ్వుతూ "మనం ఈ గాలి వెలుతురూ లేని గుహల్లో నివసించలేం. వేరే ఇల్లు కట్టుకోవాలి. దానికి రాళ్లు కావాలికదా? ఈ కొండని ఒకపక్క ఆ మందు పెట్టి పగలగొడదాం. ఆ రాళ్ళు, బంకమన్ను పెట్టి ఇళ్లు కడదాం"అన్నాడు తన నిర్మాణాత్మకధోరణిని చక్కగా వ్యక్తపరచి.

అంతా ఆమోదించాం.

7

వారం రోజులకల్లా రష్యన్ వ్యవసాయకుడు ఊహించినట్టే కొండమీద పుట్టగొడుగులు విపరీతంగా మొలిచినాయి. ఉపయోగించేముందు చైనీస్ డాక్టరు వాటిని పరీక్షించి, తినటానికి పనికివస్తాయని తేల్చాడు. కాని వాటిని వుడకేసుకు తినటానికి చాలా ముఖ్యమైన వస్తువు ఒకటి లేదు. ఉప్పు! ఉప్పు లేంది ఎలా?

కొండలదిగువన అనేక ధాతువులుంటాయని శాస్త్రకారులు లోగడ చెప్పారు. అటువంటి ధాతువులలో ఉప్పుకూడా ఒకటే కదా?...

అంతా తలా ఒకమూలకెళ్ళి పరిశీలించసాగాం. భూమి ఈ ప్రళయంలో విపరీతవేగంతో పరిభ్రమిస్తుండగా రకరకాల ధాతువులు బయటపడినాయి. అట్లాంటి వాటిల్లో వుప్పు ఒకటి. అది బ్రహ్మాండమైన బండలుగా పడివున్నది. మేం కావలసినంత తెచ్చుకున్నాం.

భోజనాలయినాక ప్రతిరోజూ అనేక సమస్యలు గురించి చర్చించేవాళ్ళం.

రష్యను ఒకసారి అన్నాడు, ఈ భారతదేశం ఇతరులకి ఎన్నో వెలుగు బాటల్ని చూపించింది. మహామహులైనవారు ఎందరో ఇక్కడ జన్మించారు. మానవుడు అధోగతికి పోతూవుంటే వాళ్ళు నిజంగా మానవత్వం అంటే ఏమిటో ప్రపంచానికి విప్పి చెప్పారు...

నేను అందుకున్నాను. "కాని ఆ కాలంలో ఎవరువిన్నారు? భారతదేశంలో ఎవరూ ఆమాట వినిపించుకోలేదు. ఆ మహనీయులు చెప్పిన ప్రతి శాశ్వత సత్యానికి కళ్ళుమూసుకున్నారు; గౌతముడు గాంధి - వీళ్లు ఫోటోలలో మాత్రం మిగిలిపోయారు. వాళ్ళ ఉపదేశాలు లైబ్రరీలలో భద్రపరచబడ్డాయి..."

చైనీయ డాక్టర్ అందుకుని ఇలా అన్నాడు: "అప్పటి పరిస్థితులు అట్లాంటివి. స్వార్థపరులు సృష్టించి విడిచిన వర్గసంఘర్షణలు, రంగుసమస్యల బలం ఎక్కువైంది. ఇతర ఏనీతికీ విలువలేని వాతావరణం అంతటా ఆవరించింది. ఇక మనం ఆ సూత్రాన్ని అమలుపరుస్తూ ఓ కొత్త లోకాన్ని సృష్టిద్దాం!"

ఇంగ్లీషు రచయిత్రి కొంచెం జాలిగా అన్నది: "ఈ శుభసమయంలో మనం, మన పూర్వుల్ని ఒక్కసారి తల్చుకుందాం. వాళ్ళు కష్టపడి నిర్మించిన సంస్కృతులకూ నాగరికతకూ చిహ్నాలుగా మిగిలిన మనం, వారు సంకుచిత స్వార్థాలతోనూ అర్థరహిత ఆవేశాలతోనూ కల్పించిన యుద్ధాల్ని, మానవ హత్యా కాండల్ని విస్మరించుదాం. భావిసంతతులకూ, అలాంటి ప్రేరణలను కలగనీయకుండా ఉన్నత మానవత్వాన్ని నేర్పుదాం. భవిష్యత్తు ఆశాజనకమై, భూలోకాన్నొక స్వర్గధామం చేయగలమని విశ్వసిద్దాం. మనుష్యులు తమ్ము తాము నమ్మలేని పరిస్థితులు ఏర్పడి, గంధకం పొటాషు, అణువు మొదలైనవాటిని వినాశకర శక్తులుగా వుపయోగించే దౌర్భాగ్యస్థితినుండి తప్పించుదాం. మనముందు అనంత విశాలమైన ప్రకృతి పచ్చగా కనులపండువుగా కనిపిస్తోంది. అపారమైన ఖనిజసంపద లభ్యమౌతున్నది. పటు

స్మృతి చిహ్నం

జీవితంలో అనుకోని సంఘటనలు ఎన్నో జరుగుతూంటాయి. కొన్ని ఆనందదాయకంగాను, కొన్ని సంతాపకరంగాను, మరికొన్ని ఆశ్చర్యకరంగాను ఉంటాయి. వీటిల్లో ఏదో ఒకటి జీవితంలో చవిచూడడం సంభవిస్తుంది. ఆయా సంఘటనలు అప్పుడప్పుడు కండ్లకు కట్టినట్టు అవుపిస్తూ ఉంటాయి

"మాటఒకటి ఉండాలి మ(హాజ్... డబ్బుదేముంది - ఇవాళ్ళ వస్తుంది రేపు పోతుంది" అప్పుడప్పుడూ ఇప్పటికీ రామం చెవుల్లో ఆ మాటలు ప్రతిధ్వనిస్తూ ఉంటాయి. ఆ మాటలు స్ఫురణకు వచ్చినప్పుడల్లా మనసు వికలమౌతూ ఉంటుంది. ఓ క్షణం దిగాలుపడి కూర్చుంటాడు అశాంతితో ఒక్క నిట్టూర్పు విడుస్తుంటాడు.

* * *

ఆరోజు రామం ఇంట్లో బియ్యం నిండుకున్నాయి చేతిలో డబ్బులేదు. నెలాఖరు రోజులవి. ఎంతలేదన్నా ఆరు రోజులు గడవాలి జీతం రావడానికి. "సాయంత్రం ఆఫీసునుంచి వచ్చేప్పుడు ఏ స్నేహితుడి నైనా చేబదులు అడిగి తెస్తాలే" అని ఆఫీసుకు వచ్చేప్పుడు రాధతో చెప్పివచ్చాడు. ఎన్నడూ అడగనివాడు తోటి గుమాస్తాల్లో ఇద్దరు ముగ్గుర్ని అప్పడిగిచూశాడు. "నెలాఖరులో మనబోటి గుమాస్తాలదగ్గర అయిదు రూపాయలు ఎలాఉంటాయి బ్రదర్!" అని పెదివి విరిచారు. 'ఎలాగా' అని ఆలోచనలో పడ్డాడు రామం. జీతం రాగానే వెచ్చాలతోపాటు నెలకు సరిపడే బియ్యం కూడా తెచ్చి ఇంట్లోపోశాడు. మధ్యలో బంధువు తాకిడీ ఎక్కువ అవడం వల్ల బియ్యం తగ్గిపోయాయి. ఏ ఆభరణమైనా అమ్మి జీతం వచ్చిందాకా గడుపుకుందామన్నా, రాధ మెడలోని మాంగళ్యం తప్ప మరే వస్తువూ లేదు. ఏమీ పాలుపోక అలాగే మధన పడుతూ ఇంటికి వచ్చాడు.

"పిల్లలకు అన్నాలవేళ అవుతున్నదండీ ....మరి కాఫీతాగి బజారుకు వెళ్లివస్తారా?" అంది రాధ.

"డబ్బెక్కడా దొరకలేదు రాధా!" దిగులుగా అన్నాడు రామం.

"మరేలాగండీ...ప్రొద్దున ఖాళీ సీసాలు అమ్మితే ముప్పావులా వచ్చింది. అవి పెట్టి తెండి, ఎన్నొస్తే అన్ని. రే పెక్కడైనా చూద్దురుగాని" అందామె

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

సింగరాజు లింగమూర్తి

◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆◆

రామం కాఫీతాగి సంచీ, డబ్బులూ తీసుకొని బయలుదేరాడు. మామూలుగా తాను బియ్యం తీసుకొనే చోటుకే వెళ్లాడు. రామాన్ని చూడ్డంతోనే "ఆయియే సాబ్ ...అచ్ఛా చావల్ హై" అంటూ ఆహ్వానించాడు దుకాణందారు

ఇదే దుకాణంలో తను ఎన్నోసార్లు బియ్యం కొన్నాడు. కనీసం అయిదురూపాయలకు తక్కువగా ఎన్నడూ కొనలేదు. ఇప్పుడెలా కొనడం? అనుకున్నాడు. భార్య ఇచ్చిన పన్నెండణాలు పెట్టి అదే దుకాణంలో బియ్యం కొనడానికి అతని అభిమానం దెబ్బతినింది. ఇంత తక్కువగా తను బియ్యం కొంటే ఈ వర్తకుడు తన నేవిధంగా భావిస్తాడో? అని భిడియపడ్డాడు. వేరే దుకాణానికి పోయినా బాగుండేది అని కూడా అనుకున్నాడు రామం. కాని, అలవాటు ప్రకారం అక్కడకు తనకు తెలియకుండానే వచ్చాడు. సరే...ఒకళ్ళు అనుకునేదేమిటి అని సరిబుచ్చుకొని, ఆ వర్తకుని చేతిలో ఆ చిల్లర డబ్బులు పడేసి, ఎన్నొస్తే అన్నే ఇవ్వమన్నాడు. ఆ వర్తకుడు ఓసారి రామం మొహంలోకి చూశాడు. బిడియంతో రామం మొహం ప్రక్కకు తిప్పుకున్నాడు. రామం మొహంలో ఎటువంటి భావాలను గుర్తించగలిగాడో యేమో, "మీకీ ఎన్ని బియ్యం పట్టీహుంటే అన్నీ తీస్కోండి మహాజ్ ...డబ్బుకీ ఏం ఫర్వాలేద్" వచ్చీరాని తెలుగులో అన్నాడా వర్తకుడు. అతని మాటలు రామాన్ని ఆశ్చర్యపరిచాయి. ఆ వర్తకుడు ఇలా అప్పిస్తాడని అతనెప్పుడూ ఆశించలేదు. అంతకుముందు ఒకసారి రెండుసార్లు తాను బియ్యం కొంటుంటే, ఎవరోవచ్చి అప్పు అడిగితే ఇవ్వనుపొమ్మని ఖండితంగా చెప్పాడు. అటువంటి వాడు తనకు అప్పెలా ఇసానంటున్నాడు? తనమీద నమ్మకం ఏమిటి? తను ఎక్కడుంటాడో, ఏంచేస్తాడోకూడా ఈ వర్తకుడికి తెలియదే అందులో ఇతనిది స్థావరమైన దుకాణం కాదు. బజారులో ఒక ఒరగాకూర్చుని బియ్యంమాత్రమే అమ్మ

తియ్యని అమృతంలాంటి జలాలను అందిస్తున్నాయి వాటిని మనం నిష్కల్మషమైన మనస్సుతో వినియోగించుకొందాం జీవితం అంటే సంఘర్షణ కాదని;.. జీవితం అంటే 'పొట్టతిప్పలు' మాత్రమే కాదని; జీవితం దుఃఖభాజనం కావనసరం లేదని; జీవితం అంటే ప్రతి ఒకరి సహకారంతో అందరూ ఆనందంగా జీవించటం అనీ; కష్టించి సాధించి, అనుభవించటమనీ; మరణం తథ్యమైనా, దాన్ని బలవంతంగా తెచ్చుకోటం కాదనీ, మనం మన భవిష్యత్ సంతతులవారికి చెబుదాం;" అన్నది: ఆనంద పారవశ్యంవల్ల ఆమె నయనాలు అశ్రుపూరితాలైనాయి

నాటి నానాదేశసమితి ప్రతినిధులుగా మిగిలిన మా అరుగురి కళ్లూ చెమ్మగిల్లాయి

★

★ స్మృతి చిహ్నం ★

లాడు. పోనీ తనేమైనా చాలాకాలంనుంచి ఇతనిదగ్గరే బియ్యం కొంటున్నాడా అంటే అదీలేదు - ఎటొచ్చీ నాలుగైదు తడవుల నుంచితప్ప" అనే ఆలోచల్లో పడ్డాడు రామం.

"చెప్పండీ మహ్రాజ్ ఎన్నిరూపాయలవి ఇమ్మంటారు?" అన్న వర్తకుడి మాటలతో రామం తేరుకొని, "కానీ, ఇప్పట్లో డబ్బురాదు జీతం వచ్చిందాకా" అన్నాడు.

"ఫర్వాలేదు - మాట ఒకటీ హుండాలి మహ్రాజ్! డబ్బుదేముంది ఇవాళ్ళొస్తుంది - రేపు పోతుంది. పదిరూపాయలవి తీస్కోండి, మీకు జీతం వచ్చిందాకా సరిపోతాయి" అన్నాడా వర్తకుడు.

ఇంత ఆకస్మికంగా ఆ వర్తకుడికి తనమీద నమ్మకం కలగడాన్ని గూర్చి విస్మయం పొందాడు రామం. "ఆపదసమయాలలో భగవంతుడు ఏదో రూపంలో తన బిడ్డల్ని కాపాడుతాడు కాబోలు. ఆ భగవంతుడే ఆ వర్తకుని హృదయంలో జొరబడి, అలా అనిపించి సహాయం చేయడానికి ప్రేరేపించి వుంటాడు లేకపోతే ఒక ఊరూ పేరూ తెలియనివాడికి అప్పివ్వడానికి ఎలా పూనుకుంటాడు?" అనే భావపరంపరలు రామంలో కలిగాయి. మనస్సులోనే ఆ వర్తకునికి కృతజ్ఞతలు చెప్పుకొని, బియ్యం సంచీలోకి పోయించుకొని, ఆవర్తకుడు తిరిగి ఇచ్చిన పన్నెండణాలతో కూరలు కొని ఇంటిమొహం పట్టాడు. సంచీలోని బియ్యాన్ని చూసి ఆశ్చర్యపడిన భార్యకు సంగతంతా చెప్పాడు.

"తురకవాడైనా ఎవరో పాపం! చాలా మంచివాడిలాగున్నాడు" అందిరాధ.

"ఏకులమైతే నేం రాధా...గుణం ప్రధానం గాని. నేను అడక్కుండానే ఇచ్చాడు. బియ్యం ఇచ్చాక, నాపేరూ, అడ్రస్సూ అడిగి రాసుకుంటాడేమో అనుకున్నాను. అసలామాటే ఎత్తలేదతను. నేనే చెప్పబోతే, ఎందుకవన్నీ - మాట ఒకటుంటే చాలు అన్నాడు." అని రామం భార్యతో చెప్పాడు. ఆపూట ఆ దంపతులిద్దరూ ఆ వర్తకుని మంచితనాన్నే చెప్పుకుంటూ భోజనం చేశారు.

* * *

మొదటితేదీ వచ్చింది. అందరి గుమాస్తాలలాగే రామంకూడా లక్ష్మీకటాక్ష వీక్షణం కోసం ఉత్సాహంతో ఆఫీసుకు వెళ్లాడు. ఆఫీసులో పనిచేస్తూనే వున్నా, అందరూ జీతాలకోసం గంటలు లెక్కలు పెడుతూ ఎదురుచూస్తున్నారు. మధ్యమధ్య బంట్రోతులను అకౌంట్సు సెక్షనుకు పంపి విషయ సేకరణ చేస్తున్నారు. మూడు గంటలైనా సుముఖమైన జవాబు రాకపోవడంతో ఒక్కొక్కరు నీరసపడసాగారు. "ఇవాళ్లి జీతంరాకపోతే ఇంట్లో కుండలు డింకీలు కొట్టాల్సిందే!" అని ఒకళ్లు, "సాయంత్రంలోగా అద్దె ఇవ్వకపోతే ఇంటి యజమాని నిలువనీయడు" అని ఇంకొకాడు. "ఏం చేయాలో తోచడంలేదు బ్రదర్...నాలుగు రోజులనుంచి వాయిదా వేస్తున్నాను - మా ఆవిడకు ఇంజక్షన్లు కొంటానికి. ఇవాళ్లి కూడా తీసుకెళ్లకపోతే, డాక్టరు ముక్క చీవాట్లు పెడతాడు. పైగా తాను ఇహ మందు ఇవ్వనంటాడు" అని మరొకడు. రామం చేస్తున్న పనిఆపివేసి కూర్చున్నాడు. "అందరి బ్రతుకులూ ఒకలాగానే ఉన్నాయి" అనుకున్నాడు. ఇంతలో ఒక బంట్రోతు వచ్చాడు మందస్మిత వదనారవిందంతో. వాణ్ణిచూసేప్పటికి అందరిమొహాల్లో మళ్ళీ ఉత్సాహం ఉరకలు పెట్టింది. "బ్యాంకు నుంచి డబ్బు వచ్చేసిందిసార్!" అన్నాడు బంట్రోతు. "నెలపొడుగునా బండచాకిరీ చేసి, ఇప్పుడు కూటికీ బట్టకీ చాలని జీతాలు తీసుకోడానికి, ఏదో ఉచితార్థంగా డబ్బు దొరకుతున్నట్టు ఆనందిస్తారేం అంతా" అనుకున్నాడు రామం. కాని ఆభావం ఎక్కువసేపు నిలవలా అతనిలో. ఇవ్వాళ్ళ జీతం రాకపోతే ఎంతమంది ఎన్నివిధాలుగా కష్టపడతారో, ఆత్మవంచన చేసుకుంటారో అతనికి పూర్తిగా తెలియడంవల్ల, ఆ వచ్చే జీతాలు ఉచితార్థంగా లభిస్తున్నట్లు ఉత్సాహపడడం సహజమే అనుకున్నాడు. ఒక పదినిముషాలు గడిచింది. మళ్ళీ అదే బంట్రోతు మొహం ముడుచుకొని, కాళ్లీడ్చుకుంటూ వచ్చేసరికి, అంతా ఒకేసారి "ఏమిటి అలా వున్నావేం?" అని ప్రశ్నలు కురిపించారు. "జీతాలు ఇవ్వడానికి ఇప్పుడు టైం చాలదంటసార్... రేపు ఇమ్మనిచెప్పి తిజోరీకి తాళంపెట్టి రిజిస్ట్రారుగారు వెళ్ళిపోయారు సార్" అన్నాడు బంట్రోతు. దానితో గుమాస్తాల అందరిమొహాలు వెలాతెలాపోయాయి. ఒక్కడి మొహంలోనూ కళాకాంతీ లేదు. ఆఫీసు వదలడానికి ఇంకొహ అర్థగంట టైంవుంది. ఎవ్వరికీ పనిచేయ బుద్ధిపుట్టలా. అందరూ రిజిస్ట్రారుని విమర్శించసాగారు. "దేముడు వరమిచ్చినా పూజారి వరమివ్వడంటే ఇదే కాబోలు" అనుకున్నాడు రామం. మిగతా వాళ్లు రిజిస్ట్రారుని వ్యంగ్యంగా శపించడం మొదలుపెట్టారు. రామం మాత్రం కుర్చీలో జార్లబడి కూర్చున్నాడు. అతనికి తోటి గుమాస్తాల మాటలేం వినరావడంలేదు. "మాట ఒకటీ హుండాలి మహ్రాజ్!" అని ఆనాడు వర్తకుడన్నమాటలే చెవుల్లో గింగురుమంటున్నాయి సరిగ్గా అదేరోజుకు రామం ఇంట్లో బియ్యంకూడా అయిపోయాయి. "ఆ బియ్యం ఇచ్చిన వర్తకుడు తనను మోసకారిగా భావిస్తాడేమో? - ఎట్లాగైనా మాట నిలబెట్టుకోవాలి. కాని ఎట్లా?-తన ఇంటిప్రక్కవాళ్లని అడుగుదామన్నా, వాళ్ళకి అయిదవ తారీఖున గాని

జీతాలు రావు - ఏమిటి చేయడం? పోనీ ఆ వర్తకుడి దగ్గిరికే వెళ్ళి జీతం దొరకలేదని చెప్తే?" అని ఆలోచించాడు. చివరికి అదే ఉత్తమంగా తోచింది. ఆఫీసు వదిలిపెట్టగానే రామం ఇంటికి వెళ్ళకుండా తిన్నగా ఆ వర్తకుడి దగ్గరకువెళ్లి ఎంతో వినయంగా చెప్పాడు. "అచ్ఛా సాబ్.. ఇంట్లో బియ్యం ఉన్నాయో లేవో తీసుకుపొండి" అన్నాడా వర్తకుడు. ఆ మాటలకి రామం మరింత సంభ్రమాశ్చర్యాలు చెందాడు. "జీతం రాలేదంటే నమ్మడేమో అనుకున్నాడు తను. పైగా ఇంకా బియ్యం ఇస్తానంటున్నాడు. ఇదెక్కడి నమ్మకమబ్బా" అనుకున్నాడు రామం. "సరే... మళ్ళీవచ్చి తీసుకువెడతా - సంచీ తేలేదు" అన్నాడు రామం.

"మళ్ళా ఇంతదూరం రావడం ఎందుకు? నా సంచిలో ఇస్తా - రేపు వచ్చేప్పుడు తెద్దురుగాని" అంటూ ఆ వర్తకుడు మరో రెండురూపాయల బియ్యం సంచీలోపోసి రామం చేతికి ఇచ్చాడు.

* * *

మరునాడు రామానికి జీతం అందింది. ఆఫీసు వదలగానే ఇంటికివచ్చాడు. బట్టలు మార్చుకొని కాఫీతాగి ఏకంగా బజారుకు వెడదామనుకున్నాడు ఇంతలో గాలి దుమారం బయలుదేరింది. క్రమేణా వర్షం మొదలై పెద్దపెట్టున కురుస్తున్నది. గంటైనా వర్షం వెలవలేదు. చీకటిపడింది. "ఈ వానలో బజారుకు ఎట్లా వెళ్ళడం.. గొడుగైనా లేదు - పోనీ వానలో తడిసైనా వెళ్ళి ఆ వర్తకుడికి డబ్బు ఇచ్చివద్దామన్నా, ఈ వానకు అతను దుకాణం ఎత్తివేసి వుంటాడు - పోనీ రేపు ఉదయం వెళ్ళి ఇస్తే సరి" అనుకున్నాడు.

తెల్లవారింది రామం బజారుకు వెళ్లాడు. కూరలు తీసుకొని బియ్యం వర్తకుడి కోసం చూశాడు. కాని అతనింకా దుకాణమే పెట్టలేదు. చుట్టుప్రక్కల వుండే దుకాణాల వాళ్లను అడిగితే వచ్చే వేళ అయింది అన్నారు. రామం మరికొంతసేపు అటు ఇటు పచార్లు చేశాడు. ఆ వర్తకుడు ఇంకా రాలేదు. తనకు ఆఫీసు వేళ అవుతున్నది. సాయంత్రం వచ్చి ఇద్దామనుకొని ఇంటి మొహం పట్టాడు.

సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికివచ్చి, బియ్యానికి బస్తా తీసుకొని బజారుకు బయలుదేరాడు రామం. "ఆ వర్తకుడు తనను గూర్చి ఏమనుకుంటూవుంటాడో? తను వెళ్లి డబ్బు ఇవ్వంగానే అతనికి తనమీద ఇంకా ఎక్కువ నమ్మకం కలుగుతుంది." అని ఆలోచిస్తూ రామం నడుస్తున్నాడు. ఎదురుగుండా ఒక శవాన్ని కొందరు తురకలు భుజాలు మార్చుకుంటూ వస్తున్నారు. "పాపం... ఎవరో?" అనుకున్నాడు రామం. "ఆ మరణించిన వ్యక్తి చరిత్ర ఎటువంటిదో?... ఎంత ఆగర్భశ్రీమంతుడైనా, ఎంతటి భోగలాలసుడైనా, ఎటువంటి ధార్మికుడైనా, ఎంతటి ద్రోహచింతకుడైనా, పాపిఅయినా చావు తప్పదుకదా? చావుకు గొప్ప, బీద తారతమ్యం లేదుకదా?...మానవుని జీవితంలో అదే అంత్యఘట్టం. తరువాత ఎంతో మమకారంతో పెంచిన దేహం మట్టిలో కలిసిపోవాల్సిందేకదా?" అనే యోచనలతో తాను మామూలుగా బియ్యంకొనే చోటుకి వచ్చాడు. ఆ స్థలం ఖాళీగా ఉండడంవల్ల ఆశ్చర్యపడ్డాడు ఆ చుట్టుప్రక్కల మరెక్కడైనా దుకాణం పెట్టుకు కూర్చున్నాడేమోనని కలియచూశాడు. కాని ఎక్కడా కనిపించలా. మరో ప్రక్కగా బియ్యం రాసులు పోసి అమ్ముతున్న వర్తకునిదగ్గరికివెళ్ళి అడిగాడు రామం, తనకిచ్చే వర్తకుణ్ణిగురించి.

"అయ్యో... పాపం... చచ్చిపోయాడండీ ...ఇప్పుడే ఆడిశవం ఇటే పోయింది" అన్నాడావర్తకుడు.

ఆ మాటలతో రామం నెత్తిన పిడుగుపడినట్లయింది. ఓక్షణం స్తబ్ధుడైపోయి ఆ శవం పోయినవైపు చూస్తూ నిలబడి పోయాడు. అప్రయత్నంగానే అతని కళ్ళల్లో నీళ్ళు నిండాయి. "మాటఒకటేఉండాలి మ్రాణ

స్మృతి చిహ్నం

...డబ్బు ఇవ్వాళ్లే వస్తుంది, రేపు పోతుంది" అన్న ఆ వర్తకుని మాటలు అతని కర్ణపుటాల్లో ప్రతిధ్వనిస్తున్నాయి. "మనిషి పోయినా మాట నిలచిపోతుందికదా" అనుకున్నాడు రామం. ఒళ్లు తూలిపోతున్నట్లు, కాళ్ళు తేలిపోతున్నట్లు అయింది రామానికి. నిలబడడం కష్టమనిపించింది. ఓక్షణం అరోడ్డుప్రక్కనే కూర్చుండిపోయాడు.

"తను మాట దక్కించుకోలేకపోయాడు. తనమీద ఎంత నమ్మకంవుంటే 12 రూపాయలు అప్పు పెట్టాడు తను ఆ వర్తకుడికి ఋణపడిపోయాడు. ఇక తను ఆ ఋణం తీర్చేదెట్లా? తనను మోసకారిగా - దగాకోరుగా చివరి ఘడియల్లో భావించిఉంటాడేమో!...పోనీ—అతని తాలూకు వాళ్ళు ఎవరైనా ఉన్నారేమో పాపం...తను తీర్చవలసిన బాకీ వాళ్లకిస్తే కష్టాల్లో ఉపకరిస్తుంది. తనకూ కొంత తృప్తిగా ఉంటుంది... పాపం...ఆ వర్తకుడు ఎంతమంచివాడు... తనకు ఎంతో నమ్మకంగా మంచి బియ్యం ఇచ్చేవాడు. ఇంటికి తీసుకువెళ్ళి కొలుచుకుంటే ఇంకో గుప్పెడు బియ్యం ఎక్కువే ఉండేవికాని తక్కువ ఎప్పుడూ ఉండేవి కావు. అంత మంచివాడికి అకస్మికంగా చావెలావచ్చిందో? ముసలీ ముతకా కాదు - రోగం రొష్టూ ఉన్నవాడూ కాదు. దృఢంగా వయస్సులో ఉన్నవాడు ఎలా పోయాడబ్బా?" అనేఆలోచనలు రామంలో చెలరేగాయి

"ఏంసార్.. బియ్యం కావాలా? - ఖాదర్ సాహెబ్ లాగానే నేను కూడా మంచి నమ్మకమైన బియ్యం ఇస్తా - ఒకసారి తీసుకొని చూడండి, మీకే తెలుస్తుంది" అన్నాడావర్తకుడు.

"తనెంత కృతఘ్నుడు ... ఈ సాహుకారు చెప్పిందాకా తను ఆవర్తకుణ్ణి పేరైనా అడిగి తెలుసుకోలేదు" అని పశ్చాత్తాపపడ్డాడు రామం.

తనకు సాయబడిన ఖాదర్ సాహెబ్ ఆకస్మికమరణాన్ని గూర్చి ఆ వర్తకుణ్ణి వివరాలు అడక్కుండా ఉండలేకపోయాడు రామం.

* * *

"పాపం .... ఖాదర్ సాహెబుకు ఆత్మబంధువులు ఎవరూలేరు. చిన్నప్పుడే తల్లిదండ్రులుచచ్చిపోతే మేనమామ పెంచాడు. ఖాదరును నేను మొదటినుంచి ఎరుగుదును. చాలా మంచివాడు. ఆ జాతిలో తప్పిపుట్టాడనిపిస్తుంది. అల్లరి చిల్లరిపనులు చేసేవాడు కాదు. చిన్నప్పటినుంచీ ఒకరికి సహాయకారిగా, నమ్మకస్తుడిగా ఉండేవాడు. అతనికి బుద్ధి తెలిసినప్పటినుంచే మేనమామ అక్కడక్కడా పనుల్లో ఉంచాడు. చివరికి పెళ్లికూడా చేశాడు. ఖాదర్ సాహెబు ఇరుగుపొరుగువారికి ఆత్మీయుడుగా, గొప్ప సహాయకారిగా ఉండేవాడు. అతణ్ణి సహాయం అడగడం తడవుగా వ్యక్తి తారతమ్యం లేకుండా ఆదుకొనేవాగు. కాని అన్నిరోజులు ఒక్క మోస్తరుగా ఉండవుగా. ఖాదరుకు పెళ్ళయిన ఏడాదికే

ఆపడలు

మునలయ్య: రామయ్యా! మీ కాఫీ హోటలు ఆవడలకు బాగా ప్రసిద్ధివహించింది. చిన్నవాడవు గనుక చెపుతున్నాను.

రామయ్య: బాబూ! రెండు ఆవడలు తెస్తాను పుచ్చుకోండి. (ఆవడలు తెచ్చి యిచ్చును)

మునలయ్య: మీ నాయనగారు సుబ్బయ్యగారుపోయి పదిహేనురోజులైనదనుకుంటాను. ఆయన తయారుచేసిన ఆవడలే ఆవడలు! స్వర్గానికి బెత్తెడు ఎడంగా ఉంటాయి.

రామయ్య: చిత్తం బాబూ! నేనుచిన్నవాడినిగనుక చక్కగా రుచిగా తయారుచేయగలనో లేనో అని మా నాయనగారు స్వయంగా తయారుచేసి ఇచ్చిన ఆవడలే యివి. పెద్దబానానిండా నిల్వచేసి పెరుగులో ఊరవేసి చనిపోయినాడు. మా నాయనగారు తయారుచేసిన ఆవడలే యివి. ఇంకో రెండు తీసికొనిరానా బాబూ!

మిలిటరీ ఆర్డరు

యుద్ధరంగంలో హతులై క్షతగాత్రులైన సైనికులు చాలా మంది పడి ఉన్నారు. పటాలపు డాక్టరువచ్చి పడిఉన్న వాళ్ళనాడీ పరీక్షచేసి ప్రాణంలేదని తనకు తోస్తే "హతుడు" అనే చీటిని ఆ మనిషికి కట్టి వెళ్ళిపోయి నాడు. దెబ్బ తగిలి ప్రాణం ఉన్న వానికి "క్షతగాత్రుడు" అనేచీటి కట్టి వెళ్ళిపోయినాడు. శవాలను తీసికొనిపోయి అంత్య క్రియలుచేయడానికి భటులు వచ్చి శవాలను లారిమీద వేస్తు న్నారు.

భటుడు: ఈ సైనికుడు "హతుడు" - తీసి లారీలో వెయ్యండి.

సైనికుడు: అయ్యా! నా కింకా ప్రాణంఉంది బాబూ!


భటుడు: అదంతా నాకు తెలియదు నోరుముయ్! "హతుడు" అనే చీటి నీ మెడలో కట్టిఉందా లేదా? డాక్టరుకన్నా నీవెక్కువ తెలివిగలవాడవా? ఇది మిలిటరీ ఉత్తరువని తెలుసునా లేదా? ఎదురుతిరిగితే తుపాకీ పేలుతుంది కబర్దార్!


భార్య కాలం చేసింది. భార్య మరణంతో ఖాదర్ క్రుంగిపోయాడు. ఆమెను గురించి మనస్సులో ఎంత ఖేదపడినా పైకి ఎంతో గంభీరంగా ఉండేవాడు. తరువాత మేనమామకూడా పోయాడు. ఇక ఖాదరును ఆదరించేవాళ్లు లేకపోయారు. పెంచిన మేనమామ, కట్టుకున్న భార్య పోవడంతో ఖాదరుకు జీవితంమీద విరక్తి కలిగింది. అతను అంత విచారంలో ఉన్నా ఎవరైనా సహాయం కోరితే విసుక్కోకుండా ఆదుకొనేవాడు. "తను ఎవరికోసం బ్రతకాలి" అన్న ప్రశ్న ఖాదరుకు అప్పుడప్పుడు కలుగుతుండేది. "తనకోసం బ్రతకాలి... తనకు సహాయం అపేక్షించే వారికోసం బ్రతకాలి" అని సమాధాన పరుచుకొనేవాడు. వాళ్లదగ్గర - వీళ్ళదగ్గర ఊడిగం చేయడం దేనికని స్వతంత్రంగా జీవించాలనుకున్నాడు. అంతో ఇంతో కూడబెట్టింది ఉంటే బియ్యం వ్యాపారం ప్రారంభించి, బాగానే సంపాదించేవాడు. తొందరలోనే ఒక మంచి దుకాణం పెడ్తానని అంటుండేవాడు. కాని అతనికి మళ్ళీ కష్టాలు దాపురించాయి. ఎటువంటి దుర్వ్యసనాలూ లేని ఖాదరుకు ఒక స్త్రీతో సంబంధం ఏర్పడింది. ఆమెను ఎంతో నమ్మాడు. తన సంపాదన అంతా ఆమెదగ్గరే దాచేవాడు. ఆమెను త్వరలోనే నిఖాకట్టుకొని, ఆ శుభముహూర్తంలోనే పెద్ద ఎత్తున వ్యాపారం ప్రారంభిస్తానని అంటుండేవాడు. ఈమెతో పరిచయం ఏర్పడ్డాక ఖాదరులో మళ్ళీ వెనుకటి ఉత్సాహం ద్విగుణీకృతమైంది. యథాశక్తి ఇరుగుపొరుగువారికి తోడ్పడుతుండేవాడు. కాని, వ్యాపారవిషయంలో మాత్రం ఖరాఖండిగా ఉండేవాడు. రాత్రి మామూలుగా ఆ స్త్రీ ఇంటికివెళ్ళి భోజనంచేసి తన గదికివెళ్ళి పడుకున్నాడుట. అంతే - తెల్లారేప్పటికి పక్కమీద ప్రాణంలేకుండా పడివున్నాట్ట ఖాదరు. ఆ స్త్రీయే విషంపెట్టి చంపిందని అనుకుంటున్నారు అంతా" అని ఆ వర్తకుడు ఖాదర్ జీవితం ఎట్లా వెళ్లబారిందీ క్లుప్తంగా చెప్పి ముగించాడు.

రామం కళ్ళల్లో తిరిగి నీళ్లు నిండాయి. "పాపం...ఖాదరు ఎంత మంచివాడు. అటువంటివాడికి ఆ స్త్రీ ఎలా విషం పెట్టగలిగిందో? ఆమె ఒక రాక్షసి అయివుండాలి. డబ్బు మానవులను ఎంత నీచానికి పాల్పడచేస్తుంది" అనుకున్నాడు రామం. రామం మనస్సు వికలమైపోయింది. బియ్యం కొన బుద్ధిపుట్టలా. ఉత్తసంచీయే పట్టుకొని ఇంటి మొహం పట్టాడు. అతను నడుస్తున్నాడే కాని మనస్సు సంక్షోభంగా ఉంది. అసంతృప్తి, అశాంతి అతణ్ణి కలచివేస్తున్నాయి. ఉండి ఉండి అతని కర్ణపుటాల్లో ఖాదరు అన్న మాటలే ప్రతిధ్వనిస్తున్నాయి. అతని మొహమే కళ్లల్లో మసులుతున్నది. "తను ఖాదరుకు ఋణపడిపోయాడు. తిండికి గింజలు లేకపోతే, సోదరునిలా, స్నేహితునిలా ఆదుకున్నాడు." ఏదో జ్ఞాపకంవచ్చి చేతిలోని బస్తావంక చూశాడు రామం. ఆ బస్తా మడతలో ఆనాడు ఖాదరు బియ్యం పోసి ఇచ్చిన చేతిసంచీ తొంగిచూసింది. ఏం ఆలోచన తట్టిందో యేమో, ఇంటికి వెళ్లేవాడల్లా వెనక్కు మళ్ళాడు రామం. ఒక దుకాణంలో 15 రూపాయల నోట్లు ఇచ్చి అంతకీ చిల్లర తీసుకొని మరో మార్గం వైపు నడిచాడు.

ఆరోజు మహమ్మదీయులకు పవిత్రమైన రంజాన్ పండుగదినం. రకరకాల షేరువాణీలతో, చుడీ పైజామాలతో అమితోత్సాహంతో నడుస్తున్నారు. రామం ఒక మసీదు ముందరగా నడుస్తున్నాడు. మసీదు కళకళలాడుతున్నది జనంతో. "ఖాదర్ ఎంత పుణ్యం చేసుకున్నాడో - పర్వదినం నాడు జీవితం ముగించాడు." అనుకున్నాడు రామం. మసీదుముందర ఎంతోమంది ముష్టివాళ్లు అంగవైకల్యాలు, వృద్ధులు లోపలికి వచ్చేపోయేవారిని యాగిస్తున్నారు. రామం మసీదుకు ఎదురుగా నిలబడి ఆ ముష్టివాళ్లందరినీ పిలిచాడు. బిలబిలమంటూ అతణ్ణి చుట్టివేశారంతా. రామం వాళ్ళందరికీ తాను మార్చుకొచ్చిన చిల్లరనంతా పంచిపెడుతున్నాడు, మనస్సులో ఖాదరును తలుస్తూ. రామం పంచిపెట్టడం అయిపోయింది. నిముషంలో ముష్టివాళ్లంతా అక్కడినుంచి వెళ్లిపోయారు. రామం మసీదు వంక చూస్తూ, "ఖాదరు ఆత్మకు శాంతి ప్రసాదించు భగవాన్" అని మనస్సులోనే నమస్కరించి ఏదో తృప్తితో ఇంటికి బయలుదేరాడు.

రామం చెప్పిన ఖాదరు కథనం అంతా విని రాధ 'పాపం...' అని ఒక్కనిట్టూర్పు విడిచింది. కళ్ళు చెమ్మగిలినాయి. ఇప్పటికీ రామానికి ఖాదరు మాటలు స్ఫురణకు వస్తుంటాయి. ఆ మాటలే ఒక గురూపదేశంగా భావించి జీవితం గడుపసాగాడు. ఆనాడు ఖాదరు బియ్యం పోసిఇచ్చినసంచీ ఇప్పటికీ రామంఇంట్లో జ్ఞాపకచిహ్నంగా పదిలంగా ఉంచబడింది. ★





బొమ్మరిల్లు

చక్కని ఓ చీమలార!

నెమలికంటి భారతలక్ష్మి

ఎక్కడికో పయనమైన
చక్కని ఓ చీమలార!
ఏ దేశము, మీదేగద
రీతిమీర బారుగట్టి?

ఎక్కడికీ, ఎక్కడికీ
ఈసమూహ మెక్కడికీ?
కయ్యానిక, వియ్యానిక,
అయ్యారే, మీరేగుట?

ఒకరి వెనుక, ఒకరు మిగుల
ఓరిమితో పోదురు!
ఎవ్వరోయి మీకు నడిపెడి
ఇంగితజ్ఞ వింతమునులు?

ఎవరో ఒక నేతలేక
ఇంత కట్టుదిట్టముగా
మనుషులమే నడవలేము,
మరి మీ పోకడచిత్రము!

పనిపాటలు లేక మీరు
ప్రాలుమాలి తిరగరుగద!
ఎక్కడికో ఈధాన్యము,
ఎవరిళ్లకు ఈ ఏగుమతి?

మడి, మాన్యము లేదు మీకు,
మరి ధాన్యము సమకూర్తురు!
కళ్లము కాక గింజమైన
కానే కొల్లలు కొల్లలు.

ఏ హేం పొలములతిరిగి
ఈధాన్యము కూర్చితిరి?
ఎవరుచూపె కడుదుర్గమ
మైన బ్రతుకు బాట మీకు?

ఈవివేక మింతపొదుపు
ఎచట నేర్చితిరో కాని,
ఈశక్తిగ మనిషికున్న
ఇక లేమియు ఎక్కడిదీ?

ఎవరివద్ద చదువుకొనే
ఈవిద్దెలు నేర్చినారో?
కోటివిద్యలైన కుడుకు
కూటికేగద, నాకైనను?

ఏమి మీ సర్వదలంచి
ఎటకెటకో పోదురు.
కళ్లమూసుకు ఎప్పుడు తిరుగు
మనసు రాదలేముగదా?



కర్పూరద్వీపయాత్ర

(బొమ్మరిల్లు సీరియల్) నోరి నరసింహశాస్త్రి

39

ఇంతమందికథలూ చెప్పుతూ కూచుంటే మనకథ తెమలదు. రామాయణం చదవండి. మహాభారతం చదవండి. హరివంశం చదవండి. శ్రీ దేవీభాగవతం చదవండి. విష్ణుభాగవతం చదవండి. పురాణాలు ఉపపురాణాలు చదవండి. అవి అన్నీ మంచికథలున్న తేనెతెట్టెలనుకోండి. వాటిలో చాలాభాగం కర్పూరద్వీపయాత్రికుల కథలే. ఇంతవరకూ ఈ కథ విన్నవాళ్లు ఆ కథలలో ఏవేవి కర్పూరద్వీపయాత్రికులవో సులువుగా పోల్చుకోగలరు.

ఇక మన ఎనిమిదిమంది కథకూ వద్దాము.

ఆ ఎనిమిదిచుక్కలూ ఎనిమిది దిక్కులా దిగుతుంటే చూసినవాళ్లు అష్టవసువులు ఈలోకంలో అవతరిస్తున్నారనుకున్నారు. వసువులంటే కలిసి ఉండేవాళ్ళన్నమాట.

అప్పుడు భరతభూమి గణతంత్రరాజ్యంగా ఉన్నది. అంటే ప్రజలే ప్రభువులన్నమాట. దేశానికి అధ్యక్షుడే కాని రాజంటూ ఉండడు.

ఈ ఎనిమిదిమందీ ఎనిమిదిచోట్లా దినదినమూ పెరుగుతున్నకొద్దీ భరతదేశంలో సంపదకూడా వృద్ధికావడం ప్రారంభించింది. జంతువులలో గోకులవృద్ధీ మనుష్యులలో పుణ్యాత్ములవృద్ధీ ఎక్కువైంది.

శుచీ శుభ్రతా సదాచారము పెరిగినై. పెద్ద అంతస్థులున్న పాపిష్ఠిమేడలు ఎవరూ కట్టడంలేదు—పరీక్షిత్తుమేడలో పోయినాడనే, అంతరిక్షమరణం పొందినాడని, కొడుకు నానాఅవస్థలు పడ్డాడు; మేడలు ప్రాణాలు పోయేవాళ్లకుకూడా పనికిరావన్నమాట!—గోమయంతో చక్కగా అలికి ముగ్గులుపెట్టే హోమవేదికలుండే పూరిఇల్లూ పర్ణశాలలూ పెరిగినై.

ఇంటింటా వేదఘోష వినిపిస్తున్నది. బ్రహ్మచారులు శిఖాయజ్ఞోపవీతాలతో మేఖలాదండాలు ధరించి పాలుకారే చెక్కులతో భిక్షాటనానికి పుణ్యస్త్రీలుండేఇళ్ళకు వీధులవెంట నడిచిపోతూ ఉంటే, గాజుకుప్పెలలో వెలిగే సుబ్రహ్మణ్యస్వరూపాలా అనిపిస్తున్నారు. స్నానాలు సంధ్యలు జపాలు హోమాలు ఎక్కువైనవి. గాయత్రీ అనుష్ఠానము పెరిగిపోయింది. యజ్ఞాలు యాగాలు ప్రబలినై. వేదాలు శాస్త్రాలు—అంటే శిక్ష వ్యాకరణము ఛందస్సు నిరుక్తము జ్యోతిషము కల్పము—అధ్యయనము చేసేవాళ్లు వృద్ధిపొందినారు. శ్రౌతస్మార్తకర్మలు విస్తరించినై. దేవపితృకార్యాలలో బద్ధకించేవాళ్లు లేరు. ఆహారవిహారాలలో ఇష్టమువచ్చినట్లు సంచరించడముపోయి మితవ్యవహారము వచ్చింది.

వర్షాలు సకాలంలో కురుస్తున్నవి. కరువులు కాటకాలు లేవు. పంటలు—అంటే పొగాకు గంజాయికాదు—నవధాన్యాలు చక్కగా పండుతున్నవి. జబ్బులు అకాలమరణాలు లేవు. శతాయుర్దాయము సర్వసామాన్యమయింది. చావంటే భయం పోయింది.

★ కర్పూర ద్వీప యాత్ర ★

వెనక రాజుగానూ నెమలిగానూ ఉన్న పిల్లవాణ్ణే ఇప్పుడు గణతంత్రరాజ్యానికి అధ్యక్షుణ్ణిగా ఎన్నుకున్నారు. అతనికి పోటీలేదు. అయితే అతణ్ణి అధ్యక్షుణ్ణిగా చేయడంతో జనానికి తృప్తిలేకపోయింది. మళ్ళీమళ్ళీ అధ్యక్షుణ్ణిగా ఎన్నుకొని ఎన్నుకొని చివరకు అతన్ని రాజుగా అభిషేకించవలెనని జనమంతా పట్టుబట్టారు.

వెనుక బాంబు పగిలిన అల్లరిరోజులలోనే మనరాజధాని హస్తినాపురంనుంచి ఎత్తివేసి వింధ్యకు దక్షిణాన ఏర్పాటు చేశారు. ఇప్పుడది శ్రీశైలశిఖరంమీద నెలకొన్నది. ఇప్పుడు రాజుగారికి కొత్తగా అభిషేకముచేసే పెత్తనము ఎవరు కట్టుకొనేటట్లు?

విద్వాంసులంతా ఆలోచించారు. నర్మదాతీరంలో ఓంకారమనే పుణ్యక్షేత్ర మున్నది. అక్కడ గాలివీస్తుంటే, జాగ్రత్తగా వినేవాళ్లకు, ఓం ఓం ఓం అంటున్నట్లుగా వినబడుతుంది. అందుకనే ఆక్షేత్రానికి ఆపేరు వచ్చింది. సర్వసంగపరిత్యాగముచేసిన ఒక పరమహంస ఆక్షేత్రంలో ఉండి అక్కడ వాయువులో వినబడే ప్రణవనాదంలో తన ఆత్మను లయంచేస్తూ రాత్రింబవళ్ళూ ఆత్మారాముడై ఉంటున్నాడని వాళ్లకు జ్ఞాపకం వచ్చింది. అటువంటివాళ్లనే జీవన్ముక్తులంటాము.

విద్వాంసులంతా పోయి ఆ పరమహంసను శిష్యులతోసహా శ్రీశైలానికి వచ్చి రాజ్యాభిషేకం నడిపించమని ప్రార్థించారు. అత డంగీకరించాడు.

ఆ పరమహంస శ్రీపాద విన్యాసము చేయడంతో శ్రీగిరికి పేరు స్థిరపడ్డది. ఆయన కొత్తరాజుకూ రాణికీ వేదోక్తవిధానంగా సామ్రాజ్యాభిషేకము నిర్వర్తించాడు. వెనక ఇంద్రుడికి బృహస్పతీ, శ్రీరాముడికి వసిష్ఠుడూ-ఇట్లాగే అభిషేకించారని జనము పొంగిపోయినారు.

ఆ అభిషేకమయినతర్వాత అతనికి భరతరాజు అని నామకరణం చేశారు. శాస్త్రీయముగా అభిషేకమైన ప్రతిరాజుకూ మనదేశంలో భరతరాజనే పేరుపెడతారు. అటువంటి భరతరాజులు మాత్రమే ఈదేశము ఏలేందుకు అధికార మున్నవాళ్లు. మిగిలినరాజులు తరాజులే. భరతరాజులు ఏలేదేశము కాబట్టే దీనికి భరతదేశమని పేరు వచ్చింది.

ఈ భరతరాజు రాణితో కలసి పూర్వమువలె చక్రవర్తి కాలేదు. రాజ్యము విస్తరింపజేయలేదు. వెనక జనకమహారాజు మిథిలాపట్టణంలో ఉండి విదేహదేశము ఏలినాడని వింటామే అట్లాగే ఏలినాడు. రాజు ననే అతిశయముకాని, రాజ్యము నాది అనే మమకారముగాని అతనికి ఏకోశానాలేదు. సుఖదుఃఖాలు గాని మానావమానాలు కాని అతనిని అంటడంలేదు. ధర్మము ఏమాత్రము పొల్లుపోకుండా రాజ్యమేలుతున్నాడు. రాణికూడా మహాయోగిని ఐ అతనికి తగిన ధర్మపత్నిగా ఉన్నదనిపించుకుంటూ అహంకార మమకారాలు వదలి రాజును అనుసరిస్తున్నది. వాళ్లు అగ్నిష్టోమము హయమేధము వాజపేయము అతిరాత్రము పౌండరీకము మొదలైనక్రతువులు భూరి దక్షిణలతో మహావైభవంగా చేశారు.

రాజగురు వైన పరమహంస ఓంకారములోగాని శ్రీశైలములోగాని ఉంటూ భరతభూమి అంతా సంచారము చేస్తూ పరమహంస సామ్రాజ్యమేలుతూ భారతీయధర్మము దేశము నాలుగుదిక్కులా సుప్రతిష్ఠితము చేస్తున్నాడు. జీవన్ముక్తుడైన అతడు ఎక్కడనున్నా ఏకాంతియే. అతన్నిచూచినవాళ్లు ఇతడు దక్షిణామూర్తియా, హయగ్రీవుడా, నారాయణుడా బ్రహ్మవసిష్ఠుడా శక్తియా పరాశరుడా వ్యాసుడా శంకరుడా విద్యారణ్యుడా అని సాష్టాంగదండప్రణామాలు చేస్తున్నారు. మళ్లీ లోకంలో శ్రీవిద్యను దక్షిణమార్గంలో ప్రతిష్ఠచేసి శ్రీ లలితారహస్య నామస్తోత్రానికి శ్రీకలాభాష్యము ప్రచారంలోకి వచ్చేట్లుచేశాడు.

వెనక హంసగా వచ్చిన పిల్లవాడే ఇట్లా పరమహంస ఐనాడని గుర్తించారా?

పూర్వము మంత్రి భార్యగాఉన్న పిల్ల ఇప్పుడు పురుషజన్మ ఎత్తింది. అత డిప్పుడు పరమహంసకు

శిష్యుడై సోమయాగమునుండి పౌండరీకాంత క్రతువులు శ్రద్ధతో కామన లేకుండా చేసి అధ్యయనము అధ్యాపనములతో అగ్నికి సపర్యలుచేస్తూ మహాయోగియై ఉన్నాడు.

వెనక చిలకలుగా ఉన్న భార్యాభర్త లిద్దరూకూడా ఇప్పుడు పురుషులుగానే పుట్టారు. అందులో ఒక డిప్పుడు శిల్పి ఒకడు చిత్రకారుడూ అయినారు. శ్రీశైలములో రాజభవనాలు దేవసదనాలు కట్టించినా అందులో విగ్రహాలు సిద్ధముచేసినా చిత్రాలు చిత్రించినా అలంకారాలుచేసినా—అంతా వాళ్లే. శ్రీదేవి రూపాలు సదాశివ ప్రతిమలు నారాయణచిత్రాలు సూర్యాకృతులు—ఎన్నెన్నో ప్రదర్శిస్తున్నారు.

వాళ్లిద్దరికీ రెండురకాల సంతానాలు అభివృద్ధి ఐనవి. ఒకటి కన్న సంతతి. రెండవది శిష్య సంతతి. వాళ్ళూ వాళ్ల ఉభయసంతతులూ కలిసి శ్రీశైలమేకాక భరతదేశమంతా దివ్యభవనాలతో దివ్య ప్రతిమలతో దివ్యచిత్రాలతో నింపివేస్తున్నారు. వాళ్లకిప్పుడు ఆంతరదృష్టి అలవడింది. అందుచేత తాము కర్పూరద్వీపమునుంచి ఇంతవరకూ చేసిన యాత్రా, దారిలో చూసిన విశేషాలూ—అంతా వాళ్లు యోగనేత్రంతో చూడగలుగుతున్నారు. అవే ముఖ్యంగా ఈ లోకానికి వాళ్లు ప్రదర్శిస్తుంటే అతిలోకముగా ఉన్నవని జనమంతా అద్భుతానందాలు పడుతున్నారు. ప్రతిమలలో తూకము తప్పదు. చిత్రాలలో రేఖలలోగాని వర్ణములలోగాని సామరస్యము తప్పదు. రెండింటిలో దివ్యభావన స్ఫురిస్తూ ఉజ్జ్వలంగా ఉంటుంది. అన్నిటిలో లయ ఉంటుంది. దివ్యకళాసంప్రదాయాలు వాళ్లు లోకంలో ప్రతిష్ఠించారు.

ఇక కోకిలలుగా ఉండినవాళ్లేమైనారు? ఏమి చేశారు?—అడగడమెందుకు? గాయకుడు గాయకుడుగానే ఉండిపోయినాడు. నారదుడో తుంబురుడో ఈలోకానికి దిగివచ్చాడనిపించాడు. గానము బ్రహ్మవిద్య అనే జ్ఞానము లోకమంతా వెల్లడించాడు. అతడు వాగ్గేయకారుడై స్వర్గంలో తాను విన్న గానముకంటె గంభీరమైన గానము ఈలోకంలో పాడుకొలిపినాడు.

కోకిలమ్మకూడా పురుషజన్మమెత్తింది. అతడే భరతరాజుగారి ఆస్థానకవి. లోకము వెనక అల్లకల్లోలంగా ఉన్నప్పుడు కవిత్వమంటే ఏమిటి అనే చర్చలు ఎక్కువైపోయినవి. అందరికీ అర్థంకావతెనని కొందరూ; నీ ఊహాగానాలెందుకయ్యా మాకు ఈలోకంలోకి దిగిరావయ్యా అని కొందరూ; రసాలెందుకయ్యా ఈకాలంలో విప్లవకవిత్వము చెప్పవయ్యా అని కొందరూ; మాకు అర్థకామాలు పొగడే ప్రగతిపదాలు చెప్పమని కొందరూ—ఈవిధంగా కవిత్వముఆదర్శాలు పత్రికలలో పుస్తకాలలో ఉపన్యాసాలలో ఒకటే తీరున కురిపించేవాళ్లు—అందులో ఒక్కరూ కవిత్వము చెప్పేవాళ్లుగాని చెప్పినకవిత్వము తెలుసుకోగలవాళ్లుగాని ఉండేవాళ్లుకాదు. వాళ్లకు కావలసింది కవిత్వముకాదు, శుష్కప్రవాదము. ప్రచారము రసికలోకానికి మాత్రము బాంబుదెబ్బ ఈఒక్కమేలు చేసింది.—ఈ పిచ్చిగోడవఅంతా చల్లార్చింది. భరతరాజు ఆస్థానకవి భ్రమరాంబ సన్నిధిలోనో మల్లేశ్వరుడి సన్నిధిలోనో పాతాళగంగఒడ్డునో శిఖరేశ్వరము మీదనో కూర్చుని లోకసంగ్రహము కోసము అంతరంగములో మంచి పుట్టుకొని వచ్చేకావ్యాలు చెబుతున్నాడు. అతనికి యోగదృష్టితోపాటు పూర్వజన్మజ్ఞానము కలిగింది. అతడు తన కర్పూరద్వీపయాత్రనే మహాకావ్యంగా చేశాడు. అది వాగ్దేవతలు లలితాంబికను స్తోత్రముచేసిన అనంతార్థస్తుతిగా ఉన్నది. వాల్మీకిరామాయణంవలె మధురంగా ఉండిహృదయానికి హత్తుకుంటుంది. సత్యవ్రతుడి కవిత్వమువలె సత్యపథము తప్పకుండా ఉంటుంది. బ్రహ్మానందము ఎరగనివాళ్లకు అది బ్రహ్మానందతుల్యమైన రసము పుట్టించేదిగా ఉన్నది.

వారిద్దరికీకూడా రెండువిధాల సంతతీ లోకమంతా వ్యాపించి వృద్ధిపొంది ఈలోకాన్ని లయబద్ధమూ రసమయమూ చేసింది.

ఈ విధంగా ఉంటే ఈలోకము స్వర్గాన్ని మించి ఉండదూ?

స్వర్గంలో ఉండగా వాళ్లు ఎప్పుడూ పాతికేళ్లవాళ్లుగానే ఉన్నారుకదూ! ఈమాటు భూలోకానికి దిగివచ్చిన తర్వాత ఎన్నాళ్లుపోయినా పదహారేళ్లు దాటని వాళ్లల్లే ఉంటున్నారు.

★ కర్పూరద్వీపయాత్ర ★

40

వాళ్లు ఈలోకంలో చేసినదానికి తృప్తిపడ్డారు! కర్పూరద్వీపంలోనుంచి బయలుదేరి వచ్చినందుకు కృతార్థులమైనా మనుకొన్నారు.

ఒకనాడు కర్పూరద్వీపంలో వాళ్ల అమ్మా నాన్నా పిలుస్తున్న పిలుపు వినపడ్డది వాళ్లకు.

వెంటనే 'ఓ' మంటూ బయలుదేరారు.

ఈమాటుగుర్రాలు కానక్కరలేదు. తోటి భటులుండి తీసుకొని పోనక్కరలేదు. విమానాలుకూడా అవసరం లేదు. వాళ్లిప్పుడు సుఖదుఃఖాలు రెండూ దాటిపోయినారు. సర్వాత్మత్వము అనుభవిస్తున్నారు. అంటే ఏమో తెలుసా? నేనూ మీరూ అందరమూ ఎవరికివాళ్లము నేను నేను అని చెప్పుకుంటాము. ఇన్ని నేనులూ ఒకటేననే సంగతి వాళ్ల అనుభవంలోకి వచ్చిందన్నమాట.

ఎవరికి వాళ్లు ఒంటరిగానే బయలుదేరారు.

ఓంకారంలో బయలుదేరిన పరమహంస సూర్యుడికంటె ఎక్కువగా వెలుగుతున్నాడు. కర్పూర ద్వీపానికి సూర్యమండలం మధ్యగుండా సరాసరి దగ్గరదారి ఉన్నది. ఆ వెలుగుదారిగుండా అతడు సూటిగా అవ్వాయి చువ్వవలె రివ్వున ఎగిరిపోయినాడు. ఆ కాంతిచూసి సూర్యుడు గడగడలాడిపోతూ తన హృద యంలోనుంచి అతనికి దారిచేశాడు. క్షణంలో అతడు కర్పూరద్వీపం చేరుకొని 'నాన్నా!' అంటూ నాన్నను కౌగిలించుకొన్నాడు. అంతే! ఇద్దరూ ఒకటైనారు.

మిగిలిన ఏడుగురూకూడా బయలుదేరారు కాని వీళ్లకాంతి చల్లటికాంతి. దగ్గరదారేఐనా సూర్య మండలంగుండా వెళ్లే వెలుగుదారిన పోవడానికి వాళ్లకు పిసరంత జంకు కలిగిందేమో! ఎందుకైనా మంచిదని చంద్రమండలంమీదుగా ఉన్న చుట్టుదారిన వాళ్లు బయలుదేరారు. వాళ్లు మార్గాయాసం లేకుండా ఆ చల్లని దారిన మధ్యమధ్య మజిలీలుచేసి విశ్రాంతి తీసుకుంటూ సుఖంగా నెమ్మదిగా కర్పూరద్వీపము చేరుకున్నారు.

వీళ్లనుచూసి కర్పూరద్వీపంలో పిల్లలు కేకిసలు కొట్టుకొంటూ ఎదురువచ్చారు. ఎప్పుడో మారుపడి దూరమైన సావాసగాళ్లో అన్నదమ్ములో మళ్ళీ కనపడ్డట్లుగా వాళ్లకు ఆదరంగా స్వాగతమిచ్చి, అమ్మ నాన్నవద్దకు తీసుకుపోయి ఈ ఏడుగురిని చూపించారు. వాళ్లు బ్రహ్మానందంతో అమ్మా నాన్నకు పాదాభి వందనంచేస్తే వాళ్లు లేవదీసి శిరస్సులమీద చేతులుంచి దీవించారు.

మళ్లీ ఎన్నినావలువచ్చినా అవి చూడవలెననే వ్యామోహం వాళ్ళకికి పుట్టేట్లు లేదు. అమ్మా నాన్నలకు కనుచూపుమేర దాటకుండా ఆపిల్లలిప్పుడుంటున్నారు.

ఈ ఎనిమిదిమందికివలెనే వెనక నావ ఎక్కిపోయిన తక్కినపిల్లలకుకూడా అమ్మా నాన్నా పిలుపు వినబడ్డది. వాళ్లంతా ఈ లోకంలో ఉన్నందువల్లేగా, మన ఎనిమిదిమందిపిల్లలూ ఈ లోకాన్ని స్వర్గంకంటె గొప్పదాన్నిగా చేయగలింది! వాళ్లంతాకూడా ఇంతకుముందు చెప్పిన రెండుదారులలో ఎవరికి చేతనైన దారిన బయలుదేరి వాళ్ళు కర్పూరద్వీపం చేరుకున్నారు.

కర్పూరద్వీపమనేపేరు మీకు కొత్తగా ఉన్నదేమోగాని జ్ఞానులంతా ఎరిగిందే అది. కొంతమంది దాన్ని శ్వేతద్వీపమన్నారు. కొంతమంది శ్రీనగరమన్నారు. కొంతమంది కైలాసమన్నారు. మరికొంతమంది బ్రహ్మలోకమన్నారు. ఏమన్నా ఒకటే. కాకపోతే ఇవన్నీ కర్పూరద్వీపంలోఉన్న వేరువేరుపట్టణాలనుకోండి!

ఇంతవరకూ మీరు విన్నకథ నిజమేనా అని మీ కెవరికైనా సందేహంగా ఉన్నదా?—ఉంటే ఇది సత్యమనేందుకు ఒకటేదాఖలా చూసుకోండి!

మబ్బుపట్టకుండా ఉంటే, ఇవ్వాళ రాత్రే కాస్త పొద్దుపోయేదాకా మేలుకొని కళ్లువిప్పి ఆకాశం వంక చూడండి! చీకటిరాత్రి కావాలె!

నక్షత్రాలమీదగుండా ఆకాశంమీద రెండుదారులుగా చీలి పాలుపోసినట్లుగా వెలుతురు కనబడుతుంది. అదే పాలపుంత అనీ కాశీ రామేశ్వరాలదారి అనీ అంటారు. అందులో ఒకచోట దట్టంగా కాంతి మేఘమువలె కనబడుతుంది. అదే కర్పూరద్వీపము!

ఇంకా జాగ్రత్తగా అందులో చూడండి. నాన్న పడుకొన్నట్లు పక్కనే అమ్మ కూర్చున్నట్లూ కనిపిస్తారు. ఆ చుట్టుపక్కల ఇంకా చాలా చిన్నచిన్న చక్కని చుక్కలు మిళుక్కుమిళుక్కుమంటూ కనిపిస్తవి. అవి చుక్కలుకావు. కర్పూరద్వీపంలో ఉండే పిల్లలూ పిల్లవాళ్లూను. దూరాన ఉన్నారు కాబట్టి ఇక్కడికి చుక్కలల్లే కనిపిస్తారు.

ఆ పాలపుంతనిండా కనపడే చుక్కలన్నీ అక్కడి పిల్లలే అనుకో! ఆకాశంమీద కనపడే చుక్కలన్నీ కర్పూరద్వీపంలోనూ ఆ చుట్టుపక్కలా ఆడుకునేపిల్లలే. సందేహమేమీ లేదు.

ఉత్తరాన ధ్రువుణ్ణి చూడండి! వాడి కెన్నాళ్లైనా చలనమే లేదు. ధ్రువోపాఖ్యానం చదివితే వాడూ పిల్లవాడే అని మీకు తెలిసి వస్తుంది.

ధ్రువుడిచుట్టూ ప్రదక్షిణంచేసే సప్తర్షిమండలం చూడండి! అందులో వసిష్ఠుడిపక్కనే అరుంధతిని చూచి వారిద్దరికీ దణ్ణం పెట్టండి.

దక్షిణానికి తిరగండి. ఉత్తరధ్రువాన్ని ధ్రువుడు చూపించేట్లుగానే దక్షిణధ్రువాన్ని త్రిశంకు తన తలపెట్టి చూపిస్తుంటాడు. త్రిశంకుకు పైన మరోనక్షత్రంకూడా కలిపి క్రైస్తవులు దక్షిణపుక్రాసు అని పేరు పెట్టారు.

అటువైపునే అగస్త్యనక్షత్రం క్షణక్షణం చిమ్ముతూఉండే రకరకాలకాంతులు చూస్తూంటే ఇంకోటి చూడబుద్ధి పుట్టదు.

ఇక కళ్లు పైకెత్తి పడమటినుంచి తూర్పుకు చూసుకురండి! అశ్విని మూడుచుక్కలు గుర్రపుతల ఆకారంలో ఉంటవి. భరణి మూడుచుక్కలు ముక్కోణంగా ఉంటవి. కృత్తిక ఆరు. మంగలికత్తివలె ఉంటవి—అట్లాగే చూస్తూఉంటే రేవతిదాకా ఇరవైఏడునక్షత్రాలూ కనపడతవి. శిలాక్షరాలకన్నా చెరిగిపోవడ ముంటుంది కాని ఆకాశంమీద తళతళలాడేచుక్కలవ్రాతకు చెరుపులేదు.

ఒక రహస్యం చెబుతా వినండి. మనలను ఈ లోకంలో కన్నారనుకొనే అమ్మా నాన్నా మనల్ని కన్న అమ్మా నాన్నా అనుకున్నారా? ఎబ్బే! కానేకాదు. అసలు మనమంతా ఆ కర్పూరద్వీపంలోఉండే ఆదిదంపతుల పిల్లలమే. వాళ్ళకు మనలనిచూడాలని మోజుపుట్టినప్పుడు రమ్మని పిలుస్తారు. మనమంతా కర్పూరద్వీపంలో ఆడుకొంటూ పడవెక్కి వచ్చినపిల్లలమే. ఆమాట మనమంతా జ్ఞాపకం పెట్టుకొంటే చాలు. ఈలోకాన్ని స్వర్గంకంటె గొప్పగా చేస్తాము.

అసలు అమ్మా నాన్నా పిలవడమూ మనమక్కడికి వెళ్ళడమూకూడా అవసరమే లేదు. మన స్వరూపం మనం గనక తెలుసుకుంటే, మనమెక్కడ ఉంటే అదే కర్పూరద్వీపమవుతుంది. ఆ ద్వీపమే అందులో పిల్లలూ పిల్లవాళ్ళూ అసలు అమ్మా నాన్నాతో సహా, ఈ లోకానికి దిగి నడిచి వస్తుందిసుమా మనకోసము! తెలిసిందా?

(అయిపోయింది.)

అప్సరస యిటైన్

పూర్వము 'మిడర్' అనే రాజు వుండేవాడు. అతడు చాలా అందగాడు. అతడు యీ లోకంలో కాదు నివసించేది; చాలా చక్కనైన, అందమైన ప్రదేశంలో నివసిస్తూ వుండేవాడు. అంటే అక్కడి జనులకు మనలోకంలో మాదిరి, చావు బ్రతుకులు గాని, అనారోగ్యంగా వుండటంగాని, విచారంగా వుండటంగాని వుండవు. వారు సర్వకాల సర్వావస్థలయందు సంతోషాన్నే అనుభవిస్తూ వుండేవారు. అచట చాలా రకములైన పూలు పూచేవి. ఆ పూలు మనం ప్రతిదినం చూస్తూన్న పూలవలె గాక కాంతివంతంగా వుండేవి. అక్కడి పక్షులు చెవులకింపైన పాటలు పాడుతూవుంటై. ఆలోకమే దివ్యలోకం.

అటువంటి వాతావరణంలో 'మిడర్' చక్కగా, అందంగా వుండే సహచరులమధ్య నివసిస్తూ వుండేవాడు.

'మిడర్' భార్య అచట నివసించే ఆడవాళ్ళందరిలోకి చాలా అందకత్తె. ఆమె ఎంత అందంగా వుంటుందో నేను వర్ణింపలేను ఆమె ఎల్లప్పుడు, తాను చాలా సుఖంగా వుండి, తన ప్రక్కనుండే వారు గూడ సుఖంగావుండాలని కోరేది. ఆమె చంద్రునివలె ప్రకాశిస్తూ వుండేది.

ఆమెపేరు యిటైన్. 'మిడర్' 'యిటైన్' ను మనసారా ప్రేమించాడు. అతను యిటైన్‌ను వదలి ఒక్కక్షణం గడపలేనంతగా ప్రేమించాడు. వారిద్దరూ ప్రతి దినము ఒకేచోట కూర్చుండేవారు; యిద్దరూ కలసి షికారుగా తమ పూలతోటలో విహరించేవారు. అలా విహరిస్తూ మంచి, మంచి, విన సొంపైన పాటలు పాడేవారు. ఇద్దరూ యిలా సంతోషంగా చిలకా, గోరింకల్లాగా కాలం వెళ్ళబుచ్చుతున్నారు.

కె. వి. యస్. వాసన్

కాని ఒకరోజు 'మిడర్' తన భార్య 'యిటైన్'ను వదలి వేటకై అడవికెళ్ళేడు. వెళ్ళేటప్పుడు 'యిటైన్'ను వంటరిగా మాత్రం వదలివెళ్లలేదు. 'యిటైన్' స్నేహితురాలు, సహచరి అయిన ఒక ఆమెను 'యిటైన్' దగ్గర వుంచి వెళ్ళేడు. యీమెతల్లి 'యిటైన్'ను చిన్నప్పటినుండి కన్నకూతురు లాగా పెంచింది. కనుక యీమె 'యిటైన్'తో కులాసాగా సంతోషంగా కాలం గడపవలసివుంది— కాని?

కాని ఆమెకు 'యిటైన్' అంటే ఎందుకో యీర్ష్యగా వుండేది. ఆమె ఎప్పుడూ కోపంగా, విచారంగా వుండేది. ఎందుకంటే ఆమె కూడ మొదటినుండి 'మిడర్' ను ప్రేమించింది. ఆమె తను 'మిడర్'కు భార్యగా వుండాలని ఎప్పుడూ కోరేది. కాని 'మిడర్' ఆమె ప్రేమను తిరస్కరించి 'యిటైన్'ను ప్రేమించాడు. కనుక 'యిటైన్' అంటే ఆమెకు ఎప్పుడూ పడకుండా వుండేది.

ఎప్పుడైతే 'మిడర్' 'యిటైన్'ను వదిలి వెళ్ళిపోయాడో, అప్పటి నుండి ఆమె, 'యిటైన్'తో వంటరిగావుండి, ఆమెకు ఎట్లా బాధకలిగించాలో ఆలోచిస్తూవుండేది. చివరికి ఆమె 'యిటైన్'ను ఎట్లాగయినా చంపాలనుకొన్నది. 'యిటైన్' చనిపోతే 'మిడర్' యిక తన్నే ప్రేమిస్తాడనుకొన్నది.

'యిటైన్' కిటికీవద్ద, తమ పూలతోట చూస్తూ కూర్చునివుంది. అప్పుడామె చాలా సంతోషంగా వుంది. సంతోషంతో ఏదో పాటకూడ పాడుతున్నది. ఆ పాట మెల్లగా, తనలో తానే పాడుకొంటున్నది.

ఇంతలో ఆమె సోదరి మెల్లగా చప్పుడుచేయకుండా బయటికి వెళ్లింది. ఆమె ఒక మంత్రగాడివద్దకు వెళ్లింది. వాడికి మాయావిద్యలు బాగావచ్చును. ఆమె అతనితో తన సంగతంతా చెప్పి, తనకు ఎలాగైనా సహాయంచేయవలెనని మొరపెట్టుకుంది. మంత్రగాడు



'సరే'నని ఆమె వెంట బయలుదేరి వెళ్ళాడు.

వారిద్దరూ మెల్లగా చప్పుడు చేయకుండా గదిలో ప్రవేశించారు. 'యిక్జైన్' అలాగే కిటికీ దగ్గర కూర్చుని పాట పాడుకొంటూంది. యింతలో మంత్రగాడు ఏదో 'మంత్రపుమాట' పలికాడు.

దాంతో 'యిక్జైన్'కు ఏమయిందనుకొన్నారు? మొదట ఆమె కొద్దిగా చల్లపడ్డది. కాసేపుండి ఆమె మరింత చల్లబడ్డది. తనపాట ఆపుచేసింది. దగ్గరలో 'మిడర్' వుంటే బాగుండు ననుకొన్నది.

కొద్ది క్షణాలు గడిచినతరువాత ఆమె బాగా నీరసించిపోయింది!

అప్పుడామె, తన శరీరము కొద్ది కొద్దిగా చిన్నదౌతున్నట్లు తెలుసుకొన్నది. అరె! యింకా చిన్న దౌతున్నది! ఆమెకు చాలా భయంవేసింది. కొద్దిసేపట్లో అసలు కనుపించకుండా పోతానని భయం కలిగింది. ఎవరినైనా సహాయం కోసం పిలుద్దామనుకొన్నది. కాని నోట మాట బయటికి రాలేదు!

కాని మంత్రగాడు, ఆమె దుష్ట సోదరి 'యిక్జైన్'ను చంపలేరు! ఎందుకనుకొన్నారో? అది దివ్య లోకం. అక్కడివారికి చావుల్లేవు. అందుచేత వారు ఆమెని చాలా చిన్నదిగా 'యీగ' అంత చిన్నదిగా చేశారు. కొద్దిక్షణాలలో ఆమె 'దోమ' కంటె చిన్నదైంది. ఇంకా కొద్దిక్షణాల్లో, ఆమెను మన కంటికి కనపడనంత సూక్ష్మజీవిగా చేశారు. ఎప్పుడైతే ఆమె చిన్న సూక్ష్మజీవిగా మారిపోయిందో 'యిక్జైన్'కు ఒక్కసారిగా భయం కాస్తాపోయింది ఆమె యింక దాన్ని గురించి ఆలోచించటమే మానివేసింది.

ఒక పెద్దగాలి వీచింది. ఆ గాలి,

ఆమె చిన్నరూపాన్ని ఆ లోకం నించి క్రిందికి త్రోసివేసింది. క్రింద కంటే మానవలోకంలో కన్న మాట.

* * *

అప్సరస యిత్రైన్

భూలోకంలో ఒకచోట ఒక అడవిలో ఒక కట్టెలవాడు, అతని భార్య ఒంటరిగా చాలాకాలం పట్టి నివసిస్తూవున్నారు. వాళ్ళిద్దరూ సుఖంగా ఏకొరతా లేకుండా నివసిస్తూవున్నారు. కాని వారికి బిడ్డలు లేరు. అందుచేత అతని భార్య ఎపుడూ చాలావిచారంగావుండేది!

ఒకరోజు కట్టెలవాడు మామూలుగా కట్టెలు కొట్టి యింటికి తిరిగి వస్తూన్నపుడు తమ యింటిప్రక్కన ఏదో మెరుస్తూవున్నట్లు చూచాడు. అది బంగారంలా మెరుస్తూంది!

బొమ్మరిల్లు - కొత్త సీరియల్

"అన్నా - చిన్నా"

ఆల్ఫాన్స్ డాడే రచించిన

THE LITTLE ONE

నవలకు అనువాదం

ప్రఖ్యాత ఫ్రెంచి నవలా రచయిత ఆల్ఫాన్స్ డాడే కృతి. అన్నదమ్ముల అనురాగబంధం ఈ నవలలోని కథాంశం. ప్రపంచ విఖ్యాతిపొందిన ఈ నవల అనువాదాన్ని జూన్ 23 సంచిక నుంచి ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా అందించగలమని పాఠకులకు తెలుపుటకు ఆనందిస్తున్నాము. —సంపాదకుడు.

పంచతంత్రం బొమ్మల కథలు

లబ్ధనాశము

'పంచతంత్రం'లోని లబ్ధనాశమనే నాల్గవ తంత్రం బొమ్మల కథల సీరియల్ ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికలో ఈనెల 30 వ తేదీ మొదలు ప్రచురింపబడుతున్నది.

—సంపాదకుడు.

ఎవరో బంగారుముక్కను అక్కడ పారవేసుకొని వెళ్ళారనుకొన్నాడు —కాని ఆ అడవిలోకి ఎవరువచ్చినట్లు? ఆ ప్రాంతానికి ఇతరులెవరూ వచ్చిన జాడలేదే?

దగ్గిరికిపోయిచూడగా అది ఒక చిన్నపిల్లలా కనపడ్డంతోటే కట్టెలవాడికి పట్టరాని ఆశ్చర్యం వేసింది. ఆ చిన్నపిల్ల, ఏదో కొత్తరకమైన బంగారంలాంటి మెరిసే జుత్తుతో కనిపించేసరికి అతనికి మరింత ఆశ్చర్యంవేసింది. భార్యను పిలిచాడు. తాను ఆ పిల్లను తాకుటకు భయపడ్డాడుకాని అతని భార్య ఆ పిల్లను తన చేతుల్లోకి తీసుకొంది. ఇంతలో ఆ చిన్ని పిల్ల కళ్లు తెరిచింది. ఆ కళ్లు కొత్తగా ఆకాశంరంగువలె నీలంగా వున్నై. వారిద్దరూ ఆ పిల్లను 'యిమైన్' అని పిలిచారు; ఎందుకో వాళ్ళకే తెలియలా.

'యిమైన్' అట్లా, ఆ కట్టెలవానివద్ద పదిహేనేళ్లువచ్చే వరకు పెరిగింది. ఆమెను తమ స్వంత కూతురుగానే కట్టెలవాడు, వాని భార్య భావించి పెంచారు. వాళ్లు ఆమెను చాలా ప్రేమతో చూచేవారు. ఆమె ఎప్పుడూ ఆడుతూ, పాడుతూ, చంద్రుడిలా ప్రకాశిస్తూ వుండేది.

ఇట్లా, ఆమె, వారితో నివసిస్తూ, రోజు రోజుకు భూలోకరంభలా అవుతోంది!

ఆ కాలంలో, ఆ అడవివున్న దేశాన్ని 'యిచా' అనే ప్రభువు పరిపాలిస్తూవున్నాడు. ఆ ప్రభువుకు భార్యలేదు—బహుశ చనిపోయి వుంటుందేమో నాకు. కాగా తెలియదు.



"అసలు సంగతి అది"

అది 'శార్త్రి' కాలం. ఒకరోజు 'యిచా'కు వేటకు వెళ్ళాలని తోచింది. వెంటనే తన సైనికులలో కొంతమందికి తనతో వేటకురమ్మని ఆజ్ఞయిచ్చాడు. ఆజ్ఞ యివ్వడ మేమిటి సైనికులు కొంతమంది వెంటనే గుర్రాలెక్కి కొన్ని వేట కుక్కలతో సహా తయారయ్యారు! రాజు వేటకు బయలుదేరాడు.

వారు అడవిలో చాలాదూరం వెళ్లారు. వెళ్ళగా, వెళ్ళగా, వారు తాము వచ్చిన దారి మరచి

★ అప్సరస యిజైన్ ★

పోయారు. వారికప్పుడేమి చేద్దామన్నా తోచలేదు. ఆసమయంలో సైనికులలో ఒకడు ఎక్కడో పొగవస్తున్నట్లు చూచి, "ప్రభూ! యిక్కడెక్కడో దగ్గరలో యిల్లు వున్నట్టుతోస్తున్న"దని ప్రభువుతో అనేసరికి, వారందరూ, వాడు చెప్పిన వైపు వెళ్ళారు.

అలా వెళ్లగా వారొక యింటిని చూశారు. అదెవరి యిల్లను కొన్నారు? మన కట్టెలవాడియిల్లే! వారంతా ఆ యింటివైపు వెళ్ళారు. మొదట వారు యింటిదగ్గరి భావి దగ్గరకు వచ్చారు. అందరికంటె ముందుగా 'యిఛా' వస్తున్నాడు కాబట్టి అతనే ముందుగా 'యిజైన్'ను నూతివద్ద చూచాడు.

అప్పుడామె ఆ భావికి ప్రక్కగా కూర్చుని, అప్పుడే తలంటిపోసుకొన్నది కావాల్ను, తనబంగారు జుత్తును ఆరబెట్టుకుంటున్నది. ఆమె మామూలుగానే సుఖంగా పాటపాడుకొంటున్నది. రాజు మెల్లగా ఆమె ముందుకువచ్చి, "మేము వచ్చిన దారి మరచిపోయాము. దయచేసి యీపూటకు మీ యింట్లో వుండనిస్తావా?" అని ఎంతో వినయంగా అన్నాడు. అపుడు 'యిజైన్' తలఎత్తి, ఆ క్రొత్తవానిని చూచి చాలా ఆశ్చర్యపడింది. ఆమె కట్టెలవాణ్ణి అతని భార్యనితప్ప యింకెవరిని ఎరుగదు. ఆమె తన నీలి కళ్లతో ఆ క్రొత్తవానినిచూచింది.

రాజు అప్పటి కప్పుడే, ఆమెను ప్రేమించాడు! అతని నోటినుండి ఒక్క మాట కూడ బైటికి పెగల్లేదు! అత నెక్కడో విహరిస్తున్నట్లున్నాడు! కొంత సేపటికి అతను తెలివి తెచ్చుకొని, "ఎవరునీవు? ఎవరికుమార్తెవు నీవు? నీవు నిజంగా, నా ప్రజలలో ఒకర్తెవేనా? నీవు యిచట ఒంటరిగా నివసిస్తున్నావా?—నే నింతకు ముందెన్నడూ నిన్ను చూడలేదే?"

ఆమె జవాబు చెప్పకుండా వారందరిని, తమయింటికి తీసుకొని వెళ్లింది. అపుడు రాజు తానామెను పెళ్లి చేసుకుంటానని ఆమె తండ్రిని, అడిగాడు, "నేను ఆమెకంటె పెద్దవాడను. మీరు చాలా బీదవారని నాకు తెలుసు కాని నేనామెను ప్రేమించాను ఆమెను నేను రాణిగా చేస్తాను," అని కట్టెలవాడితో అన్నాడు. కట్టెలవాడు, అతనిభార్య రాజుగారి యిష్టం ప్రకారం చేయ నిశ్చయించారు. వారు 'యిజైన్'ను చివరిసారిముద్దు పెట్టుకొని రాజుగారి వెంటపంపేరు.

* * *

మహారాజు 'యిజైన్'ను అంతఃపురంలో వుంచాడు. ఆమెదగ్గర కొంతమంది పరిచారికలను వుంచాడు. ఆ పరిచారికలు 'యిజైన్'ను మంచి పట్టుచీరెలతో శృంగారించి తళతళ మెరిసే మణులతో అలంకరించారు. బంగారుజుత్తును దువ్వి, అందమైన పూలచెండ్లు అమర్చారు! అపుడామె అందం వర్ణింప తరముగాదు!

ఆ రోజే వివాహదినం. 'యిఛా' ఒక గొప్పవిందు ఏర్పాటు చేశాడు. పలువురను ఆహ్వానించాడు. అందరు తమ, తమ భార్యలతో హాజరైనారు. వారందరూ "మేమెప్పుడూ యింత అందకత్తెను చూడలేదు. నిజంగా మహారాజు భార్య అంతటి అందకత్తె యీ భూలోకంలో లేదు" అని ఆశ్చర్యపడ్డారు.

మహారాజు ఎల్లప్పుడు 'యిజైన్'ను ప్రేమిస్తాడు ఎందుకు? ఆమె చాలా నెమ్మదైన మనిషి, మంచి స్వభావము, నడత కలది. ఎప్పుడూ నవ్వుతూ వుంటుంది. ఎప్పుడూ తను సుఖంగా వుండి తన సహచరుల సుఖంకూడ కోరుతుంది. మహారాజంటే చాలా భక్తిశ్రద్ధలతో ప్రవర్తించేది.

మరైతే యిజైన్ సుఖంగా వుందా? ఎందుకుండదు? ఆమెకేం లోటు? 'యీఛా', ఆమె అంటే ఎంతో ప్రీతిగా వుండేవాడు. ఆ అంతఃపురంలో ప్రతివారికీ ఆమె అంటే ప్రీతి. తరచు మహారాజు విందులు ఏర్పాటుచేస్తూండటం మూలాన అనేకరాజులు హాజరై ఆమె అందాన్ని మెచ్చుకుంటూ వుండేవారు.

ఇట్లా సుఖంగా 'యిజైన్', ఆమెభర్త 'యిఛా' ఒక సంవత్సరం గడిపారు:

కాని ఒక సంవత్సరం జరగంగానే ఎందుకో యిజైన్ ఏవో క్రొత్తక్రొత్త కలలు కనడం మొదలెట్టింది. ఎవరో, ఆమెదగ్గరికి వచ్చినట్లు ఆమెచేతిని తన చేతిలోకి తీసుకొని ఏదో మాట్లాడినట్లు ఆమె

కలలు అనేక సార్లు కన్నది. అటువంటిసమయంలో లేచిచూచేది. కాని ఎవరూ కనబడేవారు కాదు! కాని ఆమెకు భయం కలిగేది! ఈ సంగతి మహారాజుతో చెప్తే, "ఆ! అవేవీ జరిగేవి కాదు. ఏవో పిచ్చి కలలు వస్తుంటాయి పోతుంటాయి. మనం వాటిని లెక్కచేయకూడ" దని భార్య భయం వారించాడు. తన సేవకులతోను, అక్కడవున్న పరిచారికలతోను, "మీరు యిక నుండి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవా"లని హెచ్చరించి వెళ్లిపోయాడు.

* * *

మహారాజు తాను 'యిక్లైన్'ను పెండ్లాడి సంవత్సరము పూర్తయి నందున ఒక గొప్ప విందు ఏర్పాటు చేస్తున్నానని, అందుకు రాజులు, రాజకుమార్తెలు, రాణులు, ముఖ్యమైనవారువచ్చి విందులో పాల్గొన వలెనని ప్రకటించాడు.

కాని 'యిక్లైన్' చాలా భయపడింది. ఎందుకంటే ఆమె యింకా కలలు కంటూనేవున్నది. ఆమె తన భర్తతో తనని విందులో పాల్గొనకుండా చేయమని ప్రార్థించింది. అతడు మెల్లగా, "కొద్దిసేపుమాత్రం నీవు విందులో పాల్గొనరావా? నీవు శ్రమ అని అనుకొన్నప్పుడు నీ గదిలోకి నీవు వెళ్లవచ్చు. నేను నాసైనికులకు, ప్రతి ద్వారము కాపలా కాయమని యిపుడే ఆజ్ఞ యిస్తాను. ప్రతిరోడ్డు కాపలా కాసి, క్రొత్తగా కనుపించినవాడినిగాని, విందుకు ఆహ్వానింపబడనివాడినిగాని అంతఃపురం చాయలకే రానీయకుండా చేస్తాను. సరేనా!" అని భార్యతో అనంగానే, 'యిక్లైన్'కు భయంపోయి విందుకు తప్పక వస్తానని వాగ్దానం చేసింది.

* * *

విందు జరుగుతూవుంది సలక్షణంగా. ఆస్థానపు నాట్యకత్తెలు పాటలు పాడుతూ నృత్యం చేస్తున్నారు. వారు పాడే పాటలన్నీ 'యిక్లైన్'ను మెచ్చుకుంటూనే పాడుతున్నారు. 'యిక్లైన్' అంత అందకత్తె యీ భూలోకంలో లేదని వారి పాటలసారాంశం. అంతా ఆపాటలు వింటూ ఆ సభలోకివచ్చిన క్రొత్త వానిని చూడలేదు. ఇంతలో సేవకులలో ఒకడు "ఎవరీతడు? అని కేకవేయగా, యింకొకడు నీ వెలా వచ్చావు లోనికి?" అని అరిచాడు.

ఆ వచ్చినవ్యక్తి చాలా పొడుగరి. అతను ధరించిన వస్త్రములు కనుబడకుండా, ఒక పెద్దషెర్వాణీలాంటిది కాళ్లనుండి, మెడవరకు ధరించాడు. అతనికి బంగారు జుత్తు వుంది. ఒక చిన్న కిరీటం ధరించి, ఎడమ చేతిని ఖడ్గము పై వుంచి నిల్చొనివున్నాడు.

రాజు యిఫా కోపంతో నిల్చొన్నాడు. పెద్దగా తన సైనికులతో, "వానిని దగ్గరకు రానీయకండి. ఆపండి. ఆపండి!" అని అరిచాడు. సైనికులు అతనిని ఆపుటకు ప్రయత్నించారు. కాని ఒకరితరువాత ఒకరు, వానిని తాకగానే, వారి కుడి చేతులు నీరసంగా అయి ప్రక్కకు పడిపోవడం మొదలు పెట్టాయి.

ఆ క్రొత్తవ్యక్తి మెల్లగా మహారాజు నిల్చొన్నచోటికివచ్చి నిలబడ్డాడు. 'యిఫా' "నీవు లోనికి ఎలా వచ్చావు? క్రొత్తవాళ్లనెవరినీ లోనికి రానివ్వకూడదని ఆజ్ఞ యిచ్చానే ఎవరునీవు? నీపేరేమిటి? ఎక్కడనుండివచ్చావు?"అని పెద్దగా కేకలు పెట్టాడు.

ఆ క్రొత్తవ్యక్తి ఎంతమాత్రము భయపడలేదు. పైగా నవ్వి, "నేను వచ్చిన ప్రదేశం యిచటినుండి చాలాదూరము వుంది! నా పేరు చెపితే, అది మీకు చాలా క్రొత్తగా వుంటుంది," అని సమాధానమిచ్చాడు. ఈ సమాధానానికి రాజు వుగ్రుడయ్యాడు. చివరికి, "ఎందుకొచ్చావ్?" అన్నాడు.

"మీతో జూదమాడటానికి."

"ఆమాట అనటానికి ఎంత సాహసం" అని రాజు కోపంతో కంపించిపోయాడు.

"జూదమాడుటలో యీ రాజ్యంలో అంతా మీ తరువాతేగా! నాతో ఆడుటకు ఏమైనా భయపడుతున్నారా?" అని క్రొత్తవాడు నవ్వుతూ అన్నాడు.

మహారాజు రెండు విధాలుగా గర్వపడ్డాడు. ఒకటి, తను ఆ భూభాగం అంతటిలోను అందకత్తె అయిన యిక్లైన్‌ను భార్యగా చేసుకొన్నాడు. రెండవది ఆదేశంలో తనే గొప్ప జూదగాడు.

కాని ఎంత గర్వపడ్డా ఎందుకో,



ఇంటికి వెలుగు

ఫోటో: సత్యం (మద్రాసు)

★ అప్సరస యిసైన్ ★

ఆ వచ్చినవ్యక్తితో జూదమాడ దలచలేదు! అతనితో ఆడుటవలన చాలా ప్రమాదము సంభవిస్తుం దని తెలుసు 'యిథా' కు.

చివరికి "నాదగ్గర యిప్పుడు జూదమాడే బల్ల లేదే!" అని తప్పించుకోదలచాడు. కాని ఆ వచ్చిన వ్యక్తి నవ్వి తన అంగీలోనుండి ఒక జూదపుబల్ల దానికి కావలసిన వస్తువులు బయటికి తీశాడు. ఆబల్ల చూచేసరికి రాజుకు, తను అందరి ఎదుట ఎగతాళి చేయబడ్డా నని పించింది. వెంటనే, "ఒక్క ఆట ఆడుతాను. నేను గెలుస్తే నీ కత్తి నాకియ్యవలెనని" పంతంపట్టి చేసుకొని రాజు ఆటఆడ నిశ్చయించాడు.

ఆ వచ్చినక్రొత్తవ్యక్తి "అలాగే యిస్తా" నని వాగ్దానంచేసి ఆట ఆడటం మొదలుపెట్టాడు!

మొదటి ఆట యిథా తగు శ్రద్ధతో ఆడి, సునాయాసంగా గెలిచాడు.

క్రొత్తవ్యక్తి మాట్లాడకుండ తన ఖడ్గముతీసి రాజుగారికి సమర్పించుకొన్నాడు. మహారాజు ఆఖడ్గమును స్వీకరించి చూచేసరికి ఆ కత్తి పిడి మీద రకరకముల అక్షరాలు, బొమ్మలు గీయబడి వున్నై. ఈ గెలుపుతో మహారాజు చాలా గర్వ పడ్డాడు! ఆ తర్వాత క్రొత్తవ్యక్తి మెల్లగా "యింకొక ఆట ఆడుదామా మహారాజా" అని ఎంతో వినయంగా అన్నాడు.

"ఓ! దానికేం. యింకొక ఆట ఆడుదాం. నేనేమన్నా పోతపాటున గెలిచేది నమ్ముకొంటున్నానా?" అని రెండవఆటఆడ నిశ్చయించాడు!

ఈఆటలోనూ యిథా గెలిచాడు.

"ఈసారి మీకేంకావాలని క్రొత్త వ్యక్తి రాజును ప్రశ్నించేసరికి, "నీ తలమీదవున్న ఆ చిన్న కిరీటం నాకిచ్చెయ్" అని అన్నాడు. ఆ వ్యక్తి నవ్వి తన కిరీటం రాజుగారికి సమర్పించుకొన్నాడు.

ఈసారి యిథా "ఇంకొక ఆట ఆడాలి" అన్నాడు.

రాజుగారు తెలియకగాదు మరల ఆడమన్నది మూడోసారి గెలిచి, అతని ప్రాణాన్నే అడిగి, తనకోపం తీర్చుకోవాలనుకొన్నాడు.

మూడో ఆట ఆడారు కాని యీసారి యిథా ఓడిపోయాడు. దీనికి యిథా ఎంతమాత్రము భయపడలేదు. అతను పోగొట్టుకొన్న ఖడ్గముగాని, కిరీటముగాని అడుగుతాడు యిచ్చేద్దామనుకొని "ఏం కావాలి నీకు" అని అడిగాడు. కాని ఆవ్యక్తినవ్వి తల అడ్డంగా త్రిప్పాడు.

"నాకేమీవద్దు ఒక్కసారి రాణిగారిచేతిని తాకి, ఆమె చెవిలో నాకు తెలిసిన ఒకపాట పాడాలని వుంది" అని రాజుతో అన్నాడు.

కొంచెం సందేహించి యిథా తనభార్య యిసైన్ కూర్చొన్న చోటికివచ్చి "యిసైన్! నేనొక పెద్ద తప్పు చేశాను. మూడో ఆట ఆ వచ్చిన వ్యక్తి గెలిచాడు. కనుక అతను అడిగినది నే నివ్వాలి. అతనిప్పుడు నీచేతిని తాకి ఏదో పాడుతాడట" అని విచారంగా అన్నాడు.

యిసైన్ తలపైకెత్తి తన నీలి కండ్లతో చూచింది: "మరి నా కేల మాటేమిటి? ఆ వచ్చినవ్యక్తి ఎవరు?" అని కంపితస్వరముతో అన్నది.

చమత్కారిదారి

ఒకరైతు పెద్దనగరం చూడ్డానికి వచ్చాడు.

అటూ ఇటూ కాస్త తిరిగాక, పోస్టాఫీసుకి వెళదామనుకుని, దారినపోతున్న 'నాగరికుడిని పిలిచి దారి అడిగాడు:

'బాబూ, పోస్టాఫీసుకి దారి తెలుసా?'

నాగరికుడు చమత్కారి.

'ఓ తెలియకేం అమోఘంగా బోలెడు తెలుసు.' అంటూనే గబగబ నడిచి వెళ్లిపోయాడు నవ్వుకుంటూ.

రైతు విస్తుపోయాడు — ముక్కుమీద వేలేసుకుని.

నాలు గడుగులు వేసేసరికి నాగరీకుడికి నాలిక కరుచుకో బుద్ధేసింది. భారతీయ కర్షకుడికి ఉపకారం చేద్దామనే సత్సంకల్పం కలిగింది.

విసవిసనడిచి వెనక్కొచ్చాడు.

రైతు ముక్కుమీది వేలు ఇంకా అలాగే ఉంది.

"ఏమోయ్ పోస్టాఫీసుకి దారి అడిగావు కదూ?" అన్నాడు.

"అవునండి" అన్నాడు రైతు.

"అయితే చెప్పనా?"

"ఒద్దులెండి." అంటూనే రైతు చకచక నడచి వెళ్లిపోయాడు.

"యిథా నీ కిష్టము లేకపోతే నేనుండగా నీచేతిని ఎవడూ తాకలేడు" అని అన్నాడు.

కాని యిథైన్ "మీరు మహారాజులు. మీరు ఏది న్యాయమో అది చేయవలె. అతని యిష్టప్రకారమే చేయనిమ్మని భర్తతో అన్నది.

వెంటనే క్రొత్తవ్యక్తివచ్చి రాణి చేతిని తన చేతిలోకి తీసుకొని, చాలాచిన్నగా పాటపాడటం మొదలెట్టాడు. మహారాజు యిథా, అతని ప్రజలు సభికులంతా ఆ పాట విన్నారో లేదో మటుకు నాకు తెలియదు. విన్నా వారు అర్థంచేసుకోలేరా పాటను.

మొట్టమొదట ఆమెకూడా ఆ పాటను అర్థం చేసుకోలేకపోయింది. కాని కొద్దిసేపటికి, ఆమె అతని పాటను అర్థం చేసుకోవడం మొదలెట్టింది. ఎందుకో ఆమె ముఖంలో క్రొత్తఛాయలు కలిగినై! క్రొత్త వ్యక్తి ఇలా పాడుతున్నాడు, "ఎంత అందంగా వుంటుందా దివ్యలోకం! అచటివారెంత సుఖంగావుంటారు! వారివద్దకువెళ్లి, వాళ్లతో వుండటం నీకిష్టంలేదా! అని అనేకసార్లు పాడాడు!

యిథైన్ తన పూర్వపు అందమైన లోకం, ఆ వింత పూలు, ఆ పచ్చనిగడ్డి, పొడుగాటిచెట్లు, చెవుల కింపైన పాటలుపాడే పక్షులు, తనని చాలా ప్రేమించిన వ్యక్తి మిడర్నీ జ్ఞాపకం చేసుకోవటం మొదలెట్టింది.

ఆమెకు మళ్లీ భయమేసింది! తను చిన్నదిగా, చిన్నదిగా మారిపోతున్నట్లనుకొన్నది. ఇప్పుడామెకు తన అసలు భర్త 'మిడర్' దగ్గరుంటే బాగుండు ననిపించింది.

కాని 'మిడర్' యిప్పుడామె ప్రక్కనే వున్నాడు. అదిగో, ఆమె చేతిని పట్టుకొన్నవాడే మిడర్.

యిథాతో గడిపినజీవితం, కట్టెలవాడు, వానిభార్యతో గడిపినజీవితం అంతా యిథైన్‌కు ఒక కలగా అనిపించింది. ఆమెకిపుడు నిద్రనుండి మేల్కొన్నట్లుంది.

ఆమె కిప్పుడు ఎందుకో తెలియనిసంతోషం, ఆనందం కలిగినై. ఆమెకు తను గాలిలో ఎగిరిపోతున్నట్లనిపించింది. ఆమె గాలికన్న తేలికైనట్లుంది. మిడర్ చేతిని పట్టుకున్నది. వారిద్దరూ పైకెగిరారు. అలాగే పైకిపోతున్నారు. కొద్దిసేపటికి వారు భవనపు కప్పుదగ్గరకు వచ్చారు. వారు దేవతలు కనుక, కప్పునుండి దూరి వెలుపలికి వెళ్లిపోయారు.

ఆతరువాత యిథాగాని, అతని ప్రజలుగాని మళ్లీ 'యిథైన్'ను చూడలేదు.

(ఇంగ్లీషు కథకు అనువాదం)

విజ్ఞాన వీధులు

"డాక్టర్"

187. ఏటంబాంబు కీలకం

1945 వ సంవత్సరం ఆగస్టు నెల 6 వ తేదీని జపాన్ దేశంలోని హీరోషిమా నగరంపై అమెరికావారు ఏటంబాంబును వేసేరు; ఆతరువాత మరి మూడు రోజులకు నాగసాకీ పట్టణంపై అమెరికావారే మరో ఏటంబాంబును వేసేరు. ఈ సంవత్సరం మార్చి, ఏప్రిల్ నెలల్లో పసిఫిక్ సముద్రంలోని ఒక లంకదగ్గర హైడ్రోజని బాంబులను అమెరికావారు ప్రేల్చి, వాటి పాటవాన్ని పరీక్షచేసేరు. రష్యావారికి కూడా ఏటంబాంబులు, హైడ్రోజని బాంబులు ఉన్నాయని ప్రతీతి. హీరోషిమా, నాగసాకీ పట్టణాలపై వేయబడిన బాంబులను ఏటం బాంబులనీ, పసిఫిక్ సముద్రంలో ఇటీవల అమెరికావారు ప్రేల్చిన వాటిని హైడ్రోజని బాంబులని సామాన్యంగా అంటాము. కాని అవి అన్నీ పరమాణుశక్తి వలన ప్రేలేవే. అందుచేత అవన్నీ ఏటంబాంబులే. కాని హీరోషిమా, నాగసాకీ పట్టణాలపై వేయబడిన బాంబులలో పరమాణుశక్తి ఉత్పన్నమైన విధానంలోనూ, హైడ్రోజని బాంబులలో పరమాణుశక్తి జనించిన విధానంలోనూ తేడా ఉంది. యురేనియమ్ వంటి బరువుగల మూలద్రవ్య కేంద్రకాలు గొలుసుకట్టు ప్రక్రియగా విదళనం పొందడంవలన జనించిన పరమాణుశక్తితో హీరోషిమా, నాగసాకీపట్టణాలపై వేసిన బాంబులు ప్రేలేయి. అట్టివాటిని విదళనపు బాంబులు (*Fission Bombs*) అని సాంకేతిక భాషలో వ్యవహరిస్తారు. ఇక హైడ్రోజని బాంబు హైడ్రోజని కేంద్రకాలు హీలియం కేంద్రకంగా సమ్మేళన మొందడంవలన జనించిన పరమాణుశక్తితో ప్రేలుతుంది. ఇట్టి బాంబులను *Thermo neuclear Bombs* (థెర్మో న్యూక్లియర్ బాంబులు) అని అంటారు. విదళనపు బాంబులను గూర్చి ఇక్కడ చర్చిద్దాం.

హీరోషిమాపై వేసిన ఏటంబాంబు యురేనియం మూలద్రవ్య కేంద్రకాలు గొలుసుకట్టు ప్రక్రియగా విదళనం పొందడంవలన జనించిన పరమాణుశక్తితో ప్రేలిందని పైని పేర్కొన్నాం. యురేనియమ్ కేంద్రకాలు గొలుసుకట్టు ప్రక్రియలో విదళనం పొందడం కొన్ని ప్రత్యేక పరిస్థితులమీద ఆధారపడి యుంటుంది.

యురేనియమ్‌లో ముఖ్యంగా యురేనియమ్ 238, యురేనియమ్ 235 అనే రెండు ఐసటోపులున్నాయి. వీనిలో యురేనియమ్ 238 చాలా ఎక్కువ నిష్పత్తిలో ఉంటుంది. యురేనియమ్ 235 నూటికి 0.7 పాళ్ళకంటె ఎక్కువ ఉండదు. ఈ రెండు ఐసటోపులు కూడా విదళనాన్ని పొందే స్వభావంగలవే. కాని వాని విదళన స్వభావంలో తేడాఉంది. న్యూట్రానులలో వడిగల న్యూట్రానులు మందగతిగల న్యూట్రానులు అని రెండు రకాలున్నాయి. వడిగల న్యూట్రానులవలననే యురేనియమ్ 238 విదళనాన్ని పొందగలదు. అదైనా తప్పకుండా పొందుతుందని చెప్పడానికి వీలులేదు. ఒక్కొక్కప్పుడు జరుగకపోవచ్చును కూడా; మందగతిగల న్యూట్రానులు దానిలో విదళనాన్ని గైకొని రాలేవు. యురేనియమ్ 238 తన్ను చేరిన న్యూట్రానును తనలో లీనం చేసికోవడమే ఇందులకు కారణం. యురేనియమ్ 235 వడిగల న్యూట్రానుల వలననూ, మందగతిగల న్యూట్రానులవలననూ కూడా విదళనాన్ని పొందుతుంది. కాని యురేనియమ్ ముద్దలో యురేనియమ్ 235 చాలా అల్పంగానూ, యురేనియమ్ 238 చాలా ఎక్కువగానూ ఉంటుంది కాబట్టి అట్టి ముద్దలో గొలుసుకట్టు ప్రక్రియ సవ్యంగా జరగడానికి అవసరమైనంతగా న్యూట్రానులు వృద్ధిఅయ్యే అవకాశం తక్కువ. అందువలన 'యురేనియమ్'లో గొలుసుకట్టు ప్రక్రియ జరగాలంటే యురేనియమ్ ముద్దలోనుంచి యురేనియమ్ 235 విడదీయాలి. కాని యిది చాలా జటిలమైన కార్యం. అయినా అసంభవం కాదు.

శుద్ధమైన యురేనియం 235 లభ్యమైతే, యురేనియమ్ 238 వలన మ్రింగివేయబడే న్యూట్రానులేమీ ఉండవు కాబట్టి గొలుసుకట్టు ప్రక్రియ జరగడానికి అభ్యంతరముండకూడదు. కాని అప్పుడుకూడా విడివడిన అన్ని న్యూట్రానులు గొలుసుకట్టు ప్రక్రియను తీసికొనివస్తాయని చెప్పలేము. యురేనియమ్ ముద్దయొక్క తలభాగము నుండి విడివడిన న్యూట్రానులు పైకెగిరి పోవడానికి వీలుంది కాబట్టి అవి గొలుసుకట్టు ప్రక్రియలో పాల్గొనవు. ఆవిధంగా పైకి పోయే న్యూట్రానుల సంఖ్య ఆ యురేనియమ్ ముద్దయొక్క పరిమాణాన్ని బట్టి యుంటుంది. యురేనియమ్ ముద్ద పెద్దదైతే ఆ ముద్దలో విడివడే మొత్తం న్యూట్రానులలో ఈవిధంగా పైకి పోయేవి తక్కువ నిష్పత్తిలో ఉంటాయి. అందుచేత పైకి పోయే న్యూట్రానులు అంత లెక్కలోనికి రావు. అవి పాల్గొనకపోయినా మిగిలిన న్యూట్రానులలోనే గొలుసుకట్టు ప్రక్రియ చక్కగా జరుగుతుంది. అట్లుగాక ఆ యురేనియమ్ ముద్ద చిన్నదైతే ఆ ముద్దలో విడివడే మొత్తం న్యూట్రానులలో ఈవిధంగా పైకి పోయేవి ఎక్కువ నిష్పత్తిలో ఉంటాయి. మిగిలిన న్యూట్రానులు గొలుసుకట్టు ప్రక్రియను తీసికొని రావడానికి తగినన్నిగా ఉండవు. కాబట్టి గొలుసుకట్టు ప్రక్రియ సరిగా జరగాలంటే యురేనియమ్ 235 ముద్ద పరిమాణం ఒక కనీసపరిమాణాన్ని మించిఉండాలి ఈ పరిమాణాన్నే ఆపన్న పరిమాణం (*Critical size*) అంటారు.

వాతావరణంలో ఒకటి రెండు న్యూట్రానులు ఎల్లప్పుడూ విడిగా ఉంటూనే ఉంటాయి. ఆపన్న పరిమాణానికి మించి యురేనియమ్ 235 ను ఒకచోట మనం చేర్చగలిగినట్లయితే చాలు. వాతావరణంలో ఉన్న ఆ న్యూట్రానులు యురేనియమ్‌లో గొలుసుకట్టు ప్రక్రియను ప్రారంభిస్తాయి. ఆ తరువాత ఆ గొలుసుకట్టు ప్రక్రియ దానంతటదే మహత్తర వేగంతో జరుగుతుంది. ఆ విధంగా ఎక్కువ విదళనములు అత్యల్పమైన కాలంలో జరగడంవలన పరమాణుశక్తి అత్యధిక పరిమాణంలో విడుదలయై గొప్ప ప్రేలుడు సంభవిస్తుంది.

ఏ శక్తి అయినాసరే దానంతటది ఉత్పన్నమై వ్యర్థమవడానికి మనం అంగీకరించం. మనం కోరినప్పుడే మనకు ఉపయోగకరంగా అది ఉత్పన్నం కావాలని వాంఛిసాం. ఆపన్న పరిమాణానికి మించి యురేనియమ్ 235 ముద్దను ఒకచోట చేరిస్తే ఆ వెంటనే గొలుసుకట్టు ప్రక్రియ ప్రారంభమై గొప్ప ప్రేలుడు సంభవిస్తుంది. అందుచేత యురేనియమ్ 235 ను పెద్ద మొత్తంలో తయారుచేయగలిగినా ఆపన్న పరిమాణంకంటె తక్కువ పరిమాణంలోనే దానినొకచోట పదిలపరుస్తారు. పరమాణుశక్తిని ప్రేలుడు క్రియకు ఉపయోగించవలసివచ్చినపుడు యురేనియమ్ 235 ను రెండు ముద్దలుగా బాంబులో వాడతారు. ఈ ముద్దలలో ప్రతీదీ ఆపన్న పరిమాణంకంటె తక్కువగానుండి, రెండూ చేరినపుడు ఆపన్న పరిమాణంకంటె ఎక్కువగా అవుతాయి. ఈ రెండు ముక్కలనూ చేర్చిన వెంటనే గొలుసుకట్టు ప్రక్రియ ప్రారంభమై ఎక్కువ పరిమాణంలో పరమాణుశక్తి విడుదలయై పెద్ద ప్రేలుడు సంభవిస్తుంది. హీరోషిమాపై వేసిన ఏటంబాంబు ప్రేలినదీ విధంగానే!

—ఆనంద్

వనితాలోకం

స్త్రీలు - ఉద్యోగాలు

కొమ్మూరి ఉషారాణి

ఉద్యోగం, వివాహం ఈ రెండింటినీ సమన్వయించుకోవటం ఆధునిక స్త్రీలు ఎదుర్కొంటున్న ఒక ముఖ్య సమస్య. ఈ విషయం చర్చిస్తున్నప్పుడు, కేవలం అలంకారంకోసం చదువుకునే స్త్రీల సంగతి వదిలిపెట్టేయాలి "మా అమ్మాయి, బి. ఏ. చదువుతోంది, మా అమ్మాయి ఎం. ఏ చదువుతోంది" అని చెప్పుకునే ధనిక వర్గానికి చెందిన స్త్రీలని గురించి ఆలోచించటం అనవసరం. మధ్యతరగతి కుటుంబాలలో స్త్రీ విద్యకు ధనం వ్యయం చెయ్యడానికి తల్లిదండ్రులు వెనుకంజవేస్తున్నా, కనీసం మంచి వరుడుదొరికి వివాహసమస్య తీరేవరకైనా కళాశాల విద్యకికూడా పంపడం అలవాటయింది ఈ వర్గానికి చెందిన స్త్రీలు, భర్త సుమారు నూరు రూపాయలు సంపాదించే గుమాస్తా అయితే, తాము అలవరచుకున్న విద్యని నిరుపయోగం చేసుకోకుండా, దాని సహాయంతో ఆర్థికచిక్కులని పరిష్కరించుకోవటం ఉత్తమమైన పద్ధతి

మన దేశపు ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిస్థితులలో అనేక మార్పులు వస్తున్నాయి పూర్వకాలంలోలాగా ఆస్తిపాస్తులమీద ఆధారపడే కుటుంబాల కన్నా, ఉద్యోగాలమీద ఆధారపడే మధ్యతరగతి కుటుంబాల సంఖ్య ఎక్కువయిపోయింది. ఇలాంటి మధ్యతరగతి కుటుంబాలు భర్తకివచ్చేజీతపురాళ్ళతో సంసారం గడవక సతమతమవుతున్నవి అనేకం వున్నాయి. స్త్రీలు ఈ ఆర్థికదుస్థితి తొలగించుకోవలసిన అవసరం ఎంతయినావుంది. స్త్రీలు కూడా ధనార్జన చేసి సంసారభారాన్ని మోయటంలో భర్తకి చేదోడుగావుంటే, వారిజీవితంలో కొంతలో కొంతయినా తృప్తి కలుగుతుందనటంలో సందేహం లేదు ఈవిధంగా స్త్రీలు భర్తకి సహాయం చెయ్యటం అంత అవమానకరమైనది కాదని మనం గ్రహించి ముందంజవేసిననాడుగాని, అనేక మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా బాగుపడే అవకాశం కనపడదు

కాని పాశ్చాత్య స్త్రీలలాగా, హిందూ స్త్రీలు ఉద్యోగాలు చెయ్యటానికి వీలైన అనుకూలమైన వాతావరణం, తృప్తికరమైన పరిస్థితులు మనసమాజంలో కాని ఉద్యోగాలిచ్చే సంస్థలలో గాని యింకా ఏర్పడలేదు.

వారిని కేవలం చీడపురుగుల్ని చూసినట్టు అసహ్యించుకోకపోయినా, మృగాల్ని చూసినట్టు చూసి దూరంగా జరిగే వ్యక్తులు మనకింకా ఎదురుపడుతున్నారు.

వివాహితలయిన స్త్రీలు ఉద్యోగాలు చెయ్యటానికి ఎన్నో ఆక్షేపణలు చెపుతున్నారు. పురుషుల మాట అటుంచి, ఎంతోమంది స్త్రీలే ఈ విషయంలో వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. ఆమధ్య ఒక పత్రికలో ఒక రచయిత్రి వ్రాసిన కథ ఉదహరిస్తాను భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలు చేస్తూంటారు డుప్లికేటు తాళాలు వేసుకుని ఆఫీసులకి వెళ్ళిపోతారు. మిట్టమధ్యాహ్నం పన్నెండు గంటలకి, వారి దూరపుచుట్టాలొకావిడ, అయిదుగురు పిల్లల్ని వేసుకుని, వూరినుంచి బండి దిగుతుంది. ఇల్లు తాళం వేసి వుండటమే కాకుండా, సాయంత్రం యిల్లాలు ఆఫీసునుంచి వచ్చేంతవరకూ కాఫీ నీళ్ళకయినా గతి లేకుండాపోతుంది స్త్రీలు ఉద్యోగాలు చెయ్యటంవల్ల వచ్చే కష్టాలని వ్యంగ్యంగా చిత్రిస్తూ, రచయిత్రి కథని ముగించింది. ఈ కథ చదువుతున్నంతసేపూ, ఇల్లాలిమీద, మనకి కోపం రావటమేగాక, చుట్టాల మీదా ఆమె పిల్లల

కొత్త సీరియల్

"స్వయంసిద్ధ"

బెంగాలీ: మణిలాల్ వంద్యోపాధ్యాయ

అనువాదం: మద్దిపట్ల సూరి.

జాతీయోద్యమం తొలిరోజులలో స్త్రీలలో కలిగిన చైతన్యాన్ని ప్రతిబింబింపచేసే బెంగాలీ నవల. స్వయంకృషివల్ల విద్యా విజ్ఞానాల నార్జించి, కలిగిన చైతన్యాన్ని సార్థకం చేసుకోడానికి సమాజంలోనూ, గృహంలోనూ విరుద్ధశక్తులతో పోరాడి, ఆత్మశక్తివల్ల జయించి, తన గృహానికీ, సమాజానికీ వెలుగుదీపమై జీవితంలో కొత్తవెలుగులు కొత్తతెన్నులు చూపిన యువతి గాథ. వనితాలోకంలో సాంఘిక చైతన్యం, విజ్ఞానం వ్యాపిస్తున్న ఈ రోజులలో ప్రతి యువతీ యువకుడూ చదువదగిన ఈ నవల తెలుగు అనువాదాన్ని సీరియల్‌గా త్వరలో ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక పాఠకులకు అందచేస్తున్నామని తెలపడానికి ఆనందిస్తున్నాము. —సంపాదకుడు.

★ స్త్రీలు - ఉద్యోగాలు ★

కేవలం, యిటువంటి దూరపు చుట్టాలు అనుకోకుండా ఇంటికి వస్తారేమో అని, కాళ్ళు కడుక్కోటానికి నీళ్ళూ, ఫ్లిట్లరులో కాఫీ పొడుం వేసి పెట్టుకుని ఎదురుచూస్తూ కూర్చోవటంతమాత్రంచేత ఆ యిల్లాలు హిందూస్త్రీ లక్షణాలు పోగొట్టుకుం దనటంలో ఎంత సత్యం వుందో, ఈ రకమైన ఆక్షేపణలలోకూడా అంతే సత్యం వుంది.

ఈ విషయంలో ముఖ్యమైన ఆక్షేపణ భర్తలది. స్త్రీలు నలుగురిమధ్యా ఉద్యోగం చెయ్యటానికివెళ్తే ఎటువంటి చిక్కులు వస్తాయో వూహించుకుంటూ చాలామంది పురుషులు ఈ విషయంలో వెనుకంజ వేస్తున్నారు. తను ఒక గుమాస్తాఅయి, భార్య ఏటీచరుపనయినా చేస్తానని ఉత్సాహం కనపరిస్తే "ఆ పోనిద్దూ! నువ్వు సంపాయించకపోతే యిప్పుడు యిల్లు గడవడా" అని విసుక్కుంటాడు భర్త. ఇంతేకాదు. స్త్రీలకి ఆర్థిక స్వాతంత్ర్యం యిస్తే చెప్పిన మాట వినకుండా ఎదురుతిరిగి సంసారంలో ఎక్కడ మనశ్శాంతి లేకుండా చేస్తారో అని భయపడే పురుషులున్నారు. కాని నాకు తెలిసిన ఒక యిల్లాలు, భర్త డాక్టరుపరీక్షకి వరుసగా ఆయిదేళ్ళు చదివినంతకాలం వుద్యోగంచేసి సంసారాన్ని నడిపింది. అంటే ఆధునిక స్త్రీలందరూ, నిరుద్యోగంలో వున్న పురుషుల్ని వరించి, తారుమారు సినిమాలోలాగా సంసారం తామే నడపాలని నా అభిప్రాయంకాదు.

మూడోరకమైన ఆక్షేపణ నిజంగా ఒక గడ్డు సమస్యే. పిల్లలని కనీసం బడికి వెళ్ళే ప్రాయం వచ్చేంతవరకయినా, తల్లి ఎంతో శ్రద్ధగా చూచుకోవలసిన అవసరం వుంది. వారిని దాదుల సంరక్షణలో వదిలి పెయ్యటంవల్ల వచ్చే కష్టాలేమిటో, తల్లి స్వయంగా చూచుకోకపోతే పిల్లలు ఏరకమైన మానసిక ఆందోళనకి గురిఅవుతారో మొదలైన సమస్యలు ముఖ్యమైనవి. ఒక వంటమనిషినీ, ఆయానీ పెట్టుకోగలిగే తాహతుంటే స్త్రీలు ఉద్యోగం చెయ్యవలసిన అవసరమే ఉండకపోవచ్చు.

ఈ విషయాలటుంచి, భర్త కిష్టమయి వుండీ, తాము ఉద్యోగాలుచేస్తే, గుంటూరులోని మేనత్త ఏమనుకుంటుందో, కడపలో బాబాయి ఏమనుకుంటాడో అని సందేహించే స్త్రీలూ వున్నారు. నిరుద్యోగ సమస్య తీవ్రంగా వున్న ఈ రోజుల్లో, భర్త ఒకచోట వుద్యోగం చేస్తూంటే, భార్యకి మరోచోట వుద్యోగం దొరికితే ఆమె వెళ్ళిపోవటానికి వీలుండదు. భార్యాభర్త లిద్దరికీ ఒకేచోట వుద్యోగం దొరకడం కష్టమే. "ఆ. ఆడవాళ్ళకి ఎందుకొచ్చిన వుద్యోగాలు లెద్దురూ! శారీరకంగా వారు ఈ వుద్యోగాలకి తట్టుకోలేరు!" అని నిరుత్సాహపరిచేవాళ్లూ వున్నారు.

సంసారంలో ఒడిదుడుకులూ మనస్పర్థలూ రాకుండా, పిల్లల విషయంలో అజా

మాసిపోని పుట్టుమచ్చలు

‘శ్రేయస్ రామం! సత్యం సుశీలను చావబాదాడుటరా.’

‘పశువా దున్నపోతురా వాడు? ఓరి వాడి నాగరికత తగలెయ్య! ఇంత చదువూ ఏడ్చి నిర్వాకం చేసేది యిదేనా?’

‘ఆఁ అవిడేమి చేసిందో లే ఆడది తప్పు చేయకపోతే మగాడు ఎందుకు చెయ్యిచేసుకుంటాడురా?’ అన్నాడు ప్రసాద్.

‘నాడా చెప్పుతో తలమీద ఫెడీఫెడీ బాదుతుంటే డాబా దద్దరిల్లిపోయిందనుకో’ అని వార్తాప్రసారం చేస్తున్నాడు నారాయణ.

‘రాక్షసుడైతే తప్ప మానవజన్మ ఎత్తినవా డెవడూ అంత దురాగతం చేయడు’ అన్నాడు రామం.

టి. సావిత్రి

‘అవి డెలాంటివో? అయినా ఏ మగాడు సహిస్తాడు ఆడదాని తప్పులు?’ ప్రసాద్.

రామం. అలాగైతే, వాడు ఎవరినైనా చూసి కన్నుకొడితే సుశీల వాణ్ణి చావబాదవచ్చుగా!

ప్రసాద్ : ఆఁ ఏడిశావులే, ఎంతవరకుండాలో అంతవరకే గాని ఆడదానికి కళ్ళెం వదిలితే ఇక చూడు——

రా : అదేనున్నమాట, అయితే మగాణ్ణి పట్టే పగ్గా లేవీ?

నారాయణ: తీవ్రంగా వాదించేవాళ్లు, బల్లగుద్ది ఉపన్యాసాలు దంచేవాళ్ళే గాని, స్త్రీకి నిజంగా గౌరవం యిచ్చే దెవరు?

ప్ర: ఇవ్వకపోవడ మేమిటి? బహిరంగ సభల్లోను, రైళ్లలోను, జాగాలు రిజర్వు చేస్తున్నారుగా!

నా ' అవునవును, పాపం అడిగింది ఆడకూతురుగదా అని అడిగిందే తడవుగా ఏ సహాయమైనా చేసి పెడతారు.

రా (గంభీరంగా) అదేనా స్త్రీలకిచ్చే గౌరవం? సాంఘిక కార్యకలాపాల్లోను, ఉద్యోగాల్లోను, రాజకీయాల్లోను గూడ పాల్గొనడానికి స్త్రీకి అవకాశం కల్పించాలి అలా పాల్గొనే వారిని నసుబాటు చేయకుండా ఉండాలి మొదట తన భార్యను తనతో సమానంగా చూచుకుంటే చాలు, స్త్రీని గౌరవించినంత ఫలం

ప్ర ఓయబ్బో! చెప్పడమే గాని చేసేవాళ్ళు కనబడరు, శ్రీరంగనీతులు అందరూ చెప్తారు.

నా మన రామం చూడరాదురా, మామగారు కట్నం చదివిస్తామంటే వద్దనలేదూ?

ప్ర. పోయ్యబోకురా తెలిసార కాయలు! ఆ పిల్లకి ఆస్తి లేదనుకున్నావా మరి, ముగ్గురాడపిల్లలు, పది హేను ఎకరాలు, ఎలాగూ వాడికి వస్తుందిగదరా అయిదెకరాలు!

రా (పట్టుబడిన దొంగలా తెల్లబోయి) మనకేం అక్కర్లేదురా భాయీ, తీసుకొనే వాళ్లేమో అయితే అనాడే పాట పెట్టేవాడిని.

నా: ఏరాయి అయితేనేం పళ్ళూడగొట్టడానికి!

ప్ర మరి యిలాగే వుంటుంది పెళ్లాన్ని నెత్తికెక్కించుకోడమంటే

రా: కుటుంబం అనేది యిద్దరికీ సంబంధించిన పవిత్ర సంస్థ ఆ కుటుంబ వ్యవహా

గ్రత్త వహించకుండా, ఆరోగ్యం చెడకుండా, తమ ప్రవర్తనలో మార్పు రాకుండా, స్త్రీలుగూడా వుద్యోగాలు చెయ్యటానికి అవకాశం వుందా? అలా చేయటంవల్ల ఆర్థిక చిక్కులని వారు ఎంతవరకూ పరిష్కరించగలుగుతారు? అసలు స్త్రీలకి ప్రత్యేకించబడిన వుద్యోగాలూ, పనులూ ఎందుకు చెయ్యకూడదు? ఈ మొదలైన విషయాలనిగురించి పాఠకులు తమ అభిప్రాయాలను తెలియజేస్తే ప్రచురిస్తాం. స్వయంగా ఉద్యోగాలు చేస్తున్న, చేసిన స్త్రీలు వారి అనుభవాలనీ, ఎదుర్కొన్న యితర చిక్కులనీ సంగ్రహంగా వ్రాసి పంపితే ప్రచురించగలం. ★



“కంఠే బధ్నామి...”

ఫోటో: లింగమల్ల సుబ్బారావు (గుంటూరు)

★ మాసిపోని పుట్టుమచ్చలు ★

రాలు యిద్దరూ సంప్రదించుకొని నడుపుకోడం పెళ్ళాన్ని నెత్తికెక్కించుకోడమవుతుందా?

ప్ర: కబుర్లు చెప్పినట్టుగాదు, ఆడదానితో మనసిచ్చి మాట్లాడేవాడెవడు? కష్టం లేనివాడెవడు?

రా: (వ్యంగ్యంగా) అందరూ మనలాంటి వాళ్ళేనా మహాశయా?

నా: కొందరు సూటి మనుష్యులు, ఏమి చేస్తారో అది చెప్తారు. కొందరు మాటలతో పూజిస్తారు, కోటలలో బంధిస్తారు. ఇంక నేటికీ ప్రస్తావన చాల్లేరా పోదాం, నడవండి.

* * *

రామం సరోజలు కాకినాడలో కాపురముంటున్నారు. అతడొక సంస్కర్త. స్వర్గతుల్యంగా లేకపోయినా నరకప్రాయంగాకుండా నడుపుతున్నారు సంసారం.

సరోజ పెండ్లికి పూర్వం మెట్రిక్ మూడో పర్యాయం ప్యాసైంది. ఇంటరు మొదటి సంవత్సరం పూర్తికాగానే - కాలేజీ కాదు, హాస్పిటలులో - ఒక సర్టిఫికెట్టు సంపాదించింది పసిడిగజ్జెల తండ్రి పుట్టాడు. సాకడానికి ఆ గ్రామంలోనే తాత, అవ్వ ఉన్నారు. తన కిష్టం లేకున్నా రామం ప్రోద్బలంపైన మరుసటి సంవత్సరం మరల కాలేజీలో ప్రవేశించింది మార్చి, సెప్టెంబరులతో తలపడి మరి రెండు సంవత్సరాలకు గాని ఇంటరు పూర్తికాలేదు. ఇంకా చదువుతో బలవంతాన సాము చేస్తూనేవుంది సరోజ.

* * *

"ఎవరియింటిలో స్త్రీలకు వారు చైతన్యం, అవకాశాలు కలిగిస్తే, స్త్రీ జాతి అంతా పురోగమిస్తుంది."

"రాజకీయాల్లో, సాంఘిక కార్యకలాపాల్లో స్త్రీల ప్రవేశాన్ని ప్రోత్సహించాలి"

అని గోడలపై వ్రాసిన నినాదాలు అక్షరాలు - కాలం జరిగిపోయినా - ఇంకా చెరిగిపోలేదు.

* * *

మధ్యాహ్నం మూడు గంటలు. రామం, సరోజ కాఫీ పూర్తిచేసుకున్నారు. రామం సిగరెట్టు వెలిగించాడు ధూమ తరంగాలు పిల్లిమొగ్గలవలె వయ్యారినడకలు సాగిస్తుంటే జాలరిపైని అలని ముఖాన్ని ఆచ్ఛాదనం చేసినట్లయింది

"ఇవాళ 'పరెయాగి' సినిమాకు పోదామా, సాంఘికచిత్రం గదూ" అనడి

రామం ముఖారవిందపు ఛాయ పసిడిదైనా, ఏమో ఆక్షణం సరోజకు ఆ ముఖంలో వన్నె తగ్గినట్లు కన్పించింది. ఆ ఒక్క క్షణంపాటు ఆ సిగరెట్టు ధూమతరంగాల గమనప్రభావమేమో ననుకుంది. మనస్సును సమాధానపర్చుకుంది.

రామం తత్తరపడుతూ 'సరోజా, మనం రేపు వెళ్దాములే, ఇవాళ మా బృందమంతా బయలుదేరుతున్నారు' అని, దొంగచాటున నాలుక కరుచుకుని—

'ఆఁ మరేమీ లేదు, వాళ్ళందరితో పాటు వెళ్ళితే మనంగూడ రిజర్వుడు కొనవలసివస్తుంది. ఎందుకూ దండగ?—ఆఁ ఆఁ...' అంటూ మొహం చాటుచేసుకొని బయటికి నడిచాడు

సరోజ సాలోచనగా ఒక్క దీర్ఘ నిశ్వాసం వదిలింది.

'...అతనిలో ఏమైనా మాలిన్యమున్నదా? ఛాయ బంగారువంటి ఛాయ. తీరికలు బహు పొందికైనవి. వర్చస్సు కాంతు లీనుతుంది......ఇదంతా కేవలం నా అనుమానమే నేమో, దుశ్శంకలతో ఆత్మవంచన చేసుకుంటున్నానేమో...హృదయ సాగరం ఎంత గంభీరమైనది? ఎంత అగాధమైనది!! దాని లోతులు కనుగొనడానికి ఏ యాంత్రిక సహాయమైనా ఉన్నదా?... ...దూరదర్శిని లాభం లేదు. టెలివిజన్ ప్రయోజనం లేదు. శరీరమందలి అంతర్భాగములను సైతం కనుగొనగల 'ఎక్స్-రే' యీ విషయంలో నిరుపయోగం. మనస్సులోని మర్మాన్ని ఛేదించగలవారున్నారా?'

సరోజ ఆలోచనలకు తెంపులేదు. మనోవేగానికి మీటరు లేదు. నాటి యీ సంఘటన గతజీవితాన్ని పరిశోధించుకోమని కొరడా యిచ్చినట్లయింది.

.. అది మరొకరోజు. సరోజ ప్రాణమిత్రం శారద. శారద భర్త మద్రాసునుండి వస్తున్నాడు. అతను వెళ్ళవలసిన గ్రామం కాకినాడకు దగ్గర పల్లె. బస్సుమీద వెళ్ళాలి. కాకినాడలోని అతని మిత్రులు కారు ఏర్పాటు చేశారన్నాడు రామం 'మన యింటకి ఆహ్వానిద్దా'మన్నది సరోజ అస్తవ్యస్తంగా 'ఆఁ' అన్నాడు బజారుకు ఒక ట్రిప్పు వేసివచ్చాడు. శారద భర్త యిక్కడ మకాం చేయడనీ, రైలు దిగగానే వెళ్ళిపోతాడనీ చెప్పాడు. సరోజకు చాల నిరుత్సాహమయింది '—సరే, నేనుగూడ స్టేషనుకు వచ్చి మా శారద క్షేమాలడుగుతాను' అన్నది.

'అవున్లె, కానీ, నేను బండి వేళకు కబురు టికి వెళ్ళిపోయాడు రామం. బండివచ్చే వేళవుతున్నా మనిషి పత్తాలేదు. కబురు పంపడానికి వీలు చిక్కలేదేమో నని ఆమే ప్రయాణం అయి బయలుదేరబోయేసరికి, 'ఈరోజు రావడం లేదట, నీవు స్టేషనుకు రావద్దు' అని కబురువచ్చింది. హతాశురాలైనప్పటికి, ప్రయాసపడి స్టేషనుకువెళ్ళి తిరిగి రావలసిన శ్రమలేకుండా భర్త మేలు చేశాడుగదా అని సంతోషించింది.

తరువాత మూడవనాడు రామం స్నేహితుడు వచ్చి 'మీ స్నేహితురాలి భర్త మీ క్షేమ మడిగారు శారద మీ యిరువురనూ వారి యింటికి ఆహ్వానించింది' అని తెలియజేశాడు. మొన్ననే వచ్చారని గూడా చెప్పాడు .. ..సరోజ అనుకుంది. 'ఏమి మహిమో!...మావారు చాల ప్రఖ్యాతి గలవారు. అబద్ధాలాడుతారనీ, అందుకు అవసర మున్నదనీ నేను భావించను...అయితే యిది యేమంటావు మనసా! మా ఆయన ముఖారవిందపు కాంతిపుంజములలో ఏ ఒక్కటీ కొడిగట్టలేదే! బహుశా యివి మావారి పుట్టుమచ్చలేమో?— పుట్టుమచ్చలు ఎన్నటికైనా మాసిపోగలవా!'

* * *

రామం: హాలో, గుడ్ మార్నింగ్, రండి, రండి, కూర్చోండి (గోపాలం, సత్యం, మధు వగైరాలు వచ్చి కూర్చుంటారు)

మధు. ఏమోయ్, రామం, నీతో మా దొక మనవి. నీవు కాదనలేవు, కాదనగూడదు

రా: ఏమిటోయ్ అది, - ఆఁ సరోజా! మనవాళ్లకి కాఫీ పట్టుకురా.

మధు: మరేంలేదూ, సరోజగారికి పరీక్షలైనాయిగదా, జిల్లా మహిళామండలి వార్షికోత్సవం సందర్భంలో వారి సేవ అవసరం. మావాళ్లకుగూడ సహాయంగా ఉంటారు. చదువుకున్నవారు రాజకీయాలు తెలిసినవారు...మరేమంటావ్?

రా: ఏమనడాని కేముంది? మన కలాంటి విషయాల్లో అభ్యంతరం ఏం వుంటుందని నన్నడగవచ్చారు? అయితే ఒకటి, ఆవిడ ఆరోగ్యం మంచిది గాదని మీకుమాత్రం తెలియదూ?

వేణు. (రామం భక్తుడు, లోపలినుండి వస్తూ) సరోజ మహిళాసేవకు బయలుదేరితే, ఆమె సేవచేయడానికి వనక రామంగారూ, డాక్టర్లు బయలుదేరాలి. ఆమె చేసే సేవ ఎలావున్నా రామంగారి సేవమాత్రం మనకు దక్కకుండా పోతుంది, అన్నాడు బిగ్గరగా పొడినవ్వు నవ్వుతూ.

సరోజ యింతలో కాఫీ తెచ్చింది.

రా: నా అభ్యంతరం [illegible]

★ కాలక్షేపం ★

(౮-వ పేజీ తరువాయి)

మరకత మాణిక్యాది నవరత్న ఖచిత దివ్యాభరణాలు అలంకరించుకొని దమయంతి స్వయంవరానికి వచ్చినట్లుగా విచ్చేశారు. ఈ కాశీ హిందూ విశ్వవిద్యాలయానికి మూలకారణ శక్తి యనదగిన అనీబీసెంటమ్మ గంభీరంగా ఉపన్యసించి తన ప్రసంగం ముగించి కూర్చున్నది. గాంధిమహాత్ముడు వెంటనే లేచి తన ఉపన్యాసం ఉపక్రమించి ఉజ్జూతలూగించాడు. సభ అంతా అట్టుడికినట్లుడికిపోయింది. ఆయన ఉపన్యాసంవల్ల ఉద్భవించిన ఉద్రేకమును ఉండబట్టలేక అనీబీసెంటమ్మ సభలోనుంచి లేచిపోయింది. ఎందుచేతనయ్యా అంటే, అక్కడను పోజరైన లక్షాధికారులనదగు మహారాజులను మహాత్ముడు చీవాట్లు పెట్టి "నే చెప్పినమాట వినండి. లేకపోతే చెడిపోతారు" అన్నాడు.

"His Highness the Maharaja who presided yesterday over our deliberations spoke about the poverty of India. Other speakers laid great stress upon it. But what did we witness in the great pandal in which the foundation ceremony was performed by the Viceroy? Certainly a most gorgeous show, an exhibition of Jewellery which made a splendid feast for the eyes of the greatest jeweller who chose to come from Paris. I compare with the richly bedecked noblemen the millions of the poor. And I feel like saying to these noblemen, "There is no salvation for India, unless you strip yourselves of this jewellery and hold it in trust for your countrymen in India. ("Hear, hear" and applause)......"

"నిన్న జరిగిన సభాసమాలోచనలకు అధ్యక్షులగు ఘనత వహించిన మహారాజాగారు భారతదేశదారిద్ర్యమునుగూర్చి ప్రస్తావించియుండిరి. అటుపిమ్మట ప్రసంగించిన ఉపన్యాసకులు కూడ ఆ విషయమునే ఎక్కువగా నొక్కి వక్కాణించిరి. కాని, వైస్రాయిచే శంకుస్థాపన మహోత్సవము జరుపబడిన మహామంటపమునందు మనము కంఠ్ఠారచూచిన దేమిటి? నిస్సందేహంగా అదియొక మహాడంబర వైభవ ప్రకల్ప దర్పము. అనేక ఆభరణాల ప్రదర్శనం అది. ప్యారిస్ నగరం నుంచి యిచ్చటకు వచ్చుట కిచ్చగించెడి రత్నాభరణాల వర్తకునకిది కన్నుల పండువై యుండగలదు. ఇంత విలువగల నగలధరించి విచ్చేసిన యీ ప్రభువులతో లక్షలాది పేద ప్రజలను నేను పరిపోల్చి తలపోయుచున్నాను. ఈ ప్రభువుల కొకమాట చెప్పక తప్పదని నాకు తోచుచున్నది. "మీరు యీ జవాహారీ అంతా పూర్తిగా తీసివేసి ఈ భారతభూమిలోని మీ సోదరదేశీయుల కైంకర్యార్థము ఆ సొత్తుకు మీరు ధర్మకర్తృత్వం వహించినచో తప్ప భారత దేశానికి మోక్షంలేదు....("వినండి! వినండి!" సభలో హర్షధ్వనులు)... "

ఈరీతిగా కాశీలో గాంధిమహాత్ముడు ఆనాడు అనగా 38 ఏండ్ల క్రిందట ఉపన్యసించినప్పుడు, అనీబీసెంటమ్మకు కోపం వచ్చి సభలోనుంచి లేచిపోయింది. అనీబీసెంటమ్మ అంటే దివ్యజ్ఞాన సమాజ సర్వాధికార సర్వాధ్యక్షురాలు; బహుశాస్త్ర పారంగతురాలు. ఆమెను జగజ్జనని యని వినుతించిన దివ్యజ్ఞాన సమాజ పీఠము నేటికిని అడయారులో వెలసి యున్నది మద్రాసు నందున్నది. మహాత్ముడు చెప్పిన యుపన్యాసములోని పరమార్థమును ఆమె గ్రహించలేకపోయినది. సత్యమైన దివ్యజ్ఞానము ఆ దివ్యజ్ఞాన పీఠాధిపత్నికి లోపించుటయే ఆమె కోపకారణమని నిరూపించవచ్చును. ఆ సభకు వచ్చిన మహారాజులు తమ పలు వగల సొగసు నగల జిగజిగల ధగధగలకు తమకు తామే మురిసి ఒడలుమరచి ఉబ్బి తబ్బిబ్బగుచుండ, సర్వం ఖహోధివరుల మని గర్జించెడి ...

మార్థము పరమానర్థమై కన్పించెను. కర్ణకఠోరమై విన్పించెను. "దుర్గర్వంబుల్ కొలగావు; దూషణల మోక్షశ్రీలు చేకూర, వీ యుర్విన్." గర్విష్ఠి గర్విష్ఠాడు గాంధి. ఆయన నిగర్వియై జీవితంలోనుండే నిజం గ్రహించాడు కనుక సత్యం గ్రహించిన సత్యాగ్రహాగ్రేసరభాసమానుడై ఆ సభలో ఆ సంస్థానాధీశుల సమక్షమున సవాలుచేసి సంభాషించాడు. మోక్షసాధనం బోధించాడు. మహాత్ముని మాటలకు అనిబీసెంటమ్మకు ఆగ్రహంవచ్చి సభామంటపము విడిచి బయట చేరినప్పుడు, ఆమె నిష్క్రమించినదా, ఆమెలోని దివ్యజ్ఞత్వం ఆమెలోనుంచి నిష్క్రమించినదా అనే అనుమానము కలుగక మానదు. ★

ఉండదు. ఆవిడకు యిష్టమైతే, వెళ్లగల ఓపిక ఉంటే, నా అరమరిక ఏమీలేదు. హాయిగా సంతోషిస్తాను. గర్వపడతాను

—ఏం సరోజా! పెళ్ళానికి ఆరోగ్యం గూడ చూడలేనివాడినని నా పైన నెపం కలుగకుండా చేయగలిగితే నీవు జిల్లాలే గాదు, అఖిలభారత మహిళాసేవ చెయ్యి.

రామం పరోక్షంగా నుచ్చినుచ్చి మాటాడు. ఆమె అతని అభిప్రాయం గ్రహించింది. ఆశ్చర్యపడింది. అయినా తమాయించుకుంది. "నా ఆరోగ్యం అంత మంచిదిగాదండీ—"అన్నది పేలవంగా, నిర్లిప్తంగా, నీరసంగా—అభూతాశత ఆకృతి మహిళ.

న్యూస్ రీల్

(౩-వ పేజీ తరువాయి)

త్వానికి విరుద్ధంగా జరుగుతున్న ప్రచారానికి అశాంతికి అమెరికన్ ప్రాభవం కారణమని వ్యాపించిన వదంతులు నిరాధారమైనవని అమెరికన్ రాయబారి (ఢిల్లీ) ప్రకటించారు.

—రెఫరెండమ్ కోసం ఫ్రెంచి ప్రభుత్వం పట్టుబట్టుతున్నందువల్ల ఫ్రెంచి ఇండియా ప్రాంతాలగురించిన పారిస్ సమాలోచనలలో రాజీ కుదరడం అసాధ్యమని ఢిల్లీ వార్త.

—రాయలసీమ కళాశాలలను 1956 వరకూ ఆంధ్రవిశ్వకళాపరిషత్తులో చేర్పడానికి ఆంధ్ర శాసనసభ నిర్ణయించింది

—తిరుపతి విశ్వకళా పరిషత్తుకు గవర్నర్‌కు బదులు ప్రధాన న్యాయమూర్తి ఛాన్సెలర్ గా ఉండాలని ఆంధ్ర శాసనసభ నిర్ణయించింది.

మంగళవారం, జూన్ 1:

—ఆగ్నేయాసియా పాక్టులో జపాన్ చేరడం మంచిదికాదని జపాన్ ప్రధాని ప్రకటించాడు.

—కాశ్మీర్ సమస్య పరిష్కారానికి భారతదేశం సుముఖంగా కనపడనందువల్ల తిరిగి భద్రతామండలి పరిశీలించవలసి ఉంటుందని పాకిస్తాన్ ప్రధాని మహమ్మద్ అలీ అన్నారు.

—నదీ లోయ ప్రాజెక్టుల నిర్మాణ కార్యకలాపాలను సమన్వయించడానికిగాను భారతప్రభుత్వం ఇంజనీర్ల కమిటీని నియమించింది.

—మద్యనిషేధసమస్యపైన ఆంధ్ర కాంగ్రెస్ రాజీపడేది లేదని ఉపాధ్యక్షులు కళా వెంకట్రావుగారు విజయవాడలో ...





జమీందారు ఆగ్రహానికి గురిఅయి కష్టాలు పడుతున్న సంసారం—సత్యం, శివం, సుందరం
"పరివర్తన" లో నాగేశ్వరరావు, మాస్టరు నాగేశ్వరరావు, సావిత్రి.

జాపనీస్ సినిమారంగం

జాపనీస్ చిత్రం "రషో మాన్" 1951 లో వెనిస్‌లో జరిగిన చలన చిత్రోత్సవంలో 'గ్రాండ్ ప్రైజ్' సంపాదించినప్పటినుంచీ జాపనీస్ చి[illegible] ప్రపంచ ప్రజల ఆసక్తి అధికమైంది

అయితే జాపనీస్ చిత్రాలను విశేషంగా మెచ్చుకునే విమర్శకులకు సైతం ఆ చిత్రాలనుగూర్చి సరియైన వివరాలు తెలియవు ఇందువల్ల జాపనీస్ చిత్రాలపై అనేక అపోహలు కలగడంకూడా జరిగింది

గత యుద్ధానంతరం జాపనీస్ ప్రజలపై అమెరికన్ జీవితవిధానంయొక్క ప్రభావం ఎక్కువైంది జపాన్ దేశమంతటా అత్యధిక సంఖ్యలో అమెరికన్ చిత్రాలు దిగుమతి కావడం, జాపనీస్ యువకులు వేలంవెర్రిగా వాటికి పోగడం జరిగింది.

జాపనీస్ సినిమా పరిశ్రమను హాలీవుడ్ పోటీనుండి రక్షించడానికిగాను, ప్రభుత్వం దిగుమతిఅయ్యేవిదేశీచిత్రాలకు ఒకకోటానిర్ణయించి[illegible] ఏటా దిగుమతి అయ్యేచిత్రాలు దే[illegible] తయారయ్యే చిత్రాలకంటె ఎక్కువ ఉండరాదని నిబంధించింది అయితే ఈ నిబంధన అట్టే పాటించబడడం

మసాయోషి

లేదు దిగుమతిచిత్రాల్లో నాల్గింట మూడు వంతులు అమెరికన్ చిత్రాలు, మిగతావి బ్రిటిష్, ఇటాలియన్, ఫ్రెంచి చిత్రాలు సోవియెట్ చిత్రాలు అతి స్వల్పం

అమెరికన్ చిత్రాల పోటీ ఇంత ఎక్కువగా ఉన్నా, జాపనీస్ నిర్మాతలపని పచ్చగానే ఉన్నది

జపాన్‌లో ఐదు పెద్ద కంపెనీలున్నాయి వీటికి మంచి సాధనసంపత్తి కలిగిన స్టూడియోలు ఉన్నాయి ఇవి ఏడాదికి యాభైపైగా చిత్రాలు నిర్మిస్తాయి అంటే మొత్తం జాపనీస్ చిత్రోత్పత్తిలో నాలుగో వంతు అన్నమాట ఈ కంపెనీల పేర్లు ష్చికూ, టో హో, షిన్ టో హో, దయాయీ, టోయీ జపాన్‌లోని సుప్రసిద్ధ నటీనటులందరూ ఈ కంపెనీల కాంట్రాక్టుల్లోనే ఉంటారు

ఈ కంపెనీలు తయారుచేసే చిత్రాల్లో ప్రాచీన జాపనీస్ గాథలు కథావస్తువులుగా ఉంటాయి ఈ కథలద్వారా అభ్యుదయ నిరోధకభావాలు వెదజల్లబడుతూ ఉంటాయి ఇటువంటి చిత్రాలు బాగా అభివృద్ధి అవడంవల్ల ప్రజలు ప్రస్తుత ప్రజాస్వామ్యోద్యమానికీ, అభ్యుదయ ఉద్యమానికీ దూరం కావడం మాత్రమే జరుగుతుంది.

← "సంఘం"లో వైజయంతీమాల.



ఈ నెల ఒకటో తేదీన 25వ జన్మదినోత్సవం జరుపుకున్న నర్గీస్
(మేకప్ చేసుకుంటున్నప్పుడు తీసిన ఫోటో)

★ జాపనీస్ సినిమారంగం ★

--దంలోనూ, ఈమాదిరి చిత్రాలు తయారవుతాన్న చలనచిత్రోత్సవాలలో విజయం పొందడం మూలంగా వీటి ఉత్పత్తి, విదేశాలకు ఎగుమతి మరింత ఎక్కువౌతున్నది.

"రషోమాన్" జపాన్ లో మొదటిసారిగా విడుదల అయినప్పుడు విమర్శకులు దాన్ని మెచ్చుకోలేదు. కాని వెనిస్ లో దానికి గ్రాండ్ ప్రైజు రాగానే ఆ విమర్శకుల్లో ఎక్కువమంది తమ అభిప్రాయాలు మార్చుకుని ఆ చిత్రాన్ని మెచ్చుకో నారంభించారు. ఇప్పుడు వాళ్లు విదేశాలకు ప్రాచీన కథల చిత్రాల ఎగుమతి కొనసాగడాన్ని ప్రోత్సహిస్తున్నారు.

"రషోమాన్" నిర్మాత అకీరా కురోసావా చాలా అనుభవశాలి. ఈయన మొదటి చిత్రాలు టోహో స్టూడియోస్ లోంచి బయటికొచ్చాయి. సమకాలిక సమస్యలపట్ల జాపనీస్ యువకుల దృక్పథాన్ని ఈయన కొన్ని చిత్రాల్లో చూపించాడు. ఆ తరువాత కళాప్రధానమైన కొన్ని చిత్రాలు తీశాడు. ముఖ్యంగా పేర్కొనదగినవి "సైలెంట్ డ్యూయెల్," డాస్టొయెవ్‌స్కీ నవల "ఇడియట్", "లాస్ట్ డాగ్."

ఈయన చిత్రాలన్నిటిలోను జీవితపు అంధకారం చీల్చుకుని కనిపించే మానవత్వకిరణాలకు ప్రాధాన్యం కనిపిస్తుంది. ఒక నిశితమైన సిద్ధాంతదృష్టి కూడా ఈయనకుంటే, జాపనీస్ నిర్మాతలందరిలో ఈయనే ఉత్తముడయి ఉండేవాడని పలువురి అభిప్రాయం.

మరొక గొప్ప జాపనీస్ నిర్మాత తడాషి ఇమాయ్. ఈయనకూడా యుద్ధానంతరం టోహో స్టూడియోస్‌లో పని చేశాడు. ఈయన కళాదృష్ట్యా, అభ్యుదయదృష్ట్యా కూడా ఉత్తమమైన చిత్రాలు నిర్మిస్తున్నాడు. జపాన్‌లోని మిలిటరీ వాదాన్ని ఖండిస్తూ ఈయన తీసిన ఒక చిత్రం చాల గొప్పగా ఉందని ప్రశంస కెక్కింది.

తడాషి ఇమాయ్ 1951 లో షిన్‌సీ విగా సంఘంతోను, జెన్‌షిన్ జా అనే నాటకబృందంతోను కలిసి "వుయ్ ఆర్ ఎలైవ్" అనే చిత్రం తీశాడు. స్టూడియోలతో సంబంధంలేని చిన్న యూనిట్లతో సహకరించి పని చేసిన మొట్టమొదటి పెద్ద నిర్మాత ఈయనే. ఆ చిత్రం గొప్ప విజయం పొంది, ఇమాయ్ మరొక చిత్రం తీయడానికి వీలిచ్చింది. దాని పేరు "హకోన్ కొండపై గాలివాన". 17వ శతాబ్దంలో రైతులు సహకారపద్ధతిలో నీటి పారుదల ఏర్పాట్లు చేసుకోవడం ఇందులో కథావస్తువు.

కినూటా అనే మరొక స్వతంత్రనిర్మాణ సంస్థ "*Be a mother, Be a woman*" అనే చిత్రం నిర్మించింది. చనిపోయిన ఒక సైనికుని భార్య కథ ఇందులో చిత్రించబడింది. ఈ చిత్రాన్ని కార్మికులు విశేషంగా ఆదరించారు. కినూటా సంస్థవారు "*She went alone on this earth*" అనే మరొక చిత్రం నిర్మించారు. దీనికి డాక్యుమెంటరిస్టు ఫ్యూమియో కామీ దర్శకుడు. హొక్కాయిడో బొగ్గుగనుల్లో పని చేసే ఇద్దరు యువ కార్మికులు వ్రాసిన కథ ఈ చిత్రానికి ఆధారంగా స్వీకరించబడింది. బొగ్గుకార్మికుల సంఘమే ఈ చిత్ర నిర్మాణ బాధ్యత స్వీకరించింది. ఈ చిత్రం కూడా బాగా డబ్బు సంపాదించింది. కొద్ది నెలల్లో దేశమంతటా స్వతంత్ర నిర్మాణ సంస్థలు వెలిశాయి.

1952 లో రొమాగీ సొసైటీవారు "*The school of Echo*" అనే చిత్రం తడాషి ఇమాయ్ దర్శకత్వాన తీశారు. స్కూలు

"ప్రిజనర్ ఆఫ్ గోల్కొండ సమీక్ష"

ప్రేమ్‌నాథ్ స్వయంగా నిర్మించి, డైరెక్టు చేసిన "ప్రిజనర్ ఆఫ్ గోల్కొండ" మద్రాసులో, ప్లాజా, మినర్వా టాకీసులలో విడుదల అయింది

కొంత అలజడి, రభస జరిగినతర్వాత విడుదలఅయిన చిత్రం ఇది దీన్ని మొదట్లో కేంద్రప్రభుత్వంవారు విడుదల చేయరాదని నిషేధించారు. సినిమాపరిశ్రమ, పత్రికలు ఇది రాజ్యాంగవిరుద్ధమని కొంత అలజడి చేసినతర్వాత నిషేధం తొలగించారు. ఈ చిత్రంలోని బాగోగులను ప్రజాభిప్రాయానికి వదిలెయ్యడమే మంచిదని ప్రభుత్వం భావించినట్లు తోస్తుంది. ప్రజాబాహుళ్యం యొక్క ఆదరణమీద ఆధారపడిన సినిమాల విషయంలో ప్రభుత్వాభిప్రాయాలకంటె ప్రజాభిప్రాయాలే బలంగా పనిచేస్తాయి కదా!

ఈ చిత్రంలో కథ 1942 ఆగస్టు జాతీయోద్యమంతో ప్రారంభమవుతుంది. దేశమంతటా బ్రిటిష్ వ్యతిరేకత ప్రబలి అల్లకల్లోలమవుతుంది. కల్లోలాల నణచడానికి నియమించబడిన ప్రేమ్ శంకర్ (ప్రేమ్‌నాథ్) అనే డి ఎస్ పి. తక్కిన అధికారులు చేసే అమానుష దౌర్జన్యాలు చూసి తన పదవికి రాజీనామా ఇస్తాడు. అతడు రాజద్రోహి అని అధికారులు నిర్ణయించి అరెస్టు చేయబోతారు. కాని అతడు తన తమ్ముడి (రాజేంద్రనాథ్) సహాయంతోను, అతడి స్నేహితుడి (ఆగా) సహాయంతోను పోలీసులను తన్ని తప్పించుకుంటాడు. విప్లవకారులతో కలిసి ఉద్యమం నడుపుతూ, దేశభక్తి ప్రబోధం సాగిస్తుంటాడు. అతను ప్రేమించిన కృష్ణ (బీనారాయ్) అనే అమ్మాయి ప్రియుని దేశభక్తికి సంతోషించి స్వాతంత్ర్యం వచ్చినతర్వాత తాను పెళ్ళిచేసుకుని పొందబోయే సుఖాలను కలలుకంటూ గడుపుతుంది. కొన్నాళ్ళకి ప్రేమ్‌శంకర్ ను పోలీసులు బంధించగలుగుతారు. అతన్ని గోల్కొండ జైల్లో ఖైదు చేస్తారు. అతన్ని విడిపించడానికి తమ్ముడూ, స్నేహితుడూ ప్రయత్నించి విఫలులవుతారు. కొన్నివిళ్లు గడుస్తాయి దేశంలో మతకల్లోలాలు చెలరేగి అందులో కృష్ణదుండగులచేతిలోపడి మానభంగం చేయబడుతుంది. ఆమెకు గర్భం కలుగుతుంది. ఈలోగా ప్రేమ్ శంకర్ ను స్నేహితులు ఖైదునుంచి విడిపిస్తారు. అతడు ప్రియురాలికోసం దేశమంతా వెదికి చివరికి కనుక్కుంటాడు. ఆమె గర్భవతిఅయినా విశాలహృదయంతో స్వీకరిస్తాడు ఇంతలో 1947 ఆగస్టు 15 దగ్గిర పడుతుంది. ఆరోజున వారు పెళ్ళి చేసుకోవాలనుకుంటారు. ప్రేమ్‌శంకర్ తన డి. ఎస్. పి. ఉద్యోగం తిరిగి ఇప్పించమని అధికారులను అర్థిస్తాడు వారు నిరాకరిస్తారు. నిరాశతో ఇంటికి తిరిగి వస్తాడు. కృష్ణ ప్రసవించి ఉంటుంది. బిడ్డ ఆరోగ్యంగా ఉన్నా ఆమెకు మరణం ఆసన్నమవుతుంది. ప్రియుని చేతుల్లోనే ఆమె చనిపోతుంది. దేశానికి ఉత్సాహకారణమైన స్వాతంత్ర్యసిద్ధి మన కథానాయకునికి దుఃఖకారణంగా పరిణమిస్తుంది.

చిత్రం నిండా 'కారికేచర్స్' తప్ప 'కారక్టర్స్' కనిపించవు. ఆగస్టు జాతీయోద్యమం నాయకులైన ఇద్దరు అన్నదమ్ములు (ప్రేమ్‌నాథ్, రాజేంద్రనాథ్) సేగల్లోను, ఒక బఫూన్ (ఆగా) చేతుల్లోను పడినట్లు చూపించబడింది. ప్రపంచంలో ప్రతిచోటా జెండా ఎగరేసిన బ్రిటిష్ ప్రభుత్వ యంత్రాంగం 'వలుపు' అంటే జడిసి పారిపోయే ఎలుకలవంటి పోలీసులపై ఆధారపడి నడిచినట్లు చూపబడింది. ప్రేమ్‌నాథ్ మొదట్లో పోలీసులను చిత్తగించి తప్పించుకుపోవడం ఇతర వీర్గాంగేయ స్టంటు చిత్రాలలోంచి కత్తిరించి అతికినట్లుంది. మధ్య మధ్య పాసకంలో ప్రేడికిలాగా జాతీయోద్యమాన్ని బఫూనరీగా మారుస్తూ ఆగా ప్రత్యక్షమవుతాడు. విప్లవకారులు 'అండర్ గ్రౌండు'లో ఉండగా వారికి కాలక్షేపం కోసం నర్తకి ఒకర్తె అసహ్యకరమైన నాట్యం చేస్తుంది ఆఖర్లో, కథానాయకుడు తనకు తన పాత ఉద్యోగం తిరిగి లభించకపోయేసరికి 'ఎందుకొచ్చిన స్వాతంత్ర్యం ఇది?' అని శోకంచే అవస్థలో పడతాడు. ఇలాగ రాజకీయ స్వాతంత్ర్యాన్ని వ్యక్తిగత లాభాలకోణంనుంచి చూడడంలోగల 'లాజిక్' ఏమిటో తెలియదు.

ఈ చిత్రంలో రెండు మెచ్చుకోదగిన అంశాలున్నాయి. చిత్రం నడిపే పదివేల అడుగుల చిల్లరే కనుక, చప్పన అయిపోతుంది.

రెండోది, ఫోటోగ్రఫీ. ఇది గేవా కలర్ లో తీసిన ఫిలిమ్. ఇదివరకు చూసిన గేవాకలర్ చిత్రాలకంటె ఇది బాగున్నది. టెక్నికలర్ కంటె చవకైన గేవా కలర్ కు ముందుముందు కనక మన దేశంలో మంచి భవిష్యత్తు ఉన్నదని చెప్పవచ్చు.

★

టీచర్ల సంఘం ఈ చిత్రాన్ని ప్రోత్సహించింది. ఇది ఆ ఏడాది చిత్రాలన్నిటలోకీ పెద్ద విజయం సాధించింది. ఈ విజయం చిత్రనిర్మాతలనేకాక కార్మికులనుకూడా ప్రోత్సహించింది.

ఒక బహిరంగవిజ్ఞప్తిఫలితంగా, 1500 పైగా కార్మికులు సినేరియోలు పంపించారు. ఒక పరిశీలక సంఘం వాటిలోంచి 19 సినేరియోలు సెలెక్టు చేసింది వాటి రచయితలకు బహుమతు లివ్వబడ్డాయి. కొందరు నిర్మాతలు వాటిని తీసుకుని చిత్రాలుకూడా ప్రారంభించారు

కిండై ఎగా క్యోవాయ్ అనే మరొక స్వతంత్ర సంస్థ *Children of Hiroshima* అనే చిత్రం తీసింది ఇందులో హిరోషిమామీద ఆటంబాంబు పడినతర్వాత అక్కడి అనాథ శిశువుల కరుణామయజీవితం ఎలా వుందో చూపించబడింది.

జాపనీస్ మిలిటరీవాదుల ఘోర కృత్యాలు చూపించే చిత్రాలు బాగా ప్రజాదరం పొందాయి. దీని వలన స్పష్టమయ్యేదేమంటే యుద్ధాలపట్ల, ఆయుధధారణపట్ల జపాన్‌లో వ్యతిరేకత ఎక్కువగా ఉందని. యుద్ధవ్యతిరేకచిత్రాలలో పనిచేసే నటీనటులను, నిర్మాతలను ప్రజలు ప్రోత్సహిస్తున్నారు.

ఇప్పుడు జాపనీస్ చిత్రాల్లో పెట్టిబూర్జువా అభిరుచులకు సరిపడే కథలు, హాలీవుడ్ అనుకరణజాడ్యం, అభ్యుదయనిరోధకమైన ఫ్యూడల్ మనస్తత్వం ఎక్కువ కనిపిస్తున్నమాట నిజమే. అయినా అభ్యుదయదృక్పథంకూడా బలీయంగానే ఉంది. ఆ దృక్పథాన్ని ప్రజల్లో అధికులు అభిమానిస్తున్నారు కూడా.

1952 మేడే సందర్భంలో టోక్యో, క్యోటోనగరాల్లో జరిగిన దారుణ జనహత్య, పోలీసుల హింసాకాండ అభ్యుదయ చిత్ర నిర్మాతలచే చిత్రించబడ్డాయి ఈ డాక్యుమెంటరిని జపానులో అనేక సినిమా హాళ్లలో ప్రదర్శించారు. జాపనీస్ సినిమా పరిశ్రమకు జపాన్ దేశానికికూడా ఆ డాక్యుమెంటరీ ప్రదర్శనం ఎంతో కనువిప్పు కలిగించిందని చెప్పక తప్పదు.

('ఫిల్మ్ ఫేర్' నుండి)


విశాలాంధ్రలో
జూన్ 3 నుంచి
తెలుగు, హిందీ, తమిళ భాషల్లో
నిర్మింపబడి దక్షిణాదిని ప్రశంసల నందుకొన్న
మనోహర్ పిక్చర్స్‌వారి
మనోహర
తెలుగు
డైరెక్షన్:
ప్రసాద్
నిర్మాత:
యం. సోమసుందరం
తారాగణం:
కన్నాంబ.. గిరిజ.. రాజకుమారి.
పి.కె. సరస్వతి.. పండరిబాయి
శివాజి గణేశన్.. సదాశివరావ్
RIGHTS CONTROLLED BY
RADHAKRISHNA FILMS LTD.,
ALLEPPEY

ప్రభుత్వ నిర్ణయాలపై హర్షామర్షాలు

ఫిలిం విచారణసంఘం సిఫార్సులపై కేంద్రప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయాలు (26-5-54 వారపత్రిక చూడండి) ఫిలిం పారిశ్రామిక ప్రముఖులలో కొందరి ఉత్సాహానికీ, కొందరి నిరుత్సాహానికి కారణాలైనవి.

ఫిలిం కౌన్సిల్‌ను, ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్‌ను స్థాపించాలనే సిఫార్సులను ప్రభుత్వం త్రోసిపుచ్చడం చాలా విచారకరమని ఎస్. కె. పాటిల్ విమర్శించారు. ఈ రెండూ స్థాపించబడినట్లయితే ఫిలింపరిశ్రమలోని అరాజకం తొలగి ఉండేదనీ, పరిశ్రమ ఒకదారికి వచ్చేదనీ ఆయన అభిప్రాయపడ్డారు. వీటి బదులుగా నేషనల్ ఫిలిం బోర్డును, ఫిలిం ప్రొడక్షన్ బ్యూరోను స్థాపించడంవల్ల సమస్యలు ఎక్కువౌతాయే గాని తగ్గవనీ, కనుక ప్రభుత్వం తమ నిర్ణయాలు మార్చుకోవాలనీ ఆయన అన్నారు.

భారత ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్. ఎస్. వాసన్‌గారు ప్రభుత్వ నిర్ణయాలపై హర్షం ప్రకటించారు. ఫిలిం కౌన్సిల్‌ను స్థాపించకపోవడం చాలా మంచిదైందని ఆయన అభిప్రాయపడ్డారు. వినోదం పన్నునుగూర్చి కేంద్రం రాష్ట్రాలతో మంతనాలుజరుపుతున్నందుకు హర్షిస్తూ, త్వరలో ఈ విషయమై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదని ఆశిస్తున్నానన్నారు. అయితే కేవలం సలహాలు సూచించడానికి మాత్రమే ఏర్పరచబడుతున్న ఫిలిం ప్రొడక్షన్ బ్యూరోపై శాసన అధికారబలం కలిగిన నేషనల్ ఫిలింబోర్డు యొక్క పర్యవేక్షణ ఉండడం భయానికీ, అనుమానాలకీ తావిస్తోందన్నారు.

ఫిలిం ఇన్స్టిట్యూట్ ఏర్పాటుచేసి కొత్తవారికి టెక్నికల్ ట్రెయినింగ్ ఇవ్వడంవల్ల ప్రస్తుతం సినిమా పరిశ్రమలో ఎక్కువైన నిరుద్యోగం ఇంకా ఎక్కువవడమే తప్ప మరేమీ ప్రయోజనం లేదని అఖిల భారత సినీ టెక్నీషియన్ల సంఘ కార్యదర్శి ఎన్. కృష్ణస్వామి అన్నారు

ఫిలిం విచారణ సంఘంలో సభ్యుడుగా ఉన్న న్యూథియేటర్స్ అధినేత బి. ఎన్. సర్కార్ ప్రభుత్వనిర్ణయాలపట్ల సంతృప్తి వెల్లడించారు.

కాని బెంగాల్ చలన చిత్ర సంఘ అధ్యక్షుడు ఎమ్. డి. ఛటర్జీ ప్రభుత్వనిర్ణయాలను తీవ్రంగా నిరసించారు. ప్రభుత్వం క్రమంగా తన అధికారాలను ఎక్కువ చేసుకుని పరిశ్రమను నాశనంచేయ జూస్తోందని ఆయన ఆరోపించారు. ప్రభుత్వం పన్నులతగ్గింపు విషయంలో చర్యలు తీసుకోనందుకు, సెన్సారింగ్‌లో సంస్కరణలు చేయనందుకు ఆయన అసమ్మతి తెలిపారు.

★

"కన్యాశుల్కం"పై తీర్మానం

ఆంధ్రరాష్ట్ర సినిమా ప్రేక్షకసంఘ కార్యవర్గంవారు మే 23వ తేదీన విజయనగరంలో సమావేశమై గురజాడవారి "కన్యాశుల్కం" చిత్రంగా తీయడానికి వినోదా ప్రొడక్షన్స్‌వారు సంకల్పించినట్లు వెలువడిన వార్తను పూర్తిగా చర్చించి ఒక తీర్మానం చేశారు.

"కన్యాశుల్కం" నాటకంలోని వివిధ పాత్రలకు నిర్మాతలు సమకూర్చనున్న నటీనటవర్గం అసంతృప్తికరంగా ఉండగలదనే అనుమానం కలుగుతోందనీ, వ్యాపార దృష్ట్యా ఈ మహత్తర నాటకాన్ని చిత్రీకరించబూనడం ఆ నాటకాన్ని ఖూనీ చేయడంతప్ప మరేమీ కాదనీ తీర్మానంలో హెచ్చరించబడింది. "కన్యాశుల్కం" ఒక ఉత్తమ చలనచిత్రంగా రూపొందాలనీ, అందుకోసం దేశంలో ఉన్న అనుభవజ్ఞులను, సాహితీపరులను సమీకరించి వారి సలహాలదృష్ట్యా చిత్రాన్ని ఉత్తమ కళాఖండంగా నిర్మించాలనీ, తొందరపడి చిత్రనిర్మాణానికి పూనుకోవలదనీ కూడా ఆ తీర్మానంలో ఉన్నది.

సమావేశానికి వేగుల జగన్నాధరావు గారు అధ్యక్షత వహించారు. సంఘప్రధాన కార్యదర్శి గురజాడ సూర్యనారాయణ మూర్తిగారు, లక్కరాజు వెంకటరావు గారు తదితరులూ సభలో పాల్గొన్నారు.

(స్వ. వి.)

★

సినిమా వార్తలు

రాగిణీ ఫిలిమ్స్ తరఫున పి. పుల్లయ్యగారు తీస్తున్న కొత్తచిత్రం షూటింగ్ రేవతీ స్టూడియోలో చురుగ్గా సాగుతున్నది. ఇప్పటికి ఒక సెట్ అయిపోయి, రెండవ సెట్ మీద పనిజరుగుతున్నది. ఇది జమీందారు భవనం సెట్. బెంగాలీ నవల "స్వయంసిద్ధ" ఆధారంగా తీయబడుతున్న ఈ చిత్రంలో జమీందారుగా గుమ్మడి వెంకటేశ్వరరావు నటిస్తున్నాడు. ఆయన పెద్దకొడుకుగా నాగేశ్వరరావు, చిన్నకొడుకుగా జగ్గయ్య, పెద్దకొడుకు భార్యగా సావిత్రి జమీందారు భార్యగా శాంతకుమారి నటిస్తున్నారు. పెద్దకొడుకు మందమతి, అసమర్థుడు. చిన్నకొడుకు దౌర్జన్య స్వభావం గలవాడు. పెద్దకొడుకు భార్య అటు భర్తనూ, ఇటు మరదినికూడా బాగుపరుస్తుంది

సంభాషణలు, పాటలు ఆత్రేయ వ్రాశారు. కామెరా బుల్ బులే.

జమీందారు భవనానికి ఆర్టుడైరెక్టరు ఘంటవల్లి సుబ్బారావుగారు వేసిన రెండంతస్తుల సెట్ చాలా బాగున్నది.

* * *

ఎ. వి. ఎమ్. వారి "సంఘం" ఈ నెలాఖర్లోనో, జూలై ప్రారంభంలోనో విడుదల కానున్నది. ఎమ్. వి. రామన్ డైరెక్టుచేసిన ఈచిత్రంలో అంజలీదేవి, వైజయంతీమాల, నాగయ్య, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రమణారెడ్డి చాలా చక్కగా నటించారనీ, మంచి నృత్యాలు, పాటలు ఉండి ఈ చిత్రం ప్రేక్షకులను అలరించగలదనీ విశ్వసింపబడుతోంది.

* * *

టెక్నికలర్‌లో శాంతారాం

వి. శాంతారాం టెక్నికలర్ చిత్రం ఒకటి ప్రారంభించాడు. చిత్రం పేరు "ఝనక్ ఝనక్ పాయల్ బాజే". నృత్య కళోపాసనకు జీవితం అంకితంచేసిన నర్తకి ఎదుర్కొనే కష్టాలను, సమస్యలను తీసుకొని దివాన్‌షరార్ ఈ చిత్రానికి కథ వ్రాశాడు. దీన్ని అద్భుతమైన నిరుపమ చిత్రంగా తయారుచేయడానికి శాంతారాం తన శక్తిని, సంపదను ధారపోస్తున్నాడట. ఇందులో భారతీయ సంగీతం, నృత్యం ప్రధానంగా చిత్రించబడతాయట. "అమర్ భూపాలి" సంగీత దర్శకుడైన వసంత్ దేశాయి ఈ చిత్రంలో సంగీతంకోసంగాను దేశంలోని వివిధరాష్ట్రాలు తిరిగి వివిధ బాణీలు పరిశీలించి చక్కని సంగీతం సమకూర్చాడట. పాటల రికార్డింగ్ అప్పుడే పూర్తయిందికూడాను. కథానాయికగా నటి, నర్తకి అయిన సంధ్య, కథానాయకుడుగా నృత్యదర్శకుడైన గోపీకిషన్ నటిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టరు కనూ దేశాయ్.


శాంతారాం తీసిన "సుబహ్ కా తారా" సెన్సార్ అవుతున్నది త్వరలో విడుదల కానున్నది.

★



ఇటీవల విడుదలయిన "మనోహర" లో పి. కె. సరస్వతి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras



ఎండవేళ

ఫొటో: వి. రంగనాథన్ (మద్రాసు)